VISALAANDHRA, VIJAYAWADA Phone 376

ఉదయం

విశాలాంధ్ర

Regd No. H. 203

సంపుటి 16, సంచిక 96 | విజయవాడ 29—6—1966 బుధవారం | 6 పేజీలు 10 పై.

702319

విశాలాంధ్ర

చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు. 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

"దేశ ప్రయోజనాలను అమ్మివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రాజీనామాచేయాలి"

శ్రీ భూపేష్ గుప్త

పాట్నా, జూన్ 28

దేశ ప్రయోజనాలు విదేశీ పెట్టుబడిదారులకు, దేశీయ గుత్తపెట్టుబడిదారులకు అమ్మివేసిన ప్రస్తుత ప్రభుత్వం తక్షణమే రాజీనామా చేయాలని కమ్యూనిస్టుపార్టీ కోరుతున్నదని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా నేడిక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

రాయలసీమలోని క్షామపీడితులపట్ల ప్రభుత్వ అమానుషవైఖరి

శాసనసభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి విమర్శ

25కోట్ల కరువునివారణ పథకాన్ని ప్రణాళికలోచేర్చించలేనివారు 600 కోట్ల పథకం తయారు చేయడం హాస్యాస్పదమని ఖండన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జూన్ 28

రాయలసీమలోని అనేక ప్రాంతాలలో దుర్భరమైన కరువుతో ప్రజానీకం అలమటించి వలసలు పోతూవుంటే నిమ్మకు నీరెత్తినట్లు ఏమీపట్టించుకొనని ఈ ప్రభుత్వం ప్రభుత్వమా లేక అమానుష యంత్రాంగమా? అని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి నేడు శాసనసభలో తీవ్రంగా విమర్శించారు.

గవర్నరు ప్రసంగంపై శాసనసభలో మూడవనాటి చర్చ సందర్భంలో శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి ప్రసంగిస్తూ నేడు ఆంధ్రదేశాన్ని ఎదుర్కొంటున్న అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయనీ అయినప్పటికీ గవర్నరు ప్రసంగంలో కనీసం వాటి ప్రస్తావనైన లేకపోవడం ఈ ప్రభుత్వ దివాళాకోరు విధానాలు మాత్రమే ప్రతిబింబిస్తున్నదని అన్నారు.

రాష్ట్రంలో ఒక వైపు కోట్లాది ప్రజలు కరువు పరిస్థితులకు ఎర అవుతున్నారు. కానీ ఈపరిస్థితిని గురించి గవర్నరు ప్రసంగంలో ఎక్కడా ప్రస్తావన లేదు. ఈ కరువు నివారణకు ప్రభుత్వం చేపట్టిన తాత్కాలిక, శాశ్వత చర్యలేమిటో నిజం చెప్పాలంటే అవగాణలో ఏమీలేదు.

తిరుపతి సమావేశం

ఈ మధ్య తిరుపతిలో నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శాశ్వత కరువు నివారణకు 600 కోట్ల రూపాయలతో మన ముఖ్యమంత్రి ఒక పథకాన్ని ప్రవేశ పెట్టినట్లు వార్తలు వచ్చాయి. కరువు నివారణకు 25 కోట్ల పథకాన్ని ప్రణాళికలో చేర్చించలేని ప్రభుత్వం రు 600 కోట్లతో కరువునివారణపథకాలను చేపడుతుందనడాన్ని ఎలా విశ్వసించాలి? ఎన్నికలకు ముందు ఈ పథకాలైన బూటకపు వాగ్దానాలతో ప్రజలను మభ్య పెట్టడానికి మాత్రమే ఈ మంత్రులు ఈ తరహా ప్రకటనలు చేస్తున్నారనిపిస్తున్నది.

కరువు ప్రాంతాల్లో ప్రధాన మంత్రి పర్యటించడానికి ఆంధ్ర ప్రాంతానికి వచ్చినట్లు ప్రభుత్వం ఆర్భాటం చేసింది. కానీ వాస్తవంగా జరిగినదేమిటీ? కరువు ప్రాంతానికి నడిబొడ్డునాయుండి, అత్యంత తీవ్రమైన కాటక పరిస్థితులు ఉన్న అనంతపురంజిల్లా ఛాయలకైనా ప్రధాని రాలేదు.

సాయంత్రం 5½ గంటలకు కరువువచ్చి మనునాడు ఉదయం 6½ కే అక్కడి నుండి అమెను పంపే ఏర్పాటుచేశారు. ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి ప్రధాని కరువు ప్రాంతాల పర్యటనకే వచ్చిందంటే ప్రజలు ఎలా విశ్వసించాలి?

అనంతపురంజిల్లా కదిరిలో నేటికీహూడా అత్యంత తీవ్రమైనకాటకపరిస్థితులుపొస్తాయి. పందొమ్మిది మంది ప్రజానీకం వలసలు వెళుతున్నారు. ప్రజానీకం ఇలాంటి దుర్భర పరిస్థితిలోవున్నప్పుడు ప్రభుత్వం ఏమి చేస్తున్నది - కనీసం కరువు వసులను నైతం చేపట్టడంలేదు. ఇలాంటి ప్రభుత్వం ఇది ప్రభుత్వమా! లేక అమానుష యంత్రాంగమా? అని ప్రశ్నించాను.

ఇంతపరహూ కదిరిలో కరువు వసులు ఒక్కటిహూడా ప్రారంభింపలేదు.

అనంతపురం జిల్లాలో కరువు వసులను చాలానింపాదిగా చెమ్మదిగా కొనసాగించమని ఇటీవల ఆ జిల్లాలో మంత్రుల పర్యటన సందర్భంలో అధికారులకు రహస్యంగా సూచనలిచ్చారు కానీ పైకి మాత్రం అర్భాటంగా కరువు చెబుతున్నారు చెప్పేరాకటిగా ఈ ప్రభుత్వ వ్యవహారం కొనసాగుతూవుంది.

అనంతపురం జిల్లాలో కరువు వసులను కన్నీటి తుడుపుగా ప్రభుత్వం రు 10 లక్షలు కేటాయించింది. కానీ కేవలం 65 పైసలు ఉన్న అమ్మకపు విద్యుత్ ధరను అమాంతంగా 85 పైసలకు పెంచింది. ఈ పథకంగా రు 10 లక్షలు కేటాయించి కోటిరూపాయల లాభాన్ని ప్రభుత్వం ప్రజలవద్దనుండి పొందుతున్నది. ఇది ప్రజల కరువుతొలగించడం కాదా?

నంజీవరెడ్డి కానివ్వండి, సంజీవయ్య కానివ్వండి లేదా బ్రహ్మానందరెడ్డి కానివ్వండి ఎవరైనా ప్రజలను ఒరగ బెడుతున్నదేమీలేదు.

తుంగభద్ర ఎగువకాల్వ

తుంగభద్ర ఎగువకాల్వ రెండవ దశను నాల్గవ ప్రణాళికలో ఇంతవరకూ చేర్చనట్లు తెలుస్తున్నది. ప్రజల అందోళన మూలంగా చివరకు ప్రస్తుతం ఈ పథకాన్ని నాల్గవ ప్రణాళికలో చేర్చాలని నిర్ణయించినట్లు తెలుస్తున్నది. కాని ఇంతవరకూ ఆంధ్ర ప్రభుత్వం మాత్రమే ఈవిషయంపై పథకం సంపించింపనీ, మైసూరు ప్రభుత్వం ఇంకా సంపించలేదని కేంద్ర జలవిద్యుత్ శాఖ మంత్రి శ్రీ కె. యల్. రావు చెబుతున్నారు.

మరితిరుపతి సమావేశంలో మన ముఖ్యమంత్రి ఏమిచేశారు? ఈ పథకాన్ని గురించి మైసూరు ముఖ్యమంత్రితో ఎందుకు ప్రస్తావించలేదు. ఈ పథకాన్ని త్వరగా సంపేలా ఎందుకు వారిని ఒప్పించలేదు అని ఆయన తీవ్రంగా విమర్శించారు.

సదాలక్ష్మిగారిపై సభాహక్కుల తీర్మానం

గురువారం స్పీకరు రూలింగ్

హైదరాబాద్, జూన్ 28

విద్యాసంస్థలలో సీట్లకోసమూ, ఉద్యోగాలకోసమూ దరఖాస్తులు పెట్టుకొనే హరిజన గిరిజన విద్యార్థులకు వారే కులానికి చెందినదే వృత్తిరీత్యా సర్టిఫికేట్లు ఇచ్చే హక్కు హరిజనులూ, గిరిజనులూ అయిన శాసన సభ్యులకు తప్ప తక్కిన్న కులాలకు చెందిన శాసన సభ్యులకు లేదని ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు రాజ్యాంగ విరుద్ధమయినదే కాక, సభా హక్కులకు భంగకరమైనదని శ్రీ టి. కె. ఆర్. శర్మ నేడు శాసనసభలో హక్కుల తీర్మానం తెచ్చారు. దీనిపై స్పీకర్ తన రూలింగ్‌ను గురువారానికి వాయిదా వేశారు.

శ్రీ శర్మ మాట్లాడుతూ ఈ ఉత్తర్వు షెడ్యూల్ కులాలకు డాక్టరుగా చెందిన శాసన సభ్యులకు తక్కిన శాసన సభ్యులకు మధ్య విభజించాలనుకున్నదన్నారు.

ప్రెజిడెంటు వెంకటేశ్వర్లు, శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీవంకాసత్యనారాయణ, శ్రీటి. వి. యస్. మల్లయ్యరావు ప్రసంగించారు. హరిజనులకు ప్రత్యేక నియోజక వర్గాలు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను తీవ్రంగా ప్రతిఘటించి. వేర్పాటు ధోరణులను అరికట్టవలసి కృషిచేసిన గాంధీజీ బోధలు ఈ ప్రభుత్వ ఉత్తర్వు వ్యతిరేకమని ఈ సభ్యులు ఆక్షేపించారు.

ఈ విధంగా మెజారిటీ, ఇక రెడ్డి కులస్థులు రెడ్డి శాసన సభ్యులు, కమ్మ కులస్థులు కమ్మ శాసన సభ్యులు మాత్రమే నర్సిఫికేట్లు మంజూరు చేయాలనేగా ప్రభుత్వ భావం అని ప్రశ్నించారు.

శాసనసభ్యులు నియోజక వర్గంలోని ప్రజల ప్రతినిధులుగా ఎన్నికైనవారనీ ప్రజా ప్రతినిధులుగా వారికి గల హక్కులను ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు సంకుచితమైనదనీ, శ్రీ పంథా సత్యనారాయణ అన్నారు.

హరిజనేతరులు, హరిజన విద్యార్థులకు సర్టిఫికేట్లు మంజూరు చేయడంలో ఆలస్యత్వ ఏహేయమైనదేవం ఈ ఉత్తర్వులోగర్భితమై వుందని ఇది చాలా ఆక్షేపణీయమని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు అన్నారు.

తీర్మానాన్ని సభాహక్కుల కమిటీకి సంపాలనే ప్రతిపాదనను బలపరచారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ, శాసన సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలను ప్రభుత్వం పరిగణనలోనికి తీసుకుంటుందని అన్నారు.

సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీమతి సదాలక్ష్మి మాట్లాడుతూ, హరిజనేతర శాసన సభ్యులకు దురుద్దేశాలు అంటగట్టడం తన ఉద్దేశం కాదనీ పలానావారు హరిజనులా కాదా అనే విషయం తెలుసుకోవడం ఇతరుల కన్నా హరిజన శాసనసభ్యులకు సులభమనే అభిప్రాయంతో పై ఉత్తర్వును జారీ చేశామని అన్నారు.

హక్కుల తీర్మానంపై స్పీకర్ తన రూలింగ్‌ను రేపటికి వాయిదా వేశారు.

ఆరోగ్యశాఖ మంత్రిపై హక్కులతీర్మానం త్రోసివేత

ఆరోగ్యశాఖ మంత్రి గత శాసనసభ సమావేశంలో తప్పుడు సమాచారం సభకు అందించారనే ఆరోపణపై తేలిన హక్కుల తీర్మానాన్ని డిప్యూటీస్పీకర్ నేడు త్రోసివేశారు.

ఆరోగ్య మంత్రి పేర్కొన్న విషయ నిబంధనలు పరిశీలించిన మీదట ఆయన సభకు తప్పుడు సమాచారం అందించాలనే ఆరోపణ సంకల్పానికి నిర్ణయానికి వచ్చినట్లు స్పీకరు అన్నారు.

ఉద్దేశ పూర్వకంగా అటువంటి తప్పుడు సమాచారం సభ వారికి అందచేసి నప్పటికీ, లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ గతంలో ఇచ్చిన రూలింగునుబట్టి. అది సభా హక్కులకు భంగకరం కానన్నారు.

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా లోగడ విద్యుత్ సమావేశంలో ప్రసంగిస్తూ, శాసనసభ్యుల హక్కులు వెంటేగడానికి ప్రతిపక్షసభ్యులే కారణమని చేసిన ఆరోపణపై శ్రీ పంథా సత్యనారాయణ, శ్రీ సర్వేశ్వరరావు తెచ్చిన హక్కుల తీర్మానాన్నుకూడా డిప్యూటీ స్పీకరు త్రోసివేశారు.

శ్రీ సత్యనారాయణ నిన్న అన్న మాటలను పరిగణనలోకి తీసుకోవడమే పొందకమే శాసన సభ్యుల హక్కులకు తగినట్లు వుండుండనీ శ్రీ నాయర్ అన్నారు, అదీకాక ఒక ప్రత్యేక వార్తనీ లేక వ్యక్తులను పేర్కొనకుండా చేసిన వ్యాఖ్యలు శాసనసభ హక్కులకు భంగం కలిగించవని, లోగడ శ్రీ కరియప్ప, రాజగోపాలాచారిపై వచ్చిన ఇటువంటి తీర్మానాలను లోక్‌సభ స్పీకరు త్రోసివేశారనీ, అందువల్ల ఈ తీర్మానాన్ని త్రోసివేస్తున్నానని డిప్యూటీ స్పీకరు అన్నారు.

మాస్కోలో అశోక్ మెహతా

మాస్కో, జూన్ 28

కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ అశోక్ మెహతా సోవియట్ ప్రభుత్వ అధికారులతో నాల్గవ పంచవర్ష ప్రణాళిక నహాయం గురించి చర్చించడానికి నేడిక్కడకు చేరారు.

ఆర్థిక సంబంధాల సోవియట్ కమిటీ ఉపాధ్యక్షులు సర్గాస్ పమాన్రాశ్రయంలో శ్రీ అశోక్ మెహతాకు స్వాగతమిచ్చారు.

శాసనమండలి ఎన్నికల ఫలితాలు

హైదరాబాద్, జూన్ 28

ఆంధ్రప్రదేశ్ శాసనసభ నియోజకవర్గం నుంచి శాసనమండలికి నేడు జరిగిన ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ వై. వి. కృష్ణారావు మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి కె.ఎస్. నరసింహం స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ దిగికొండ మల్లయ్యలు కాంగ్రెసు అధికార అభ్యర్థులు ఏమీగుడు, కాంగ్రెసు అనధికార అభ్యర్థి శ్రీ కొండా నరసారెడ్డి ఎన్నికయ్యారు.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి వాణీ రమణారావు అందరికంటే ఎక్కువ మొదటి ఓటు. 30 ఓట్లు లభించాయి. తరువాత. స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ దిగి. కొండయ్య కొండరికి 21మొదటి ఓట్లు వచ్చాయి. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థికి 24 మొదటి ఓట్లు కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ వై.వి. కృష్ణారావుకు 25 మొదటి ఓట్లు వచ్చాయి.

ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ ఎమ్. ఎ. సుబ్బారావు మాత్రం ఓడిపోయారు.

కాంగో బ్రజవిల్లిలో తిరుగుబాటుకు సైనికబలాలయత్నం

బ్రెజవిల్లి, జూన్ 28

కాంగో బ్రజవిల్లి అధ్యక్షులు అల్బాన్సే పుస్సెంబాదేబట్, తమితర ముఖ్యమంత్రులు దేశంలో లేని సమయం చూసుకొని, సైనిక బలాలు నేడు తిరుగుబాటుకు ప్రయత్నించాయి. ఆఫ్రికాలోని అభ్యుదయకర ప్రభుత్వాలపై సామ్రాజ్యవాదులు జరుపుతున్న దుష్టుల్లో ఇదొక భాగమని ఇక్కడి రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

పారాట్రూప్ దళాల నాయకత్వంలో సైనిక దళాలు గతరాత్రి కాంగో బ్రజవిల్లీ సర్వ సేనాని డేవిడ్ మౌట్‌స్కాను అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.

కాంగో బ్రజవిల్లి పాలకపక్షం కేంద్ర కార్యాలయంపై గతరాత్రి 300 మంది ప్రదర్శనకారులు దాడిచేసి. కార్యాలయాన్ని ధ్వంసం చేశారు.

దేశంలో వున్న మంత్రులు, పలకపక్షం నాయకులు ప్రస్తుతం స్పేనియం భవనాలలో ఆశ్రయం పొందారని, అస్టేడియమ్ స్టాడియం సైనికుల రక్షణలో వున్నారని తెలుస్తున్నది.

కాంగో బ్రజవిల్ల సమ్మెలో కొందరు స్కూలర్లను ఇటీవలనే రిమాండు చేశారు.

హోలీలు దళాల అధినేతనుకూడా తిరుగుబాటు సైనికులు నిర్బంధంలోకి తీసుకున్నట్లు తెలుస్తున్నది.

కాంగో బ్రిటిష్ప్రధాని అలెయిస్టర్ డగ్లాస్‌తో నేడు టెలిఫోన్ సంభాషణ జరిపిన మీదట తమ తిరుగుబాటు ప్రయత్నాన్ని విరమించాలని విజ్ఞప్తి చేశారు. పెంటగాన్ వర్గాలలోకి తిరిగి వెళ్లవలసిందిగా ఆయన ఆదేశించారు.

అర్జంటీనాలో సైనిక తిరుగుబాటు

పచ్చి కమ్యూనిస్టు వ్యతిరేకిని అధ్యక్షునిగా చేయడానికి సైనిక ముఠా నిర్ణయం

బ్యూనోస్‌ఐర్స్, జూన్ 28

అర్జంటీనాలో తిరుగుబాటు జరిపిన సైనిక బలాలు నేడు ప్రభుత్వాధికారాన్ని హస్తగతం చేసుకున్నాయి.

అధ్యక్షులు ఆర్టోలో ఇలియాను బర్తరఫ్ చేసిన సైనిక ముఠా, ఆ స్థానంలో పచ్చి కమ్యూనిస్టు వ్యతిరేకి జువాన్‌కార్లో బంగారియాను గద్దెకెక్కించడానికి నిర్ణయించింది.

దేశంలో పరిస్థితి కుదుట పడుతోంది. బంగారియా అధ్యక్షి పదవి స్వీకరిస్తారని ఆ సైనిక ముఠా ప్రకటించింది.

అర్జంటీనా అధ్యక్షులు ఆర్టోలో ఇలియాను తన అధికారభవనంనుంచి విమానాశ్రయం దిశగా కారులోపెట్టి పోయారు. దీనితోటి అధ్యక్షులను దేశంనుంచి బయటకు పంపిస్తున్నారన్న వదంతి బయలుదేరింది.

బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు పే కమిటీ?

కలకత్తా, జూన్ 28

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల వేతనాలను గురించి పరిశీలించేందుకై వచ్చిన బెంగాల్ మంత్రివర్గం వేతన కమిటీని నియమించే విషయం పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది.

ఈ విషయం నేడు మంత్రివర్గ సమావేశంలో చర్చించబడింది కాని ఎట్టి నిర్ణయమూ జరుగలేదు.

1962లో ఇటువంటి ప్రతిపాదనే వచ్చింది. కాని చైనా దురాక్రమణతోటి ఈ ప్రతిపాదన విరమించబడింది. గత కొద్దిమాసాలుగా ధరలు పెరిగినందువల్ల మళ్ళీ ఈ సమస్యను ప్రభుత్వం పరిశీలించ వలసివచ్చిందని అధికార వర్గాలన్నారు.

నాగార్జున సాగర్‌కు రు. 144 లక్షల రుణం

న్యూఢిల్లీ, జూన్ 28

1966—67 సంవత్సరంలో నాగార్జునసాగర్ నిర్మాణానికి కేంద్ర ఇరిగేషన్ మంత్రిత్వశాఖకు 144 లక్షల అప్పును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మంజూరు చేసింది.

తాష్కెంట్ ప్రకటన అమలుపై భారత వాక్ చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 28

తాష్కెంట్ ప్రకటనను అమలు జరపే విషయమై చర్చించడానికి భారత పాకిస్తాన్ సభ్య ప్రతినిధులు, ఏ ప్రాతిపదికపైన చర్చలు జరపాలో ఇంకా నిర్ణయం కాలేదని అధికార వర్గాలు నేడు విలేకరులతో చెప్పారు.

ఈ విషయంపై ఉభయదేశాంతర్గత చర్చలు ఇంకా సంప్రతింపులు జరుపుతున్నామని ఈయన అన్నారు.

విద్యుదుత్పాదక సంస్థల్లో సమ్మెల నిషేధం

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వు

లక్నో, జూన్ 28

ఉత్తరప్రదేశ్‌లో మూడు నెలలపాటు విద్యుదుత్పాదక సంస్థలలో సమ్మెలను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నేడు ఉత్తర్వు జారీ చేసింది.

కాన్పూర్ విద్యుత్ సరఫరా సంస్థలో జూన్ 24 నుంచి సమ్మె చేస్తున్న కార్మికులు తక్షణమే పనిలో చేరాలనీ, లేనంటే ప్రభుత్వ ఉత్తర్వునుసరించి వారి పనులు కాక అయినట్లు పరిగణించి వాటిని భర్తీ చేయడానికి తాను వర్చలు తీసుకొంటానని ఆ సంస్థ జనరల్ మేనేజరు నేడు ప్రకటించారు.

సార్క్ (దాసర్‌దీపులు) జూన్ 27

లో పెల్ గ్రంథకర్త ప్రిగేడియర్ జెస్మాండ్ యంగ్ నేడిక్కడ తన 74 వ పుట్టిన రోజు జరుపుకున్నారు.

ప్రణాళిక తుది రూపంపై ఏకాభిప్రాయం?

న్యూఢిల్లీ, జూన్ 28

నాల్గవ ప్రణాళికపట్ల అవలంబించవలసిన వైఖరి, దాని పరిణామం, వనరులు, అందులో చేర్చవలసిన పథకాలు మొదలగు విషయాలపై ప్రణాళిక సంఘ సభ్యులు ఏకాభిప్రాయానికి వచ్చారు.

ప్రణాళిక సంఘ సభ్యులు ఇటీవల ఒక వారం రోజులుగా పరుసగా జరుపుతున్న సమావేశాలలో ప్రణాళికకు సంబంధించిన వివిధ సమస్యలపై చర్చలు జరిపి వారు కొన్ని నిర్ణయాలకు వచ్చారు. ఈ సమావేశాలకు కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ అశోక్ మెహతా అధ్యక్షత వహించారు. ప్రణాళిక సంఘ సభ్యులు ప్రొఫెసర్ శాస్త్రి, శ్రీ ఎస్. ఆర్. వి. రావు, శ్రీ త్రిలోక్‌సింగు, శ్రీ యస్. జి. దార్చే ప్రణాళిక సంఘ ఉన్నతాధికారులతో సమావేశంలో పాల్గొన్నారు.

ఎగుమతి కార్యక్రమాలను, రుపాయి కొత్త విలువవల్ల విదేశీ సహాయంపై పడే ప్రభావాన్ని, నాల్గవ ప్రణాళిక పథకాల వ్యయంలో వచ్చే మొదలగు సమస్యలు పరిశీలించడానికి రెండు బృందాలు ఏర్పడినాయి. ఎగుమతులకు సంబంధించిన వ్యవహారాల పరిశీలనకు ఏర్పడే బృందానికి డా. రావు అధ్యక్షతవహిస్తారు. రెండవ బృందం రూపాయి విలువ తగ్గింపువల్ల నాల్గవ ప్రణాళిక పథకాలపై కలిగే పరిణామాలను పరిశీలిస్తుంది.

ప్రణాళికలో ఏయే రంగాలలో ఏ కార్యక్రమాలను చేపట్టవలసింది ప్రణాళికాసంఘం జాగ్రత్తగా పరిశీలించింది. దేశంలో ద్రవ్యోల్బణాన్ని అరికట్టడం, విదేశీ వ్యాపారంలో లోటులేకుండా చూడటం, ప్రణాళిక లక్ష్యాలలో ప్రధానమయినవని ప్రభుత్వ భావన.

ప్రణాళిక రూపొందించ పథకాలపై ఈ వారంలో మరిన్ని చర్చలు జరుగుతాయి. సోవియట్‌యూనియన్‌నుండి మెహతా తిరిగి వచ్చిన తరువాత ఇవన్నీ అవుతాయి.

ఇప్పటి నిర్ధారణనుబట్టి ప్రధాని విదేశ పర్యటనను పూర్తిచేసుకొని తిరిగి వచ్చిన తరువాత ప్రణాళిక సంఘ విస్తృత సమావేశం జరపవలసిన అవసరమున్నదని. ఆ తరువాత ప్రణాళిక రూపొందించి తుదిరూపు మిచ్చేందుకై జాతీయాభివృద్ధి మండలి సమావేశం జరుపవలసిన తేదీలను నిర్ణయిస్తారు.

ఆంధ్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ కృష్ణారావు నియామకం

న్యూఢిల్లీ, జూన్ 27

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, న్యాయమూర్తి శ్రీ కృష్ణారావును రాష్ట్రపతి నియమించారు.

ఈయన యీ సంవత్సరం జూలై 8 నుండి 19 వరకు ప్రధాన న్యాయమూర్తి పదవిని నిర్వహిస్తారు.

బొంబాయిలో పైలెట్ల సమ్మె

పౌరవిమాన యానాలు బంద్

బొంబాయి, జూన్ 28

"ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్"కు చెందిన పైలెట్లు బొంబాయి ప్రాంతంలో నేటి అర్ధరాత్రి నుంచి 24 గంటల నిరసన సమ్మెను ప్రారంభించారు.

ఈ సమ్మె నిర్ణయాన్ని తమకు అధికార రీత్యా పైలెట్ల సంఘంవారు తెలుపలేదని కార్పొరేషన్ అధికారులు అంటున్నారు.

నేషనల్ ఫ్రెడ్యునల్ యిచ్చిన అవార్డును కార్పొరేషన్ అతిక్రమిస్తున్నదని, బొంబాయి ప్రాంతంలో విమానాశ్రయంలో పైలెట్లకు తగిన సౌకర్యాలు కల్గించడం లేదనీ, కనుక ఈ కోర్కెల సాధనకు తామీ నిరసన సమ్మె సాగిస్తున్నామని పైలెట్ల సంఘం ప్రకటించింది.

కార్పొరేషన్‌కు చెందిన ఇతర ఉద్యోగులు కొందరు కూడా ఈసమ్మెలోపాల్గొంటున్నారు.

ఈ సమ్మెవల్ల బొంబాయినుంచి ఢిల్లీ, కలకత్తా, బెంగుళూరు, మద్రాసులకు బయలుదేరవలసిన విమానాలు నిలిచిపోవచ్చునని అనుకుంటున్నారు.

క్రెమ్లిన్-ఎలిస్‌ల మధ్య నేరుగా టెలిఫోన్ లైన్

కీల్, జూన్ 28

డీగాల్ సోవియట్ పర్యటన ఫలితంగా మాస్కోలోని క్రెమ్లిన్ భవనానికి పారిస్‌లో అధ్యక్షి భవనమయిన ఎలిస్‌కిమధ్య నేరుగా టెలిఫోన్‌లైన్ నిర్మించడానికి నిర్ణయమయిందని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

క్రెమ్లిన్‌కు అమెరికా అధ్యక్షి భవనం "వైట్‌హౌస్"కు మధ్య 1963 సెప్టెంబరు 10వ తేదీనుండి ఇటువంటి లైను నెలకొల్పబడింది.

బస్సు ప్రమాదంలో బాలిక దుర్మరణం

కొత్తగూడెం, జూన్ 28

ఆర్. టి. సి. బస్సు (ఎ.పి. జడ్ 3143) సింగరేణికాలరీస్ బదవదాగుగనిసుండి వస్తుండగా యీ నెల 22వ తేదీసాయంత్రం 12.30 గంటలకు సుమారు 7 సం॥ ల బాలిక దాని క్రింపడి అక్కడికక్కడే చనిపోయింది. ఆ అమ్మాయి కొత్తగూడెం ధర్మల్ పవర్ కర్మాగారంలో ఆపరేటింగ్ అసిస్టెంటు ఇంజనీరు శ్రీ పుల్లిరెడ్డినారాయణ పుత్రిక. ప్రమాద కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది

వియత్నామ్‌కు అదనపు బలాలు

'సీయాటో' రహస్య సమావేశంలో విదేశాంగమంత్రి డీన్‌రస్క్ వెల్లడి

యుద్ధ విస్తరణకు అమెరికన్ పాలకవర్గాల సంకల్పం

బాన్‌కాక్, జూన్ 28

దక్షిణ వియత్నామ్‌కు అమెరికా అదనపు బలాలను పంపించబోతున్నదని విదేశాంగమంత్రి డీన్ రస్క్ నేడు ఆగ్నేయాసియా సైనిక కూటమి రహస్య సమావేశంలో వెల్లడించారు.

దక్షిణ వియత్నామ్‌కు అమెరికా పంపే అదనపు బలాల సంఖ్య ఎంతో మాత్రం అమెరికన్ వర్గాలూ బయటపెట్టలేదు.

వియత్నామ్ యుద్ధంలో ఇతర రాజ్యాలు ప్రవేశించే అవకాశం లేకపోలేదని డీన్ రస్క్ పేర్కొన్నారని తెలుస్తున్నది.

అమెరికాకు వ్యతిరేకంగా వియత్నామ్ యుద్ధంలోకి దిగే ఇతర రాజ్యాలు ఏవైనా నరే తీవ్రమైన ప్రమాదాలను ఎదుర్కొనవలసి వస్తుందని కూడా డీన్‌రస్క్ బెదిరించారట.

డీన్‌రస్క్ ప్రసంగం

బాన్‌కాక్, జూన్ 27

గడచిన చాల నెలలుగా వియత్నామ్‌లో కమ్యూనిస్టులు పెద్ద విజయాలేవీ సాధించలేకపోయారనీ, అనేక పెద్ద అపజయాలు పొందారనీ నేను నమ్మాను రాజ్యాల సమావేశంలో అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్ పునస్సంధించారు.

మిత్ర సైన్యాలకు కలిగిన నష్టంకన్న, వారికి కలిగిన నష్టాలు చాలా ఎక్కువ అన్నారు.

అమెరికాలోనూ వియత్నాం పట్టున్న విమర్శలమీద ఉత్తర వియత్నాం ఆశలుపెట్టుకొంటున్నట్లు సమ్మతానికి అవకాశాలున్నాయనీ, కాని కమ్యూనిస్టులు దక్షిణ వియత్నామ్‌ను అణ్యక్రమణంతో ఆక్రమించడంద్వారా పరోక్షంగానూ బలం దక్షిణ వియత్నామ్‌లోనూ వారి మిత్రులయిన స్వతంత్ర రాజ్యాలకూ వున్నదనీ అయన అన్నారు.

విశాలాంధ్ర

నెహ్రూ విధానాలకు ఇందిరా గాంధీ స్వస్తి

అవసరమైతే నెహ్రూ విధానాలకు స్వస్తి చెప్పడానికి తాను వెనుదీయనని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అమెరికా పత్రిక "లుక్" ప్రత్యేక విలేకరికి యిచ్చిన ఇంటర్వ్యూలో తెలియజేసి తమకు ఎంతో న్యాయం, దేశానికికూడా ఏంతో మహోపకారం చేశారు!

ఎందుకంటే ఇంతవరకు ముసుగులో గుద్దులాటవలె శ్రీమతి ఇందిరాగాంధి మాట్లాడుతూ నెహ్రూ విధానాల నుండి తాము వైదొలగబోమని, తాను ఆవిధంగా వైదొలగు తున్నట్లు చేసే విమర్శలలో యథార్థం లేదని చెబుతూ వచ్చారు. నిన్నగాక మొన్న,ఆంధ్ర దేశ పర్యటన సందర్భంలో హైదరాబాదులో మాట్లాడుతూ తన తండ్రి రూపొందించిన మార్గానికి విరుద్ధంగా తన మంత్రివర్గం వ్యవహరించు తున్నదనే ఆరోపణను ఖండించారు. ఐతే నెహ్రూ విధానాల అమలులో లోపాలున్నవనీ, వాటిని సరిదిద్దాలని అన్నారు. ఇటువంటి సందిగ్ధ ధోరణిలోకాక ఇప్పుడు 'లుక్' పత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూలో కుండ బద్దలు కొట్టినట్లుగా శ్రీమతి ఇందిరా గాంధి తమ నిజోద్దేశ్యాన్ని వెల్లడించారు.

వాస్తవ మేమంటే, శ్రీమతి ఇందిరాగాంధి పైకి ఎన్ని కబుర్లు చెబుతూ వచ్చినా, తమ వాషింగ్టన్ యాత్ర దగ్గరనుండి ప్రారంభించి, తన తండ్రి నెహ్రూ, తన యావజ్జీవితమూ ఏ భారతదేశ ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యాలకు స్వతంత్ర విదేశాంగ విధానానికి, శాంతియుత సహజీవనం అలీనవిధానాలకు పాటుపడ్డారో,వాటికి తిలోదకాలిచ్చే తిరోగమన మార్గం తొక్కారు. భారత దేశ ఆర్థిక స్వాతంత్ర్యానికి, సత్వర పురోభివృద్ధికి ఏ ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానం, ప్రభుత్వ రంగం, సోషలిస్టుదేశాలతో ఆర్థిక సంబంధాలు ప్రాతిపదికగా ఉండాలని నెహ్రూ భావించారో. అందుకు విరుద్ధంగా అమెరికా పనుపున ప్రపంచబ్యాంకు తయారు చేసిన బెల్ నివేదికను ఆమోదించి, అందలి సూచనలను ఒక్కొక్కటిగా శ్రీమతి ఇందిరా గాంధి అమలు జరుపుతున్నారు.

ఈనాడు భారతదేశం ఎదుర్కొంటున్న ఆర్థికచిక్కులన్నింటికి [illegible] నెహ్రూ అమలుజరుపనెంచిన స్వతంత్ర ఆర్థికాభివృద్ధి సూత్రాలు, పారిశ్రామికాభివృద్ధి విధాన తీర్మానమూ ప్రధాన కారణాలని బెల్ నివేదిక సారాంశం. ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానం బదులు స్వేచ్ఛా ఆర్థికవిధానం; ప్రభుత్వ రంగానికి ఆధిక్యత బదులు ప్రైవేటురంగానికి ఆధిక్యం; భారీ, కీలకపరిశ్రమల బదులు, వినిమయ సరకుల పరిశ్రమలకు ప్రాధాన్యం; విదేశీ పెట్టుబడికినిర్బంధాలుబదులు విశృంఖల స్వేచ్ఛ;స్వయంసమృద్ధి సాధనకు బదులు, దిగుమతులకు స్వేచ్ఛ; ఆర్థిక కంట్రోళ్ళకు బదులు స్వేచ్ఛావ్యాపారం ప్రవేశపెట్టాలన్న అమెరికా గుత్త పెట్టుబడిదారుల, భారత గుత్త పెట్టుబడిదారుల "ఆర్థిక వ్యూహాన్ని" శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ అశోక్ మెహతా సలహాతో శ్రీమతి ఇందిరా గాంధి అంగీకరించారు.

కాని వాస్తవం ఏమిటి? భారత దేశం నేడు ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభానికి కారణం ఏమిటి?

భారత దేశం రాజకీయ స్వాతంత్ర్యం పొందిన తర్వాత ఆర్థిక, సాంఘిక న్యాయం, సమానత్వం నెలకొల్పే సోషలిస్టు సమానా సమాజమే తమ లక్ష్యమని భారత రాజ్యాంగం నిర్వచించినప్పటికీ, ఆ లక్ష్యాన్ని నెరవేర్చే నిర్దిష్టకార్యక్రమాన్ని నెహ్రూ ప్రభుత్వం కూడా తన 17 సంవత్సరాల హయాములో అవలంబించలేదు జాతీయోద్యమం భారత ప్రజలకు యిచ్చిన వాగ్దానాలకు కొంచెం అటూ యిటుగా నైనా నిర్వచించబడిన భారత రాజ్యాంగ లక్ష్యాలు కేవలం కాగితం మీదనే ఉండిపోయాయి.

19సంవత్సరాలకాంగ్రెస్‌పాలన అనంతరం మూడు పంచవర్ష ప్రణాళికల అనంతరం దేశం, జాతీయోద్యమ లక్ష్యాలకు ఎంత చేరువగా వచ్చింది? కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీలను ఎంత వరకు నెరవేర్చింది? అనిచూస్తే ఆవగింజలో అరవంతు కూడా ఈ లక్ష్యాలకు దగ్గర పడలేదని స్పష్టమవుతుంది. మూడు ప్రణాళికల అనంతరం ప్రజలకుతిండి బట్ట,వసతి, ఉద్యోగ సమస్యలలో ఏ ఒక్కటీ పరిష్కారం కాలేదు. దీనికి కారణం దేశ ప్రజలు శ్రమించి సృజించిన జాతీయ సంపద అంతా కొద్దిమంది పెట్టుబడిదారుల చేతుల్లో కేంద్రీకరించ బడటమే. ఈ విషయం మహలనోబిస్ కమిటీ నివేదిక, గుత్తాధిపత్యం పరిశీలన కమిటీల నివేదికలు నిరూపించాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో భూ సంపద, ధన సంపద కేంద్రీకరణ ఎంత ఎక్కువగా సాగుతున్నదో లోకనాధన్ కమిటీ నివేదిక బైట బెట్టింది.

ఈ నివేదికలు కమ్యూనిస్టు పార్టీ తయారుచేసిన నివేదికలు గావు. దేశంలోని ప్రతిపక్షాలు ఏవీ తయారుచేసినవికావు అధికారంలో వున్న కాంగ్రెసు ప్రభుత్వం నియమించిన కమిటీల సాధికార నివేదికలే.

అంటే, నెహ్రూతో సహా కాంగ్రెసు పాలకులు, తాము ఏ లక్ష్యాలను నెరవేరుస్తామని దేశ ప్రజలకు హామీలిచ్చి అధికారంలోకి వచ్చారో ఆ లక్ష్యాలను నెరవేర్చడంలో విఫలమై పోయారన్న మాటను ఏ ప్రతిపక్షాలూ వేరే చెప్పనవసరంలేదు. తమ ప్రత్యక్ష జీవితానుభవమే దేశప్రజలకు చెబుతూంది.

కాంగ్రెసు పాలకులు మాటలలో ఆర్థిక,సాంఘిక న్యాయం, సోషలిజం అనిచెబుతూఆచరణలో పెట్టుబడిదారీ విధానాన్ని పెంపొందించే కార్యవిధానాలనే అనుసరించారు. మిశ్రమ ఆర్థిక విధానంపేరిట పెట్టుబడిదారీ ఆర్థిక విధానమే దేశంలో అభివృద్ధిచెందింది. అంతేకాని ఆర్థిక ప్రజాస్వామ్యం రాదు. సోషలిస్టు సమానా ఆర్థికవిధానం అంతకంటే కాదు.

భారతదేశం స్వాతంత్ర్యం పొందేసమయానికి రు. 30 కోట్లకు అధిపతులైన తాతా, బిర్లాలు ఒక్కొక్కరు నేడు రు. 300 కోట్ల ధనాన్ని తమ చేతబట్టుకున్నమాట అబద్ధమా? బ్యాంకులు, గనులు, పరిశ్రమలు, వాణిజ్యం, మున్నగు దేశ ఆర్థిక వ్యవస్థ ప్రధానాంగాలన్నీ 57 కుటుంబాల పిడికిలిలో ఉన్నమాట నిజంకాదా? ఆర్థిక వ్యవస్థను నేడు నడిపిస్తున్న పెట్టుబడిదారీ వ్యక్తిగత లాభసూత్రమే నేడు దేశంలో 3 వేల కోట్ల గుప్తధనం చిద్విలాసాలకు, దొంగ మార్కెటుకు, దొంగ నిల్వలకు, అవినీతి లంచగొండితనాలకు, జాతీయ జీవితం కలుషితమై పోవడానికి మరో రూపొందించబడినాయి.

నెహ్రూను, నెహ్రూ విధానాలను ముందు పెట్టుకొని ఇన్నాళ్ళుగా కాంగ్రెస్, దేశాన్ని సోషలిస్టు విధానం వైపు నడిపిస్తామని భ్రమింప జేస్తూ వచ్చింది.

శ్రీమతి ఇందిరాగాంధి ఇప్పుడు తన తండ్రి నిర్ణయించిన సోషలిస్టు విధానాలను విడనాడడానికి వెనుకాడబోమని చెప్పి కాంగ్రెసు ఇన్నాళ్ళుగా ధరించిన సోషలిజమనే మేలిముసుగు తీసి ప్రక్కన పెడుతున్నారు. కాంగ్రెస్ ఎవరి ప్రయోజనాలను నెరవేర్చుతున్నదో ప్రజలుమరింత స్పష్టంగా చూడటానికి చక్కని అవకాశం కల్పిస్తున్నారు.

తన తండ్రివిధానాలకుఅపచారం చేయడమేగాక అమెరికా గుత్త పెట్టుబడిదారులకు, భారత గుత్త పెట్టుబడిదారులకు లొంగి భారత జాతీయ ప్రయోజనాలకు తీరని ద్రోహం చేస్తున్నారు. దేశ ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యాలను అమెరికాకు అమ్మివేసే మహా విపత్కరమైన బాటలో పయనిస్తున్నారు. క్షమార్హం కాని ఈ ఘోరఅపరాధానికి ప్రతిఫలం శ్రీమతి ఇందిరాగాంధి అనుభవించవలసి ఉంటుందనీ, చరిత్ర చెప్పే తీర్పునకు సంసిద్ధం కావలసి ఉంటుందని మాత్రమే మా హెచ్చరిక.

లేఖలో అభ్యర్థన, పత్రికలో ఆరోపణ

లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలపై జనశక్తి నిందా ప్రచారానికి సమాధానం

"ఖలునకు నిలువెల్ల విషము" అన్నారు. జీవితానుభవాలను కాచి వడబోసిన సుమతిశతక కర్త. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'జనశక్తి' కమ్యూనిస్టుపార్టీపై కక్కుతున్న విషాన్ని చూస్తే ఆ కవి - సూక్తి ఎంత అర్థవంతమైందో బోధపడుతుంది.

22-6-66 'జనశక్తి'లో "శాసనసభ ఎన్నికల్లో రివిజనిస్టుల తంతు" అన్న రిపోర్టులో ఆ పత్రిక విలేకరి కమ్యూనిస్టుపార్టీపైన చేసిన వ్యాఖ్యానం చూడండి.

"ఐక్యతకోసం అనేక నిగా ప్రచారం చేస్తున్నరివిజనిస్టులు,తామేనిజాయితీగాఐక్యతకోసం కృషిచేస్తుండగా కమ్యూనిస్టులు అననుకూల వైఖరిని అవలంబిస్తున్నారని ప్రచారం చేస్తున్న రివిజనిస్టులు, తీరా తమనినాదాన్ని అవరణలో పెట్టాల్సి వచ్చేసరికి స్టేటు ఫిరాయించి తమ మిగులు ఓట్లను శ్రీ కె. యల్. నరసింహంగారికి గెలిపించడానికికాక, రెండు పార్టీలమధ్య ఐక్యత కీలకమనే నినాదానికి ఒక స్వరూపం యివ్వడానికి కాక స్వతంత్రపార్టీకి యివ్వడానికి నిర్ణయించారు."

రాజకీయాల్లో భేదాభిప్రాయానికిగల ప్రాముఖ్యాన్ని హర్తిగా పంటబట్టించుకున్న యీ విలేకరి సత్యాన్ని నిలువున ఖూనీచేస్తున్నారు. శ్రీ కె. యల్. నరసింహంగారికి కేవలం 21 ఓట్లు వున్నట్లు ఆయన గెలుపుకు అవసరమైన మిగతా 4 ఓట్లు కమ్యూనిస్టు పార్టీకి అవసంగావున్నా యివ్వనట్లూ చిత్రిస్తున్నారు. అసలు వాస్తవమేమిటి?

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకి వున్నవి కేవలం 21 ఓట్లేనా? ఆ పార్టీనుండి యిటీవలే చీలిపోయి, మళ్ళీ కల్సుకున్న నంద్యాల శ్రీనివాసులురెడ్డిగారితో కలిపితే 22 ఓట్లున్నాయి. శ్రీయుతులు వానిలాల గోపాల కృష్ణయ్య, డి. సీతారామయ్యగారి ఓట్లు తప్పనిసరిగా ఆ పార్టీకి వచ్చేవేనన్నవిషయం బహిరంగరహస్యం కాదా?

యిరపోతే శ్రీ కె. యల్. గెలుపుకు కావలసింది ఒక్కఓటు మాత్రమే. ఆ ఒక్కఓటు యిచ్చి గెలిపించడానికి కమ్యూనిస్టుపార్టీ సిద్ధంగాఉంది.

విచిత్రమైన విషయమేమిటంటే 'జనశక్తి'లో యీ రిపోర్టు ప్రకటించేముందు ఆ పార్టీవారు కమ్యూనిస్టుపార్టీని తమకు ఓట్లు యివ్వాలని లాంఛనప్రాయంగైనా కోరలేదు. ఒక వైపున యీ దుష్ప్రచార దుమారంలేపుతూ, ఆ రిపోర్టు అచ్చువేసిన తర్వాత 2 రోజులకు ఆ పార్టీకార్యదర్శి శ్రీయం. హనుమంతరావుగారు కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ సమితి కార్యదర్శి శ్రీ రాజశేఖరరెడ్డిగారికి ఒక ఉత్తరం రాస్తూ తమకు 4 ఓట్లు కావాలని డిమాండు చేశారు. నిజంగా సహాయం కోరేవారు ఒక వైపు 4 ఓట్లు యిచ్చి తమ అభ్యర్థిని గెలిపించమని కోరుతూ అంతకు ముందే అభాండాలు వేయడాన్ని ఏమనాలి? ఏదో ఒక సాకుతో కమ్యూనిస్టుపార్టీపై నిందగుప్పించాలనే దురుద్దేశ్యం అందులో ఐక్యతా దృష్టి అణుమాత్రమైన వున్నదా?

రాజ్యసభ ఎన్నికల సమయంలోనే కమ్యూనిస్టుపార్టీ మార్క్సిస్టుపార్టీకొన్నిమాదనలు చేసింది. 32 ఓట్లుపుంటి కేవలం 8ఓట్లు యితరులు సంపాదిస్తే తేలిగ్గా గెలవడానికి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థికి అవసరాలున్నాయని, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి గెలవాలంటే 18 ఓట్లు కావాలని. అందుచేత కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి భద్రంగారికి మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ సాయం చేయాలని, స్టేటు కౌన్సిలు ఎన్నికల్లో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి గెలుపుకు కమ్యూనిస్టుపార్టీ తోడ్పడుతుందని విజ్ఞప్తి చేసింది. దాని కమ్యూనిస్టు పార్టీపై గల్డి ద్వేషంతో మార్క్సిస్టుపార్టీ నాయకత్వం సమంజసమైన యీ ప్రతిపాదననునాయిత్రోని పుచ్చింది. 32 స్వంత ఓట్లు, ప్రజాపార్టీ, యస్. యస్. సి., స్వతంత్రులనుంచి పదో 8 ఓట్లు మొత్తం 33 ఓట్లు ఉన్నాయి. మరో రెండు ఓట్లు వస్తే గెలవగల అవకాశం కమ్యూనిస్టుపార్టికి వుంది. మార్క్సిస్టు పార్టికి వున్న స్వంత ఓట్లు 21, మరో యిద్దరు వారిని బలపర్చేవారికి కల్పితే వున్నవి 23 ఓట్లు, అయినా తమ అభ్యర్థి అఖండ విజయం సాధిస్తాడని దారా పూచారు.

గెలుపుకు వారికిగల అధారాలు ఏమిటి? మిగతా17 ఓట్లు ఎక్కడనుండి సాధిస్తారు? స్వతంత్రపార్టీకున్న మొత్తం 15 ఓట్లుతమకే వస్తాయని, మిగతా ఓట్లు కాంగ్రెసులోని ఒక గ్రూపునుంచి రాబట్టగలమని చెప్పుకున్నారు. కానీ, పైకి యేమి చెప్పుకున్నా లోపలమాత్రం గెలుస్తామనే నమ్మకం ఆ పార్టీవారికున్నదనికూడా చెప్పలేము.ఎందుకంటే స్వతంత్రపార్టీఓట్లన్నీ తమకు రావని, ఆ పార్టీకి కొంతమంది అండుకు వ్యతిరేకమని మాకు తెలుసు. "రివిజనిస్టులతంతు" అని రిపోర్టులోనే ఏమిరాశారో చూడండి. "స్వతంత్రపార్టీలోని 15 మందిసభ్యులకు అత్యధిక సంఖ్యాకులు శ్రీ బసవపున్నయ్యకు ఓటు వేయాలని అనుకుంటూ వుండగా, మరికొంతమంది రివిజనిస్టులకు ఓటువేయాలని, మరికొంతమంది ఎటూ ఓటు వేయమూ అని వాదించారని. అందుచేతరివిజనిస్టుల కోర్కె నంగీకరిస్తే తమ పార్టీలో తలోరకంగా ఓటు వేసే బాధతప్పుతుందని శ్రీ లబ్బన్న అభిప్రాయపడి ఎటూ ఓటుచేయకూడదని నిశ్చయానికి వచ్చారని తెలిసింది."

ఇంత వక్రబుద్ధి వాస్తవాన్ని తెలుసుకున్నాక మార్క్సిస్టుపార్టీ ఎందుకు పోటీ పెట్టినట్లు? గెలుపు కోసం కాదని స్పష్టమే. ఓడిపోవడం ద్వారానైనా సరే ఉభయ కమ్యూనిస్టు పార్టీలమధ్య అనైక్యతను పెంచడానికే కాదా?

కమ్యూనిస్టుపార్టీ కోరినట్లుగా ఐక్యతను అంగీకరించివుంటే యీ సమస్యలు గొడవలు యిబ్బందికి తప్పివుండేది. కాని, కమ్యూనిస్టు వ్యతిరేకోన్మాదంతో శవమెత్తిన 'మార్క్సిస్టు పార్టీ'నాయకులకు వాస్తవాలతో నిమిత్తం లేకపోయింది. పైగా 'రివిజనిస్టులు తమ ఓట్లను శాసన మండలి ఎన్నికల్లో స్వతంత్రపార్టీకి వేస్తామని ఒకరంబడికకు వచ్చారని' నేరారోపణ! మొగుణ్ణికొట్టి మొగసాలకెక్కిన గయ్యాళి వ్యవహారం కాకపోతే ఆటువంటి పరిస్థితులను కల్పించింది, స్వతంత్రపార్టీతో పొత్తుద్వారా కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిని ఓడించాలని పరవళ్ళు తొక్కించి తాడేసనే విషయం అంతరార్థం విస్మరించారా?

శ్రీ విశ్వనాథంగారి నేషనల్ డెమోక్రటిక్ పార్టీ ఓట్లను భద్రంగారికి వేయించుమన్నపుడు కాదనకపోయిన ఎన్నికల్లో తమ ఓట్లను ఆ పార్టీకి యివ్వడానికి కమ్యూనిస్టుపార్టీ తరఫున శ్రీ విల్లలచుర్రి హామీయిచ్చారని, యిస్తును అ హామీని కమ్యూనిస్టుపార్టీ భగ్నంచేసిందని నేషనల్ డెమోక్రటిక్పార్టీ తరఫున మరో అదనపు ఛార్జిషీటును జనశక్తి వ్రాయనకూడు మోపారు.ఈ ఆరోపణ పచ్చి అబద్ధం. అబద్ధ ప్రచారంలో గోబెల్సు గొప్పతనాన్ని ఓడించాలనే దీక్షబూని వారుతప్ప, మరెవ్వరూ యింత నీచప్రచారానికి ఒడిగట్టరు లేరు.

నిజస్వరూపం

"ఒక పక్క కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి ఓటమికి సర్వ సన్నాహాలుచేసి, రెండో పక్క బక్కతరుగు గాపుచేకలు పెట్టడంలో రివిజనిస్టుల నిజస్వరూపం బహిర్గతమైంది" తన రిపోర్టు ముగిస్తూ జనశక్తి విలేకరిగారి ముత్తాయింపు.

23-6-66 సాయంత్రం 7 గం తమ అభ్యర్థి కె.ఎల్. నరసింహంగార్ని గెలిపించడానికి 4 ఓట్లు సాయం చేయమని పోయి శ్రీ హనుమంతరావు లేఖ! అంతకుపదిరోజులుముందే తమ అభ్యర్థిని ఓడించడానికి కమ్యూనిస్టుపార్టీ సర్వసన్నాహాలు చేసిందని నిందారోపణ. నిజంగా సహాయం అవసరమైన పెద్దమనిషి యెవరైనా యింత వైచిత్యానికి, అల్లరికి పాల్పడతారా? కనీసం తమ జాబుకు జవాబు వచ్చేంత వరకైన ఆగకుండా వుండగలరా?

వాస్తవంగా తమ అభ్యర్థి గెలుపు కవసరమైన ఏర్పాట్లు, సర్దుబాట్లు పూర్తిచేసుకొని కమ్యూనిస్టుపార్టీపై నిందలు చేయడానికే ఈ ప్రచారం మీద సాగిస్తున్నారు.

శ్రీ రాజశేఖరరెడ్డిగారు హనుమంతరావు లేఖకు సమాధానం రాస్తూ కె. యల్. గెలుపుకు అవసరమైనది ఒక్కఓటేనని, ఆ ఓటు తప్పక యిస్తామని రాశారు.

కాని వారిక్కావలసింది కమ్యూనిస్టుపార్టీ సహకారంకాదు. కమ్యూనిస్టుపార్టీపై నిందలు వేసి, తమ పార్టీలో పెరుగుతున్న ఐక్యతావాదపు అడ్డుకట్టలు వేయడం, కాంగ్రెసు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉభయ కమ్యూనిస్టుపార్టీలు ఏకమై ఎన్నికల్లో పోరాడాలన్న ప్రజాభావాన్ని పక్కదార్లు పట్టించడం అందుకే యీ అభాండాలు, అపనిందలు.

కమ్యూనిస్టుపార్టీపై 'జనశక్తి' అభాండాలు

రాష్ట్ర కమ్యూనిస్టుసమితి ఖండన

హైదరాబాద్, జూన్ 27

శాసనసభ నియోజక వర్గం నుండి శాసన మండలికి పోటీ చేస్తున్న మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీకె. యల్. నరశింహంకు కమ్యూనిస్టుపార్టీ ఓట్లు ఇవ్వటంలేదంటూ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీపత్రిక 'జనశక్తి' చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ఈ క్రింది విధంగా ప్రకటించింది.

"మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ కె. యల్ నరసింహంకు భారత కమ్యూనిస్టుపార్టీ ఓట్లు ఇవ్వటం లేదన్న 'జనశక్తి' చేసిన ఆరోపణ అబద్ధం. 'జనశక్తి'లో జూన్ 22 న ఈ అభాండం వేసిన నాటికి మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ తన అభ్యర్థికి ఓట్లు ఇవ్వ వలసిందిగా కమ్యూనిస్టుపార్టీని అడిగేపుంతలేదు. జూన్ 22 సాయంత్రం మార్క్సిస్టుకమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి తమ పార్టీ అభ్యర్థికి నాలుగు ఓట్లు ఇవ్వవలసిందిగా కోరుతూ శ్రీ రాజశేఖరరెడ్డిగారికి లేఖ వ్రాశారు. తమకు 22 వోట్లు మాత్రమే ఉన్నాయని, తన లెక్క ప్రకారం కనీసం నాలుగు ఓట్లు తమకు కావలసి వుంటుందని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. శ్రీ రాజశేఖర రెడ్డి మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి వ్రాసిన లేఖకు సమాధానమిస్తూ మొదటి లెక్కింపులో గెలిచేందుకు 25 ఓట్లు మాత్రమే అవసరమని, ఒక ఇండిపెండెంట్, యిద్దరు "సెంట్రిస్టు"లు మార్క్సిస్టు కమ్యూనిస్టు అభ్యర్థికి ఓటు చేస్తారని, అప్పుడు శ్రీ కె. యల్. నరసింహంగారికి వాస్తవానికి 24 ఓట్లు ఉంటాయని తెలిపారు. ఆ ప్రకారం మార్క్సిస్టు కమ్యూనిస్టు అభ్యర్థి గెలుపొందడానికి ఒక ఓటు తక్కువౌతుందని, కనుక శ్రీ కె. యల్. నరసింహం మొదటి లెక్కింపులోనే గెలుపొందేందుకు వీలుగా కమ్యూనిస్టుపార్టీ ఒక ఓటును ఇవ్వవలదని శ్రీ రాజశేఖర్‌రెడ్డి తెల్పారు.

కమ్యూనిస్టు, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థుల విజయాన్ని భంగం చేసుకున్న తర్వాత, ఇంకా మిగిలివున్న కమ్యూనిస్టుపార్టీ ఓట్లను కాంగ్రెసు అభ్యర్థికి వ్యతిరేకంగా మరో ప్రతిపక్ష అభ్యర్థి గెలుపొందేందుకై వినియోగించటానికి నిర్ణయించుకున్నామని శ్రీ రాజశేఖరరెడ్డి తన లేఖలోతెల్పారు.

వాస్తవం ఇలాపుండగా, కమ్యూనిస్టుపార్టీని ఏదో ఒక విధంగా అపఖ్యాతిపాల్జేయాలనే ఆదుర్దాలో 'జనశక్తి' ఈ అభాండాలకు దిగినట్లు స్పష్టమౌతున్నది.

సోషలిజంసోవియటు రచయితల లక్ష్యం

అక్కడ పర్యటించిన భారతీయ విద్యావేత్తల ప్రస్తుతి

న్యూఢిల్లీ, జూన్ 27

అన్నిస్థాయిలలోనూ, భారతీయులందే సోవియట్ ప్రజలకు విశేష గౌరవమున్నదని యిటీవల సోవియట్ యూనియన్‌లో రెండు వారాలపాటు పర్యటించిన భారత ప్రతినిధి వర్గం నేడిక్కడ తెలియచేసింది.

ఈ ప్రతినిధివర్గంలో భారత రచయితలు, పాత్రికేయులు, భాషాచార్యులు వున్నారు.

1965 సంవత్సరం సోవియట్‌మామ నిర్వహించిన నెహ్రూ అవార్డుల పోటీలలో బహుమతులు పొందినవారితో యీ ప్రతినిధి వర్గం చర్చించింది. ఇందులో ప్రముఖ హిందీ రచయిత, సుమిత్రానందనపంత్, పంజాబీ భారతి, కేరళ కళాసుందరులకు చెందిన ప్రతినిధులు వున్నారు.

తాము ఎప్పటికివెళ్ళిన సోవియట్ ప్రజల ప్రేమానురాగాలను ప్రదర్శించారని ప్రతినిధి వర్గ సభ్యులు నేడిక్కడ పత్రికలవారితో ప్రసంగిస్తూ అన్నారు.

సోవియటు రచయితలసుగురించి ప్రస్తావిస్తూ శ్రీ పంత్, వారికి సోషలిజం సమిష్టి లక్ష్యమని, సమగ్రమూ పరిపూర్ణమూ ఆయన ఆదర్శమని అన్నారు. అలాంటి లక్ష్యమే లేకపోతే, భారత రచయితలలో సంపూర్ణత పుంటదని అన్నారు.

కేరళ కళాసుందరి అన్నట్లు శ్రీ కె. యన్. పిషరోడ్ మాట్లాడుతూ, సోవియట్ యూనియన్‌లో వున్న రచయితల సంస్థ కార్యకలాపాలు తనకెంతో ఉత్తేజం చేసాయని అన్నారు.

వార్తాపత్రికల పెరుగుదల అవసరం

శ్రీ రాజబహదూర్ ఉద్ఘాటన

బొంబాయి, జూన్ 27

భారతదేశంలో ప్రజాస్వామ్యం, శక్తివంతంగా, పరిపుష్టంగా పనిచేయాలంటే భారతీయ భాషలకు చెందినవార్తాపత్రికల సర్క్యులేషన్ రెట్టింపుగా రావాలని సమాచారశాఖ మంత్రి శ్రీ రాజబహదూర్ నేడిక్కడ నన్నారు.

ఈరోజు సాయంత్రం భారతీయ భాషల వార్తాపత్రికలస్వర్ణోత్సవ మహాసభప్రారంభోత్సవంచేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా భారతీయ భాషల వార్తాపత్రికలు ఇతోధికంగా పెరిగినా, గ్రామాలలోవున్న జనసామాన్యానికి అందేటంత మేరకు పెరగలేదని అన్నారు.

మొత్తం భారతదేశంలో జనాభా - 48 నుండి 49 కోట్లుపుండగా అన్ని వార్తాపత్రికల సర్క్యులేషన్ 2 కోట్లు అంతకంటే కొద్దిగా ఎక్కువోవున్నదని ఆయన అన్నారు.

ఇంగ్లీషుపదువున్న వారికి ఆంగ్లపత్రికలు జాగానమాదాలాన్ని అందచేస్తున్నాయి. గ్రామీణప్రాంతాలలోవున్న ప్రజలకు యీ భారతీయభాషా వార్తాపత్రికల ద్వారా సమాచారం అందింప దగాలని అన్నారు.

గ్రామీణప్రాంతాలలో వార్తా పత్రికలు చెప్పుకోవడానికి పుండకపోతే, గ్రంథాలయాలు విద్యావిధానం అభివృద్ధిచెందవని ఆయన అన్నారు.

దేశంలో చాలా స్వల్ప సంఖ్యలో వార్తాపత్రికలు, పత్రికలు వుండాలన్న వాదనను తాను అంగీకరించనని, ఆయన అన్నారు.

న్యూస్‌ప్రింట్ విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ యింతకముందు ప్రకటించినట్లుగా యీ సంవత్సరం దిగుమతి, 1,16,000 టన్నులు పుంటుందని ఆయన అన్నారు.

కిడ్దర్‌పూర్ రేవు సమీపంలో మెరకపట్టిన సరుకుల ఓడ

కలకత్తా, జూన్ 27

కాండ్లా రేవుకు గోడ సంకులను, ఇతర వస్తుకపు సామానులను తీసుకు వెడుతున్న ఒక తీర ప్రాంత ఓడ, కిడ్దర్‌రేవు సమీపంలో బయపు యెక్కువ వేసిన కారణంగా మెరకపట్టిందని యిక్కడకు అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది. అయితేనష్టమేమీ జరుగలేదని రేవు యిది ప్రయాణం కొనసాగిస్తుందని గూడా తెలిసింది.

కళ్లేశము:

సామ్రాజ్యవాదులకు రాయితీలు: ప్రజలకు కడగండ్లు

న్యూఢిల్లీ, జూన్ 27

పాశ్చాత్య రాజ్యాల సహాయం కొంత వరకు ఎంతమాత్రంగానే మిగిలివుంది. ఈ సహాయం కొరకు మన విధానాలు లొంగదాటుతనం ఒక దాని తరవాత ఒకటి కొనసాగుతూనే ఉన్నవి.

పశ్చిమ దేశాల కన్సార్షియం యివ్వదలచుకున్న ప్రణాళికేతరసహాయాన్ని ప్రకటించకపూర్వమే భారత ప్రభుత్వం దిగుమతి నిబంధనలదుసడలించింది. ఈ విధంగాప్రకటించిన అసంతరం మూడు యింతవరకు వాడు యివ్వదలచుకున్న సహాయం ఎంతో తేలలేదు.

శ్రీమతి ఇందిరాగాంధి వాషింగ్టన్ యాత్ర జరిగినప్పటి నుంచి ఈ ఘటనల క్రమం సూచిస్తున్నది. పశ్చిమదేశాల సహాయానికి భారతదేశం అర్హురాలైతే, భారత ఆర్థిక విధానంలో మొత్తంగా సంస్కరణలు రావాలని పశ్చిమదేశాలు, ప్రత్యేకించి అమెరికా వత్తిడి చేస్తున్న విషయం గిద్విదితం.

ఆ దేశాల కోర్కెలను విస్తృతంగా అమలైతే, అమెరికాకాకి తగినంత ప్రయోజనం వ్యవహరిస్తే, తనసంస్కరణలను ప్రవేశపెట్టకపూర్వమే వారి సహాయం వస్తుందని ఆల్పవృద్ధి. భాద్యతారహితంగా ఉన్న భారత ప్రభుత్వ నాయకత్వం విశ్వసిస్తున్నది.

ప్రభుత్వం తీసుకున్న చర్యలపరితంగా ఆర్థిక విధానానికి సంబంధించిన దుష్పరిణామాలను ప్రభుత్వంగాదచ్చేసహాయంతో కొంత వరకు పరిహరించగలమని ఆశింపడం జరిగింది. ప్రధాని, ఆశోక్ మెహతాల అమెరికా పర్యటన అనంతరం ఆ ప్రాతిపదిక ప్రజలలో భ్రమలను వ్యాపింపజేశాయి.

పూర్తిగా విశదమైన పటనలవలన పూర్తిగా తప్పుదారి పట్టిందని ఈ భ్రమలు నిరూపణ చేశాయి.

ప్రథమంగా రూపాయి విలువను తగ్గించారు. ప్రస్తుతం దిగుమతి నిబంధనలను సడలించారు. అనేక అంశాలలో కంట్రోళ్ళు సడలింపు ఇమిడివుంది.

ఆర్థిక సహాయానికి పెట్టిన షరతులను ఆ మోదించడంమాత్రమే గాకుండా, సహాయ వాగ్దానం అభింతక పూర్వమే అవరింపజేస్తున్నారు.

వాగ్దానానికి తుదిరూపం రాకముందే మూతనమైన షరతులు యింకా చాల లోతుగా వున్నవని వార్తలు తెలుపుతున్నవి.

దేశం యొక్క అంతర్జాతీయ ఆర్థిక వ్యవహారాలను నిర్వహించడంలో స్వీయ శక్తిని కోల్పోయి, యితరుల అభినందనలు. అదేశాలకు భారత ప్రభుత్వం ఎముకు మూస్తున్నదని ఈ వ్యవహారసంతాన్నంగా విశదం చేస్తున్నది.

స్వతంత్ర జాతీయ ఆర్థిక విధానం నుంచి దూరమయిన మార్గంలో విదేశీ వ్యాపారం. ఆర్థిక సంబంధాలతోపాటు ఆర్థికరంగ అంతర్గత యాజమాన్యంలో భవిష్యత్తు పరిణామాలను యిదివరకు నిరోధిస్తుంది.

గత దశాబ్దకాలంగా మన ఆర్థికాభివృద్ధిలో ప్రముఖమైన పాత్ర వహించి ప్రస్తుతం స్తంభించిపోయిన సోషలిస్టు దేశాలతో నడవిన వ్యాపారం. నడుకుల మార్పిడి ఎక్కువ కాలం దాచివుంచే రహస్యంకాదు.

వాటితోపాటు

పట్టణాల్లో కుటుంబానికి నెలకు 20కిలోలుగాక, 40కిలోలబియ్యం

ప్రధాన మంత్రికి ఇచ్చినవిజ్ఞప్తిలో కడపజిల్లా కమ్యూనిస్టుపార్టీ, రైతుసంఘాలడిమాండ్

కడప, జూన్ 27

పట్టణాలలో కుటుంబానికి యిచ్చే బియ్యం రేషన్‌ను 20 కిలోలనుండి 40 కిలోలకు పెంచాలని కోరుతూ కడపకు విచ్చేసిన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి సమర్పించిన విజ్ఞప్తిలో కడపజిల్లా కమ్యూనిస్టుపార్టీ, జిల్లారైతుసంఘం డిమాండుచేశాయి.

ఈ విజ్ఞప్తిపై జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎస్. శివమిరెడ్డి, జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ జె. వెంకట్రామిరెడ్డిగార్లు సంతకాలు చేశారు.

ఈ విజ్ఞప్తిని పార్లమెంటు సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డిగారు ప్రధానమంత్రికి అందజేశారు.

విజ్ఞప్తిలో యిలా వుంది :

"1951 లో రాయలసీమ అంతా తీవ్రమైన కరువుకు గురియైనప్పుడు కీ॥ శే॥ శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారు కడపను దర్శించారు. ఈ ప్రాంతంలో కరువును నిర్మూలించటానికి తీవ్రమైన చర్యలు తీసుకుంటానని అప్పుడు ప్రజలు ఆశించినారు. కాని విషాదకరంగా ప్రజలకు ఆశాభంగం కలిగింది. ఇప్పుడు తమ రాకవలన, మళ్ళీ పెద్ద ఆశలు తలెత్తినాయి. గతంలో జరిగిందే మళ్ళీ జరగదని మేము ఆశిస్తున్నాము.

వందలమైన బురుపవనాలిచ్చు ఆధార వర్షపాతం 15.20 అంగుళాల స్వల్పవర్షపాతం గల రాయలసీమ భారత దేశానికే ఒక మచ్చలాగా వుంది. కరువు అనేది యీ ప్రాంతానికి దాదాపు శాశ్వత లక్షణమైంది. ఈ నాలుగు జిల్లాలోని విస్తార జనసామాన్యం కరువుకు గురై క్రమక్రమంగా కృశించిపోతున్నారు.

మనిషి చేసిన తప్పులకు ప్రకృతిని నిందించి లాభంలేదు. గత 13 సంవత్సరాలలో కాంగ్రెసు ప్రభుత్వం నిజంగా ప్రయత్నించి వుంటే కరువును నిర్మూలించి వుండవచ్చుననే మా దృఢ విశ్వాసం. ఈ కరువు సమస్యకు అత్యధిక ప్రాధాన్యం యిచ్చి, వున్న ప్రకృతి వనరులను సక్రమంగా సంపూర్ణంగా వినియోగించుకుంటూ, క్షామ నివారణకు శాశ్వత చర్యల పథకం చేబట్టి వుంటే, యీనాడు మళ్ళీ యీ జిల్లాల ప్రజలు కరువువాత పడవలసిన అవసరం లేదనే మా విశ్వాసం.

మాజిల్లాలోని కరువు పరిస్థితిని గమనించండి. కరువు బాధితులైన సుమారు 10లక్షల మంది ప్రజలకు సహాయపడటానికి అతిస్వల్పమైన 10 లక్షల రూపాయల మొత్తంమాత్రం రాష్ట్రప్రభుత్వం కేటాయించింది. ఈమొత్తం యెందునాచాలదని, సమస్యలో స్వల్పభాగాన్ని కూడా పరిష్కరించలేదని చెప్పడం అనవసరం. బృహత్తరమైన యీ సమస్యతో చెలగాటం ఆడడం మానుకొని చిత్తశుద్ధితో ప్రయోజనకరమైన చర్యలు వెంటనే చేపట్టడం యెంతైనా అవసరం. ఈ క్రింది శాశ్వత చర్యలు అవలంబిస్తే మాజిల్లాప్రజల దారుణ తగ్గడానికి చాలవరకు ఉపకరించవలసిన మా సూచన.

క్షామ నివారణకు శాశ్వత చర్యలు

1. నీటి పారుదల: (1) పులివెందుల కాలవ. (2) గండికోట ప్రాజెక్టు (తుంగభద్ర యెగువ కాలువ రెండవ దశలో చేర్చబడిన ప్రకారం). (3) తొగరుపేట ప్రాజెక్టు (4) తడిసువాగు ప్రాజెక్టు-యీ నాలుగింటికీ 4వ ప్రణాళికాంతం లోపల పూర్తిచేయాలి. సుమారు 10 కోట్ల రూపాయల ఖర్చు అయ్యే యీ ప్రాజెక్టులన్నీ కలిసి సుమారు లక్ష ఎకరాలకు నీరు అందించితే కరువు తో భాధపడే కాలూరాల ప్రజలకు ఉపయోగపడుతాయి. గాంధిజీ శతజయంతి (1969 అక్టోబర్) నాటికి యీ ప్రాజెక్టులు ఫల ప్రదమైతే, ఆయనకివి అమూల్యమైనసేవాజనంగా వుండగలవు.

2. విద్యుచ్ఛక్తి: ఈ జిల్లాకు, సుమారు కోటి రూపాయలు ఖర్చుఅయ్యే గ్రామీణ విద్యుత్సరఫరాకానికి ఎస్టిమేటు తయారై సాంకేతిక మంజూరు కూడా లభ్యమైంది. ఈఖర్చుకంటెనే అమలు జరపాలి. ఈ పథకంతో అవసరాలు తీరవుగనుక మరొక కోటిరూపాయలు పంజూరు చేసి కొత్త పథకాలు చేపట్టాలి.

3. పరిశ్రమలు: ఈ జిల్లాలో సుదర్శనాయి మగ్గాలాయి నిల్వలు విస్తారంగా వున్నాయి. ఇసుమాయి కూడా కొంతవరకు వుంది. యెర్రగుంట్ల మొదలైనచోట్ల సిమెంటు ఫ్యాక్టరీలు స్థాపించాలనీ, ఒక రంగుల ఫ్యాక్టరీ, ఇసుమాయి పరిశ్రమమూడా ప్రారంభించాలనీ మా ప్రతిపాదన, ఈ పరిశ్రమలద్వారా అనేకమంది ప్రజలకు జీవనోపాధి యేర్పడి కరువు బాధలు తగ్గగలవు.

4. పంచింగు స్కీములు: ఈ జిల్లాలోని చెరువులో విస్తారమైన నీటి ఊటలు వున్నాయి. పంపులద్వారా ఈ నీటిని వెలికితెచ్చి, నదీ తీరాలవెంబడి పేలకాలంతి యెకరాలను సాగులోకి తేవచ్చు. ఈ నీటి పారుదలకు గల అవకాశాలను సాకల్యంగా పరిశీలించాలి.

5. భూగర్భజల పరిశోధన: భూగర్భజల సంపదను సర్వేచేయడం, కనుల బావులను త్రవ్వడానికి అనువైన స్థలాలు నిర్ణయించడం ధారేయెత్తున జరగాలి. తగినంత డబ్బు, సాంకేతిక పరికరాల సహాయమూ లేని రైతులు బావులు త్రవ్వడంలో పడే వ్యయ కష్టనష్టాలు యింపు మూలంగా నివారణ కాగలవు.

6. పంట రోటలు: ఈ జిల్లాలో నీ భూమి, కోస్తా ప్రదేశాలలా పంట్లతోటలు పెంచడానికి అత్యుత్తమంగా వున్నా యి. వీటిని పెంచడానికి యివ్వడానికి సదుద్దేశాలు కేటాయించి ప్రభుత్వం ఈ పంట్ల తోటల సాగును ప్రోత్సహించాలి. పంట నిల్వచేసే పరిశ్రమలు స్థాపించి, ధరలు యెగుసు దిగుసుల నుండి రైతులను అదుకోవాలి.

7. కరువు నివారణ సంఘం: పంటాబులోని కరువు జిల్లాలకు యేర్పరచినట్లే రాయలసీమకు కూడా ఒక సాధికార కరువు నివారణ సంఘం యేర్పరచి పై చర్యలు అమలు జరపడానికి పూర్తి అధికారమిచ్చి తగినంత డబ్బు కేటాయించాలి.

ఆహార పరిస్థితి

గడ్డుమాసాలు యింకా ముందువున్నాయి. కాని యిప్పటికే జిల్లాలోని ఆహార పరిస్థితి తీవ్రరూపం ధరించింది. ధాన్యం ధరలు విపరీతంగా పెరిగాయి. కాని ప్రభుత్వం తటస్థ వైఖరి అవలంబించింది. ప్రభుత్వం సరఫరా చేసే ధాన్యం అతిస్వల్పం. కాస్త నిస్సం అమల్లో వుంటే పట్టణాల్లో కూడా ఆ ధాన్యం నెలకు పదిరోజులు మాత్రమే సరిపోతుంది. మిగతా 20 రోజులకు బ్లాక్ మార్కెట్‌లో కొనవలసిందే. బ్లాక్ మార్కెట్ దాదాపు చట్టబద్ధంగానే సాగుతూ వుంది. గ్రామాలకు కేటాయించే ధాన్యం పూర్తిగా బ్లాక్ మార్కెట్‌లోకిపోతూ వుంది. దీంట్లో, అంగడిగుండి ఉద్యోగులూ, తోడుదొంగలైనారు.

ఆహార ధాన్యాల వ్యాపారమంతా ప్రభుత్వమే స్వాధీనం చేసుకొని, రైతులనుండి మిగులు ధాన్యమంతా 'ఆహార సంస్థ' కొని, ప్రజాతంత్ర యంత్రాంగం ద్వారా పంపిణీ చేస్తే తప్ప యీ సమస్యకు సరియైన పరిష్కారం లేదని మేము గాఢంగా విశ్వసిస్తున్నాము.

అంతవరకు ఈ క్రింది తక్షణ చర్యలు అమలు పరచాలని మా కోరిక.

1. పట్టణాలలో బియ్యం రేషను 20 కిలోలనుండి 40 కిలోలకు పెంచాలి.

2. పల్లెలలో ధాన్యం పంపిణీమీద ప్రజాతంత్ర అజమాయిషీ, తనిఖీ ప్రవేశపెట్టాలి.

3. ఆహార ధాన్యాలలో ఈజిల్లా ఎప్పుడూ తరుగు జిల్లాయే గనుక, కరువువల్ల ఇప్పుడు పరిస్థితి మరింత క్షీణించిందిగనుక తక్షిణాలు ఆహార ధాన్యాల సప్లయి ఎక్కువచేయాలి.

4. బహిరంగ మార్కెట్‌లోని ధాన్యం ధరలు కంట్రోలుచేసి, రహస్య నిల్వలు స్వాధీన పరచుకోవాలి.

5. కిరసనాయిలు పూర్వం మాదిరే సప్లయి అయ్యేటట్లు చూడాలి.

రాయలసీమ శాశ్వత క్షామ నివారణ కమిటీ మెమొరాండం

రాయలసీమ శాశ్వత క్షామనివారణ కమిటీ తరపున అధ్యక్షులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి (యం.పి). కార్యదర్శులు శ్రీ డి. అశ్వత్థప్ప, శ్రీ ఐ. సదాశివన్, యం. యస్. సి. గారలు ప్రధానికి ఒక వినతిపత్రం సమర్పించారు. అందులో తక్షణమే కడపు నివారణ బోర్డును నెలకొల్పి, కనీసం 200 కోట్ల రూపాయలు కేటాయించాలనికోరారు. కేంద్రం పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు.

అనంతపురం జిల్లాలో వర్షంలేక పోయినందున వారు విచారం వెలిబుచ్చారు.

ప్రధానమంత్రి జవాబు

ప్రధానమంత్రి రాయదారవర్గం మెమొరాండాన్ని సమర్పించిన తర్వాత, తమ సంభాషణలో ప్రత్యేకంగా వారి ప్రాముఖ్యతను ప్రస్తావించి తెలియజేశారు. ఇక్కడ కరువుపరిస్థితులను గమనించానని రాయలసీమకు ప్రత్యేక కరువు నివారణ బోర్డునైనా యింకా. దీక్షిణాది రాష్ట్రాలన్నింటికీ కలిపి ప్రాంతీయ వ్రాతివనరపైన ఒకే బోర్డును నెలకొల్పాలని ఆలోచిస్తున్నానని, అదే సమాధానం చెప్పారు.

ఆర్థిక పరిస్థితి చాలా తీవ్రంగా వుందనీ, ధరలు పెరిగిపోతున్నాయనీ, అదనంగా పన్నులు వెయ్యడం అసాధ్యమనీ, ప్రజాకరువు తుదిరూపం యివ్వడం కూడా ఆలస్యమై పోతుందనీ, అందుచేత తగినంతగా నిధులను కేటాయించడం మరో 6, 7 మాసాలవరకు సాధ్యం కాదనీ రాయదారవర్గం తెచ్చిన యితర అంశాలకు సమాధానం చెప్పారు. తుంగభద్ర ఎగువ కాలవ రెండవ దశ శంకుస్థాపనకు అయిదోయిదునీ, త్వరలోనే ఆపని ప్రారంభిస్తే బుచుకుంటుందనీ చెప్పారు. విద్యుచ్ఛక్తి సప్లయిపై వచ్చే అవాయంతగల విషయంలో తాను ఎఱ్ఱుపుమంత్రితో మాట్లాడతానని చెప్పారు.

తీవ్రంగా కరువు గురైన అనంతపురం చూడలేకపోయినందుకు విచారం వ్యక్తం చేశారు.

గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారిగారు బదిలీ అయి హైదరాబాదు వెళ్ళుతున్న సందర్భంలో మంగళగిరి పంచాయతి సమితివారు ఆయనను సన్మాన విందు చేశారు. కలెక్టరు కృషిని ప్రశంసించారు. మంగళగిరి సమితి అధ్యక్షులు శ్రీ అన్నపరెడ్డి వెంకట్రామిరెడ్డి, మెనవల్లపూడి పంచాయతీ అధ్యక్షులు శ్రీ నాగార్జు రామకృష్ణయ్య, మంగళగిరి పంచాయతి ఉపాధ్యక్షులు ఏ. వీరాస్వామిగార్లు మాట్లాడారు. అసిస్టెంట్ కలెక్టరు శ్రీ పి. ఐ. రావు డి. డి. యో. గార్లు కృతజ్ఞతలు తెలియజేశారు. (ఎ. వి.)

కొత్తగూడెం షాప్స్ ఎంప్లాయీస్ యూనియన్ నూతన కార్యవర్గం

కొత్తగూడెం, జూన్ 26

కొత్తగూడెం షాప్స్ ఎంప్లాయీస్ యూనియన్ సరళనళ్ళ సమావేశం జూన్ 21 వ తేదీన స్థానిక బియ్యం వర్తక సంఘ కార్యాలయంలో జరిగింది. శ్రీ నాంచా వేంకటేశం అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ కనసనభ రూపొందించిన షాప్స్ అండ్ ఎస్టాబ్లిషెంట్సు చట్టాన్ని యావత్తు ఆంధ్రప్రదేశ్‌లోను వెంటనే అమలుపరచాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ప్రస్తుతం కనీస వేతనాలకు కూడా నోచుకోని షాపుగుమాస్తాలకు ప్రస్తుత ధరలయాదీ కనుగుణంగా కనీస వేతన స్కేళ్ళను నిర్ణయించడానికి వెంటనే ఒక కమిటీని నియమించవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వాన్ని సైనంఘం కోరుతోంది.

కొత్తగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్టుపట్టణాలైన కొత్తగూడెం, పాల్వంచలను చేరిన గౌతమీపూర్ 10, 11 గుంపులవరకు ఎ. పి. ఎస్. అండ్ ఇ. (టి. యు.) 1952 చట్టములోని నిబంధనలను విస్తృత పరచాలని కోరింది.

ఆ రోజుకారోజు మార్కెటు ధరలు జీవన వ్యయసూచీ కూడా పెరిగిపోతున్న దృష్ట్యా, వివిధ షాపులు యజమానులు తమ గుమాస్తాల వేతనాలను 25 శాతం హెచ్చించాలని విజ్ఞప్తి చేశారు.

1966 సంవత్సరానికి కార్యవర్గ సభ్యులుగా 15 మందిని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. పూర్ణచంద్రరావు వందన సమర్పణచేశారు.

ఆంధ్రా సర్కిల్ ఆర్. యు. యస్. నూతన కార్యవర్గం

తెనాలి, జూన్ 26

ఆర్. యం. యస్. ఆంధ్రా సర్కిల్ మూడవతరగతి ఉద్యోగుల వడకొండవ మహాసభ జూన్ 17వ తేదీ నుండి 22వ తేదీ వరకు తెనాలిలో జరిగింది. ఈ క్రింది వారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

అధ్యక్షుడు శ్రీ బి. టి. సింగ్, ఉపాధ్యక్షులు శ్రీ వి. భావరాయుడు, శ్రీ ఎ. ఆంజనేయులు, సర్కిల్ కార్యదర్శి శ్రీ యస్. అప్పాస్వామి, సహాయ కార్యదర్శులు శ్రీ యస్. యస్. శాస్త్రి, శ్రీ బి. నరసింగరావు, శ్రీ పి. సుబ్బారెడ్డి, శ్రీ ఎం. వెంకటరత్నం, కోశాధికారి శ్రీ పి. కన్నప్పరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి, శ్రీ జి. నాగేశ్వరయ్య, ఆడిటర్ శ్రీ ఎస్. సీతారామారావు.

ఇచే సందర్భంలో జరిగిన ఆర్. యం. యస్ నాల్గవ తరగతి ఉద్యోగుల యం.జి.ల మహాసభలో నూతన కార్యవర్గానికి ఈక్రింది వారు ఎన్నుకోబడ్డారు.

అధ్యక్షులు శ్రీ పి. తె. కుమారన్, యం పి., ఉపాధ్యక్షులు శ్రీ సయ్యద్ అహమ్మద్, శ్రీ యస్. సరసింహారావు, సర్కిల్ కార్యదర్శి శ్రీ ఎం. సుబ్బారావు, సహాయ కార్యదర్శులు శ్రీ జి. శివరావు, శ్రీ నరసరాయుడు, శ్రీ బి. వి. రమణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ వి. రామానుజులు, కోశాధికారి శ్రీ జి. బాబుల్లయ్య. ఆడిటర్ శ్రీ యస్. నారాయణ.

కడపలో వాలసప్లయిసహకార సంఘం స్థాపన

ఎన్.జి.వో.సంఘ ఆధ్వర్యాన

కడప, జూన్ 26

కడప ఎన్. జి. వో. సంఘం పాలసప్లయి సహకార సంఘాన్ని స్థాపించింది. ఇటీవలనే పై సంఘాన్ని రిజిష్టరు చేయించారు. సరియైన పాలు దొరకకపోవడం దుర్లభమైనందున, ఆ సమస్య పరిష్కారానికి గాను యీ సంఘాన్ని స్థాపించినట్లు తెలియజేశారు.

పశువులను, పశు గ్రాసాన్ని కొనడానికి ఉద్యోగస్థులకు అప్పులు యివ్వవలసిందిగా కోరారు.

ఈ సంఘానికి ధనార్జన ప్రధానం కాదనీ, ప్రజలకు సరియైన పాలు సప్లయి చెయ్యడమే ప్రధాన ఆశయమనీ తెలియజేశారు. ఇటువంటి పాల సప్లయిసంఘంరాష్ట్రమంతటా యిది ఒక్కటేనని కార్యకర్తలు తెలియజేశారు.

శ్రీ ఆర్. వి. రాములు అధ్యక్షులుగాను, రివరెండు ఫాదర్ అలిక్సస్ ఉపాధ్యక్షులుగా, శ్రీ జి. లక్ష్మీనారాయణ కార్యదర్శిగా, శ్రీ కె. సూర్యప్రకాశరావు, శ్రీ యస్, గాబ్రియేలు డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు.

ఒరిస్సాలో పోటీ కాంగ్రెసు ఆవిర్భావం

మాజీ విద్యామంత్రితోసహా ఏడుగురు శాసనసభ్యుల బహిష్కరణ

భువనేశ్వర్, జూన్ 26

ఒరిస్సా మాజీ విద్యామంత్రి ప్రస్తుత శాసనసభ్యుడు అయిన శ్రీ పవిత్ర మోహన్ ప్రధాన్‌తోసహా మరో 6 గురు శాసన సభ్యులను కాంగ్రెస్ సంస్థనుండి కనీసం 6 ఏండ్లవాటు బహిష్కరించారు.

వీరు ఒరిస్సా ఒరిస్సా జనకాంగ్రెస్ అనే పేర పోటీ కాంగ్రెసు సంస్థను ఏర్పాటు చేశారు. ఈ పోటీసంస్థకు శ్రీ పవిత్ర మోహన్ ప్రధాన్ అధ్యక్షులు.

వారిని బహిష్కరిస్తూ నేటిరాత్రి ఇక్కడ జరిగిన ఒరిస్సా ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించింది.

పార్లమెంటు సభ్యులూ ఎ. ఐ. సి. సి. సభ్యులూ అయిన శ్రీ హరేకృష్ణ మహతాబ్ ఈ తెలుగుదేశం కాంగ్రెసులో సహకరించి కాంగ్రెసు వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని ఇండిస్తూ ఈ సమావేశం మరొక తీర్మానంలో పేర్కొన్నది. శ్రీ మహతాబ్ రాష్ట్రంలో కాంగ్రెసును బలహీనపరచడానికి ప్రతిపక్ష పార్టీలతో కలిసి పనిచేస్తున్నారనీ, ఇతనిపై వెంటనే శిక్షణార్హ చర్యతీసుకోవాలని ఈ తీర్మానం ఎ. ఐ. సి. సి. ని కోరింది.

సరిహద్దు పనులలో మరణించిన పనివారి కుటుంబాలకు భృతి

శ్రీనగర్, జూన్ 21

గత సంవత్సరం పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధకాలంలో రక్షణ బలగాలకు సాయపడుతూ మరణించిన 20 మంది పనివారి కుటుంబాలకు కాశ్మీర్ ప్రభుత్వం ప్రతిపాదన చెల్లింపు నిర్ణయించింది.

శ్రీ నగర్‌కు 85 మైళ్ళ దూరంలో బారాముల్లా జిల్లాలోని పుస్పాలా తహశీల్దారు చెందిన ఈ కార్మికులు సరిహద్దులో రోడ్డు నిర్మాణం పనిచేస్తూ మరణించారు.

కాశ్మీర్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ గులామ్ రసూల్‌కార్ నిన్న పుస్పాలాలో మృత కార్మికుల కుటుంబాలను పరామర్శించారు. ఇవ్వాళ్ళ ప్రజల వీరత్వాన్ని ప్రశంసించారు. సైనికుల్ని రిక్రూట్ చేసుకునే కేంద్రం ఒకటి పుస్పాలాలో ఏర్పరచవలసిందని చెప్పారు.

కష్టదశలోవున్న భారత బిస్కట్ పరిశ్రమ

బొంబాయి, జూన్ 27

భారత బిస్కట్ ఫ్యాక్టరీ సమాఖ్య జూన్ 17 న బొంబాయిలో ఒక పత్రికా గోష్ఠి ఏర్పాటు చేసింది. ఇండియన్ ఫ్లోర్‌మిల్లుకు, అమెరికా కంపెనీ నేషనల్ బిస్కట్ కంపెనీకి మధ్య యిటీవల మన ప్రభుత్వం ఉమ్మడి యాజమాన్యానికి ఏర్పాట్లు చేసినట్లు పత్రికా విలేకరులకు తెలియజేశారు. ఆ ఉమ్మడి యాజమాన్యంవల్ల భారత బిస్కెట్టు పరిశ్రమకు గట్టి దెబ్బ తగులుతుంది. సమాఖ్య తెలియజేసిన నిరసనను ప్రభుత్వం త్రోసిపుచ్చింది. పోయే సంవత్సరాల కాలం మన పరిశ్రమ ఎన్నో ఆటు పోటులను గురైంది. దేశపరిశ్రమ విస్తృతమైంది ఉత్పత్తులు మరూ అభివృద్ధి అయాయి. ఇంకా అభివృద్ధి అవుతున్నాయి. విదేశమారకద్రవ్యాలలో సంపాదించిన డిమాండు కారణంగా ఉత్పత్తులు గుణాత్మకంగా వృద్ధిచెందాయి. పరిశ్రమ మన ప్యాక్టరీలు విస్తృతం అయ్యాయి. కొత్త ఫ్యాక్టరీలు నెలకొల్పబడ్డాయి అనేక మందికి ఉద్యోగాలు కలిగాయి. మొత్తం మీద పరిస్థితి సంతృప్తికరంగా వుంది.

1962 లో ఇండియన్ ఫ్లోర్ మిల్లు పారిశ్రామిక లైసెన్సుకు దరఖాస్తు చెయ్యగా విదేశీ మారకం అడగనందు, విదేశీ కంపెనీతో ఉమ్మడి నిర్వహణ అడగనందు హామీయిచ్చిన పిమ్మట, దానికి లైసెన్సు యివ్వబడింది. కాని ఆ ఫ్యాక్టరీ ప్రారంభం కాలేదు. 1965 లో అమెరికా నేషనల్ బిస్కట్ కంపెనీతో ఉమ్మడి నిర్వహణకు అనుమతించవలసి దరఖాస్తు పెట్టగానే, యిటీవల మన ప్రభుత్వం దానికి సమ్మతించింది. ప్రపంచంలోని కంపెనీల్లోకల్లా యీ అమెరికా బిస్కట్ కంపెనీ దానివనరుల దృష్ట్యా కూడా చాలా పెద్దది. భారతదేశంలో అకం పనికి స్థానం యిస్తే. అది తక్షణతతిని విస్తృతం అవుతుంది. మన దేశీయ పరిశ్రమను తుడిచి పారేస్తుంది. అమెరికన్లు ఆ కంపెనీలో పెద్దపెద్ద యంత్రాలను ప్రవేశపెడతారుగాని, వేలాది ప్రజలు నిరుద్యోగులై పోతారు.

మరి పదార్థాల కొరతవల్ల సాంకేతిక పరిజ్ఞానం తగినంతగా లేకపోవడంవల్ల మనం మనదేశంపై నిలబడి అభివృద్ధి పొందలేకుండుగనుక ఉమ్మడి యాజమాన్యం బాగానే వుంటుంది. కాని యీ పరిశ్రమలో మూతం ఉమ్మడి యాజమాన్యం నిలువని పేరుంటం పరిపాటి. పరిశ్రమ పూర్తిగా సంక్షోభానికిగురి కాకముందే, తగు చర్యలు తీసుకోవడం చాలామంచిది.

సింగరేణి బొగ్గుగని కార్మికుల లాభాల బోనస్ కేసు వాయిదా !

హైదరాబాద్, జూన్ 27

సింగరేణి బొగ్గుగని కార్మికులకు 1961 సంవత్సరానికి సంబంధించిన లాభాల బోనస్ కేసు హైదరాబాదు పారిశ్రామిక ట్రిబ్యునల్‌లో నడుస్తున్నది. జూన్ 20 వ తారీఖున కంపెనీవారు ట్రిబ్యునల్‌కు అడికారంలేనిది వాదించారు. కాని ట్రిబ్యునల్ అధ్యక్షులు కంపెనీవారి వాదనను తప్పు అని త్రోసిపుచ్చారు. తిరిగి కేసు జులై నెల 23, 27, 28 తేదీల్లో విచారణ జరుగుతుందని తెలిపి వాయిదా వేశారు.

బల్గేరియాలో ఒంట్రు మట్టితో చికిత్స

బల్గేరియా, సెలయేళ్ళకు, జలపాతాలకు మినరల్ జలాలకు అందమైన సముద్ర తీరప్రాంతములకు మాత్రమే గాక, చికిత్ర కనుపైన ఒంట్రుమట్టికి కూడా పేరు పొందింది. ముఖ్యంగా నల్ల సముద్ర తీరంవెంట కయ్యలలో లభించే ఒంట్రుమట్టి ఎంతో చికిత్సా ప్రభావం కల్గివుంది. ఉష్ణ జల ప్రవాహములకు దగ్గరగా ఖనిజ సమన్వితమైన ఒంట్రులేర బురద లభిస్తుంది. కీళ్లు, పెన్నిడుక, గర్భకోశం మొదలగువాటికి సంబంధించిన జబ్బులకు ఒంట్రు పట్టీ వేయడంద్వారా నయం చేయవచ్చునని చేసిన పరిశోధనలు తెలుపుతున్నాయి.

ఒంట్రుమట్టితో అనూతన చికిత్సా పద్ధతులను అవలంబిస్తున్నారు.

పొమోరివద్దంలో ఒంట్రుమట్టితో చేసే చికిత్సాకేంద్రం ఒకటి నెలకొల్పబడింది కవర్నాపట్టణం దగ్గర తెజలతా ఫిజియోచికిత్సాకేంద్రము, దోరాస్ దగ్గర ఏర్పాటుచేయబడిన బాల్నియోథెరపీ కేంద్రము - అన్నిటికంటే అతిముఖ్యమైనవి. మారికోస్టినోవ్ దగ్గర నూతనంగా నిర్మింపబడిన ఒంట్రు చికిత్స ధార్మికోగల ఒంట్రు, బాల్నియోథెరపీ (కొట్టి స్నానం లాంటి చికిత్స) కేంద్రంచాల ప్రసిద్ధిపొందాయి. వీటిలో ఖనికాలు ఎక్కువగల ప్రసిద్ధి పొందిన ఒంట్రుపట్టీ లభ్యమవుతున్నది.

శలవులను గడుపుకుంటానికి వార్నా పట్టణంలో గల విహార కేంద్రంలో ఒంట్రుమట్టితో చికిత్సా ప్రక్రియలు జరుపుకున్నారు. ఈ పట్టణం దగ్గరలో వున్న చెబుర్‌లో మేలు రకపు ఒంట్రుమట్టి లభ్యమవుతున్నది. బోర్నాస్‌లో మూడు ఒంట్రుమట్టి చికిత్సా కేంద్రం నెలకొల్పబడింది. ఈ పట్టణం దగ్గరనేవున్న ఒకచిన్న సరస్సు నుండి కావలసినంత ఒంట్రుమట్టి లభ్యమవుతున్నది.

జూలైలో కడపజిల్లా యువజన మహాసభ

ఎజమానుడు, జూన్ 27

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఐ. సుబ్బారెడ్డిగారు యిలా ప్రకటిస్తున్నారు :

"జూలై రెండవ వారంలో ప్రొద్దుటూరు పట్టణంలో కడపజిల్లా ప్రథమ యువజన మహాసభను జరపడానికి ఏర్పాటు జరుగుతున్నాయి. జిల్లాలోని వివిధ తాలూకాల్లో యింతలోగా యువజన సంఘ సభ్యత్వం చేర్పించడం, మహాసభకు ప్రతినిధులను, పరిశీలకులను ఎన్నుకొనే కార్యక్రమాలను త్వరితంగా పూర్తి చేయాలని ఆయా తాలూకాల, గ్రామాల యువజన కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వంగా జరుగనున్న యీ మహాసభను పెద్దయెత్తున జరపడంలో కార్యకర్తలు, శ్రేయోభిలాషులు అన్నివిధాల తోడ్పడాలని కోరుతున్నాను.

కాకినాడ మోటారు కార్మికుల విజయం

కాకినాడ, జూన్ 27

కాకినాడ శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు యజమానులు, పల్లా వీరరాజు, రాజరత్నం అను యిద్దరు డ్రైవర్లను నిటీ సరీసునుండి, పార్సులు లారీ సర్వీసులోనికి బదిలీచేశారు. అందువల్ల సిటీసర్వీసులోని నెల జీతంను, 91-00 నుండి లారీసర్వీసు జీతం రు 79-00 లకు తగ్గింది.

ఈ బదిలీలవల్ల కార్మికుల నిజవేతనము తగ్గినదని తూర్పు గోదావరిజిల్లా మోటారు ట్రాన్సుపోర్టు వర్కర్సు యూనియన్ కార్మికుల తరపున లేబరు కమిషనర్ కోర్టుకు వెళ్ళగా కార్మికులది న్యాయమని తీర్పు వచ్చింది. తత్ఫలితంగా కంపెనీ యజమానులు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ వేసినారు. దీనిపై జూన్ 15, 16 తేదీలలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టువారు తీర్పునిస్తూ, కార్మికుల జీతం తగ్గింపు చేయలేదని, కంపెనీ యజమానులు వేసిన రిట్టును డిస్మిస్ చేసినారు. అందువలన డ్రైవర్లకు తగ్గించిన జీతాల బకాయి అంతయూ యిచ్చి యీనాటి నుండి రూ 91 మూలవేతనం యివ్వవలసి యుంటుంది. పైగా వచ్చిన ఇంక్రిమెంట్సును కలపవలసి యున్నది.

మజూరీ పెంచాలని విజయనగరం అల్యూమినియం కార్మికుల కోర్కె

విజయనగరం, జూన్ 27

విజయనగరం అల్యూమినియం కార్మికుల సర్వసభ్య సమావేశం 19 వ తేదీ రాత్రి అఫీసులో జరిగింది. జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నందువలన. రూపాయికి 25 పైసలు అదనంగా పెంచాలని. అందరు యజమానులను కోరుతూ తీర్మానం చేశారు.

ఈ తీర్మానం ఆమోదించి అందరు యజమానులను నోటీసులు పంపుమని వారితో సంప్రతించుటకు కార్యవర్గమునకు అధికారమిస్తూ తీర్మానించడమైనది.

అంతకుముందు నూతన కార్యవర్గము యీ దిగువ వారిని ఎన్నుకోవడమైనది.

శ్రీ డి. మృత్యుంజయరావు (అధ్యక్షులు) శ్రీ దుక్క పోలయ్య (ఉపాధ్యక్షులు). శ్రీ మొకర అప్పారావు (కార్యదర్శి). శ్రీ దువ్వ సుబ్రహ్మణ్యం (సం. కార్యదర్శి). శ్రీ కోయ్యాన సూర్యనారాయణ (కోశాధికారి). మరి 8 మంది సభ్యులు. (ఎ వి.)

అదిలాబాద్ మోటారు డ్రైవర్ల సమ్మె ఈ 25 న విరమింప బడింది.

తెలుగు కార్మికుల, ఉద్యోగుల పట్ల రాజమండ్రి పేపరు మిల్లు యజమాని శ్రీ సోమాని విద్వేషం

పనిని బట్టి కాకుండా, ప్రాంతీయతను బట్టి జీతభత్యాలలో విశేష తారతమ్యం - అసులు

యజమాని వైఖరికి నిరసనగా ఆమరణ నిరశన దీక్షకు యూనియన్ నిర్ణయం

[విశాలాంధ్ర విలేకరి]

రాజమండ్రి, జూన్ 22

రాజమండ్రిలోని ఆంధ్రప్రదేశ్ పేపరుమిల్లు యజమాని శ్రీ సోమాని కార్మికులలోనూ, ఉద్యోగులలోనూ తెలుగు, మరాఠీ విభేదాలను పాటించి, తెలుగువారి తక్కువ జీతాలను పెంచటానికి మొండిగా నిరాకరించారు. ఈ విధంగా ఆయన అనుసరిస్తున్న ప్రాంతీయ విద్వేష వైఖరిపట్ల - మిల్లులో మూడవవంతు వాటా దారుడుగానున్న - ఆంధ్ర ప్రభుత్వమూ, దాని తరపున వున్న ఆడ్మినిస్ట్రేటర్‌కూడ కిమన్నాస్తిగా వుంటున్నారు. ఈ రకమైన పరిస్థితులను నిరసనగా కార్మికులు కొన్ని రోజులుగా ప్రదర్శనలు జరుపుతున్నారు. ఆమరణాంత నిరాహారదీక్షకు మిల్లు వర్కర్సు యూనియన్ నిర్ణయం తీసుకొనింది.

"ఏకైవచ్చి పేపరు మారింది" అన్న సామెతగా రాజమండ్రి ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్లు యజమాని వాటాదారు కోటీశ్వరుడు శ్రీ సోమాని పరిస్థితిమారింది. ప్రభుత్వరంగంలోని పేపరుమిల్లును స్వాధీనం యాజమాన్యానికి దఖలుపరచి, తమకు గంగిలోముంచిన స్వార్థపరులు, ఆంధ్రా పేపరుమిల్లులోపనిచేసే వందలా

రేడియో

గురువారం — జూన్ 30
శక 1888 ★ ఆషాఢ 8

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, భక్తి రయం, ప్రసారవిశేషాలు; 6-10 భక్తిరంజని; 6-40 ఆం. వా: 6-45 సూక్తి ముక్తావళి; 6-50 వార్త గోష్ఠి; 7-00 తె. వా; 7-15 వేణువు; 7-45 సంగీత శకలం; 8-00 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 వి. బి. కనకదుర్గ; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 వేణువు; 1-30 ఆం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 గ్రామలక్ష్మి; 6-00 ఆం. వా; 6-05 వాద్యబృందం; 6-15 ప్రాం. వా; 6-25 ప్రస్తుతాంశం; 6-30 పంటసీమలు; 7-00 తె. వా; 7-15 దీక్ష; 7-25 ముఖ్య ప్రకటనలు; 7-30 చతురంగం; 7-45 యూనియన్; 8-30 రేడియో న్యూస్‌రీల్; 8-40 చిత్రతరంగిణి; 8-5 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-30 కిన్నెరసాని డామ్ - రాత్యుమెంటరీ; 10-00 వీణ; 10-30 ఆం. వా; 10-35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6-10 భక్తిరంజని; 6-40 ఆం. వా: 6-45 సూక్తిముక్తావళి; 6-50 వార్తగోష్ఠి; 7-00 తె. వా; 7-15 విజయవాడవలె; 7-45 సుగం సంగీత్; 8-00 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 విజయవాడ వలె; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 శ్రీలకు (ఉర్దూ); 1-30 ఆం. వా; 1-40 1-40 చిత్రపట్‌సే; 1-50 తె. వా; 2-00 వాతావరణ సూచన; 2-10 ఉ. వా; 2-20 నిస్సార్ హుస్సేన్‌ఖాన్ 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 విజయవాడవలె; 5-50 విజయవాడవలె; 6-00 ఆం. వా; 6-05 ప్రాం. వా- ఉర్దూ: (హైద్రాబాద్, కడపలు మాత్రమే) 6-15 ప్రాం. వా; 6-25 ప్రస్తుతాంశం; 6-30 వ్యావసాయిక విషయాలు; 7-00 తె. వా; 7-15 దీక్ష; 7-25 ముఖ్య ప్రకటనలు; 7-30 చతురంగం; 7-45 విజయవాడవలె; 8-30 రేడియో న్యూస్‌రీల్; 8-40 లలిత సంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 ఉ. వా; 9-30 కిన్నెరసాని డామ్-రూపకం; 10-00 లలిత సంగీతం; 10-30 ఆం. వా; 10-35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై.)

సాయంత్రం 5-30 నుండి రా॥ 10-35 వరకు శనివారములు మాత్రము
(సా॥ 5-30 నుండి రాత్రి 11-05 వరకు)

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6-0 హై. ఎ. వలె; 7-45 సమాప్తి; 49-02 మీ (6120 కిలోసై)

8-00 హై. ఎ. వలె; 9-00 సమాప్తి.

42.02 మీ. (7140 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె. 1-00 తె. రాజలక్ష్మి; 1-30 హైదరాబాద్ ఎ-వలె; 2-10 గానసుధ: ఎమ్. బాలమురళీ కృష్ణ; 2-30 హై. ఎ. వలె; 2-30 ప్రసార సమాప్తి;

60.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. వలె; 7-00 తె. వా; 7-15 హై. ఎ. వలె; 8-15 అంగ్లం; 9-30 హై. ఎ. వలె; 10-00 తె. రాజలక్ష్మి; 10-20 హై. ఎ. వలె; 10-35 వాతావరణ సూచన- జన గణ మన- ప్రసార సమాప్తి;

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6-00 వందేమాతరం, మంగళ గానం; 7-00 తె.వా;(193.5మీటర్లపైగూడా;) 7-15 సంగీతమంజరి; 7-30 సు. ఎ. వలె; 8-00 ఆం. వా; 8-15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నము: 11-55 ప్రాంతీయ తెలుగువెలుగు; 1-00 పాశ్చాత్య సంగీతం; 1-30 ఆం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా. 2-00 మహిళామండలి - శ్రీల కార్యక్రమం; 2-30 ప్రసార సమాప్తి.

(3-30నుండి3-40వరకు 60.98 మీ.పైగూడా)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 ఆం. వా; 6-05 ప్రాంతీయతెలుగువెలుగు; (193.5 మీటర్లపైగూడా) 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు; 6-40 సుమిత్రాభక్తుల 7-00 తె. వా; 7-15 వాద్య సంగీతం; 7-30 గీతమాలిక; 8-15 అంజలి; 8-30 రేడియో న్యూస్‌రీల్; 8-45 విరాగి సంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 అంగ్లం; 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం; 10-30 ఆం. వా; 10-35 వాతావరణసూచన - జన గణ మన - సమాప్తి.

ఆంధ్రప్రదేశ్ కోళ్ళ పెంపకందారుల అసోసియేషన్ జనరల్‌బాడి మీటింగు జూన్ 19 న విజయవాడ కమ్మ హాస్టలులో జరిగింది. శ్రీ బొమ్మి ఎంకటేశ్వరరెడ్డిగారు అధ్యక్షులుగా కార్యవర్గం నిన్నటికి ఎంపి.

తప్పుడు ఆరోపణలపై పోలీసు చర్య

తీసుకోరాదని ఖమ్మం పోలీసు సూపరింటెండెంటుకు మెమొరాండం

ఖమ్మం, జూన్ 27

ప్రభుత్వం కార్మిక చట్టంలో తమకు కలుగచేసిన సౌకర్యాలను అమలుజరపమనందిగా ఖమ్మం హోటల్ యజమానులను హోటల్ కార్మికులు అడిగినప్పుడల్లా, యజమానులు వాటిని ఎగవేయడానికి వీలైన ఎత్తుగడలు వేస్తున్నారనీ, ఆ విధంగా వారు పరింత లాభాలు ఆర్జిస్తున్నారనీ తెలియజేస్తూ జూన్26 న ఖమ్మం పోలీసు సూపరింటెండెంటుకు స్థానిక హోటల్ వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ నిమ్మలూలు కనకరాజు ఒక మెమొరాండం అందజేశారు.

ఇంకా క్రింది విధంగా తెలియజేశారు:

లేబరు ఆక్టు నిబంధనలకు వ్యతిరేకంగా ఎంతోకాలంనుండి పని చేస్తున్న పనివారిని విచక్షణా రహితంగా ఉద్యోగాలనుండి తొలగిస్తున్నారు. ఇటీవల యూనియన్ దారాల లేబరు ఆఫీసర్ల వృద్ధికి పై విషయాలను తీసుకువెళ్లగా, హోటలు వర్కర్సును కొంత న్యాయం లభించింది.

కొన్ని పరిస్థితుల్లో హోటల్ యజమానులు తమలక్ష్యాన్ని సాధించడంలో విఫలమై నష్టము అసలు విషయాన్ని మరుగుపరచి, తప్పుడు సమాచారం అందజేసి, పోలీసుల సహాయం కోరుతున్నారు. హోటల్ కార్మికులు దొంగతనం చేశారనీ, బాంబులు తయారు చేస్తున్నారనీ పోలీసులకు హోటలు యజమానులు తప్పుడు రిపోర్టులు యిస్తున్నారు. దానితో పోలీసులు హోటలు కార్మికులను కష్టడీలోకి తీసుకొని, నిజం తెలుసుకున్న తర్వాత, వారిని విడిచిపెట్టడం జరుగుతోంది.

ఉదాహరణకు యీ నెల 22 న ఉడిపి కృష్ణభవన్ హోటలు యజమాని తన హోటల్లో నాలుగు సంవత్సరాలుగా పని చేస్తున్నవరుకు మాష్టరు శ్రీ పి.వి.గంగాధర్ పైన దొంగలు తయారు చేస్తున్నట్లు పోలీసులకు తెలియజేశారు. పరితంగా పోలీసులు అతణ్ణి కస్టడీలోకి తీసుకున్నారు. విచారణలో హోటలు యజమాని రిపోర్టు అబద్ధమని తేలడంతో గంగాధర్‌ని వదలిపెట్టారు.

ఖమ్మం హోటల్ యజమానులు. కార్మికులకు చట్టంప్రకారం యివ్వవలసినహక్కులను ఎగవేయుటకు మాత్రమే. కార్మికులపై పై విధమైన ఆరోపణలు చేస్తున్నారు. వారు కార్మికులవద్దపైవిషయాలుచెబుతూనేవున్నారు

హోటలు యజమానులు చేస్తున్న తప్పుడు ఆరోపణలకు విలువ ఇవ్వవద్దనీ. వారి ఆరోపణలపై ఆధారపడి హోటల్ కార్మికులపై చర్యలు తీసుకోవద్దనీ మెమొరాండంలో కోరారు.

హోటల్ కార్మికులు ఏదైన నేరంచేస్తే వ్రాత మూలకంగా వారిపై రిపోర్టుచేసి నేరాన్ని రుజువు చేసినపుడే పోలీసులు వర్యతీసుకోవచ్చుననీ అటువంటివి లేని పక్షము కార్మికులపై ఎటి చర్యతీసుకోరాదని కోరారు.

హోటలు కార్మికుడు బాంబులు చేస్తున్నట్లు యజమాని ఆరోపణ

పనినుండి తొలగిలచడానికి

ఖమ్మంలోని ఉడిపి శ్రీకృష్ణ భవన్ హోటల్‌లో నాలుగు సంవత్సరాలుగా పని చేయుచున్న నరుకుమాష్టరు శ్రీ గంగాధర్ నాయర్‌పై బాంబులు తయారు చేస్తున్నట్లు నేరం ఆరోపించిఆ హోటలు యజమాని ఆ కార్మికుని పోలీసులకు అప్పచెప్పారు.

పోలీసు విచారణలో ఆ ఆరోపణ అబద్ధపని రుజువైన తర్వాత ఆ కార్మికుని వదలి పెట్టారు.

హోటలు యజమానివద్దకు ఆ కార్మికుడు తిరిగి వెళ్ళి పనిలో పెట్టుకోమని కోరగా, అందుకు నిరాకరించారు.

లేబరుయాక్టు ప్రకారం యివ్వవలసిన డబ్బులూడా యివ్వడానికి ఆ హోటలు యజమాని నిరాకరిస్తున్నాడనీ. వెంటనే తనకు రావలసిన డబ్బు యివ్వడం వలనించిగా కోరుతూ ఆ కార్మికుడు ఖమ్మం లేబరు ఇన్‌స్పెక్టరుకు తెలియ జేశాడు.

లాకప్‌లో పోలీసుల దౌర్జన్యం

మహబూబ్‌నగర్, జూన్ 26

స్థానిక పోలీసులు జూన్ 9వ తేదీన ఒక హాస్పిటల్‌నక్కు చేసిన రిపోర్టుకు ఆధారం చేసుకొని, స్థానిక వర్తకుడు శ్రీ యస్.బాబూఖాన్‌ను అరెస్టుచేసి, 4వ తేదీ 11 గంటలకు పోలీస్‌స్టేషన్‌లోని గోదాములు తీయుమని వెళ్ళి హెడ్‌కానిస్టేబుల్, మరికొంత మంది పోలీసుల సమక్షంలో సబ్‌ఇన్స్పెక్టరు అనేక ప్రశ్నలు చేసినట్లు అయన తెలియజేశారు.

తనపైన మోపిన ఆరోపణలను వ్యతిరేకించడంతో తనను విపరీతంగా కొట్టి హింసించినట్లు, అప్పుడు కూడా తనపైచేసిన ఆరోపణలుసరిగా పనిచెప్పనట్లుతెలియజేశారు.

దానితో అక్కడి బందుగులు పోలీసులు, సబ్‌ఇన్స్పెక్టరు తిరిగి తనను తీవ్రంగా హింసించినట్లు, కొంతసేపు నేలమీద పడుకోబెట్టి తనను కొట్టి హింసించినట్లు తెలియజేశారు. ఆ సమయంలో తనకు దాహంవేసి మంచినీళ్ళు అడిగిన యిప్పుడే, ఇంతలో తన సోదరుడు అక్కడికి వచ్చుటవల్ల, తనకు మంచినీళ్ళు ఇచ్చినట్లు తెలియజేశారు. తనపై సాక్ష్యం లేనందున, జూన్ 6 వ తేదీన కోర్టువారు తనను విడుదల చేసినట్లు. వెంటనే అయన స్థానికదాక్టరు వద్దకు వెళ్ళి తనకు తగిలిన గాయాలు చూపి సర్టిఫికెట్లు తీసుకున్నారు. వెంటనే డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుకు రిపోర్టు చేశారు.

వ్యవసాయశాఖ అధికార్ల వేతనాలు

హెచ్చించాలని కోరుతూ కార్యవర్గ మెమొరాండం

హైద్రాబాద్, జూన్ 27

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ పట్టుభద్రుల సంఘ కార్యవర్గ సమావేశం యీ నెల 19 న హైద్రాబాదులో జరిగింది. వివిధ నిర్మాణ సమస్యలపైన చర్చించారు. వేతన సంఘం వద్దకు రాయబారం వెళ్ళాలని కూడా నిర్ణయించారు. విపరంగా చర్చించినమీదట యీ క్రింది తీర్మానాలను ఆమోదించారు.

ఇంతవరకు ఆంధ్రప్రదేశ్‌లో అపీసర్లుగా వున్న వ్యవసాయ పట్టుభద్రులు 1600 మంది ఉండగా, సంఘ సభ్యత్వం చాలా కొద్దిగానే వుందనీ. ముఖ్యంగా రాష్ట్రంలోని జిల్లా అధికారులు, వారి పర్సనల్ అసిస్టెంట్లు కూడా 1966 జూలై 15 నాటికి వ్యవసాయ పట్టభద్రులందర్నీ సంఘంలో సభ్యులుగా చేర్చడానికి వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలనీ విజ్ఞప్తి చేసింది.

అధికారులుగా వున్నవ్యవసాయ పట్టభద్రులు ఆహారోత్పత్తి అధికం జేయవలసిన పరిస్థితి దృష్ట్యాలకు, వారి బాధ్యతలను విధులను దృష్టిలో పెంచుకొని, న్యాయమైన, హేతుబద్ధమైన వేతనాల స్కేళ్ళను నిర్ణయించవలసిందిగా కోరుతూ వేతన సంఘానికి ఒకమెమొరాండం సమర్పించారు.

అగ్రికల్చరల్ అసిస్టెంట్లకు స్కేళ్ళు: 325-20-525-25-600. జిల్లా వ్యవసాయ అధికార్లకు: 500-40-900. వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్లు 1500-75-1800, వ్యవసాయశాఖ డైరెక్టరు: 2000-100-2500.

వేతన సంఘంలో సమగ్రమైన చర్చలు జరపడానికి యీ సౌలభ్యమన వేతనసంఘాన్ని కలుసుకోడానికి నిర్ణయించవలెనని.

సంఘ కార్యదర్శి శ్రీ దండ్రరాపు స్థానంలో శ్రీ ఎ. అప్పారావు కార్యదర్శిగా పనిచెయ్యాలని కార్యవర్గం ఏకగ్రీవంగా నిర్ణయించింది.

నర్సాపురంలో అనారోగ్య వాతావరణం

నర్సాపురం, జూన్ 27

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం మున్సిపాల్టీకి మురికి పండీలుపోడే ఒకే ఒక బండి, ఒకే ఒక టైడ్‌సాయిల్ ఎత్తక ఉండిమాత్రం వున్నాయి. ఈ మునిసిపాలిటీ ఏరియాలో పాలకొల్లుకన్న చాలా ఎక్కువ. 45 వేల జనాభా కలిగివున్న ఈ పట్టణంలో సకాలంలో మురికినీరు, నైట్‌సాయిల్ ఎత్తక పోవటంవలన వాతావరణం, వీధులుదుర్వాసనతో వుంటున్నాయి.

1962లో పై యిబ్బంది గమనించి కనీసం రెండు బళ్ళు ఆదనంగా ఏర్పాటు చేయాలని మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసినప్పటికీ అవి ఇంతవరకు చేయలేదు.

1956 లో ఈ పట్టణం మున్సిపాలిటీ అయింది. 1965 లో 2వ గ్రేడ్‌గా ప్రమోట్ అయింది. దీనివల్ల కొన్నిపనుల ఉద్యోగుల జీతభత్యములు,రాన్సిలర్ల యొక్క మీటింగు అలవెన్సులు పెరగాయితప్ప, పట్టణ పారిశుద్ధ్యం మాత్రం ఏమీ అభివృద్ధికాలేదు.

పట్టాలాలం ప్రారంభంతో ఆదాయాదాయ అక్కడక్కడ కొన్ని వీధులలో నైట్‌సాల్టాలు త్రవ్వితే, అవి ఒక దుక్కి వర్షంపురినేటప్పటికి పూడిపోతున్నాయి.

ముఖ్యమైన వీధులలోనైన నిమ్మెంటు లైట్‌డ్రైన్స్‌కట్టిస్తేగాని పరిస్థితి కొంతమెరుగు పడేవుంటేది.

రైల్వేస్టేషన్ దారిప్రక్కన పట్టణంలో వున్న కాఫీహోటళ్ళు మురికినీరు, బజారులోనే కంపోస్టు వేస్తుండడంవలన రైల్వే ప్రయాణీకులకేకాక, కొప్పర్రు, పుప్పరి, మొదలైన గ్రామాలకు పోయేవారి ప్రజలకి కూడా ఎంతో ఇబ్బందిగా వుంటున్నది.

ఈ మొత్తం కారణాలన్ సమస్యల్ని సరిజేయకపోతే అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం వున్నదని ప్రజలు ఆందోళన జెందుతున్నారు. (వి. వి.)

అమెరికా జెట్ విమానం ధ్వంసం

హాంకాంగ్, జూన్ 27

నేడు ఉత్తర వియత్నాములోని ఇంఫై అనే రాష్ట్రంలో ఒక అమెరికన్ జెట్ విమానాన్ని కూల్చివేసినట్లు ఉత్తర వియత్నామ్ వార్తాసంస్థ ప్రకటించింది. దీనితో ఇంతవరకు ఉత్తర వియత్నాం స్వాధీనపరచుకొనబడిన అమెరికన్ విమానాల సంఖ్య 1,137.

ఆసియా-ఆఫ్రికాల సహకారావశ్యకత

ప్రధాని ఇందిర సందేశం

కలకత్తా, జూన్ 26

ఆసియా, ఆఫ్రికాలు తమ ప్రయోజనాల కొరకైన సన్నిహితం కావడం అవసరమనీ, అటువంటి సహకారానికి ఒకరి నొకరు అర్థం చేసుకోవడం ముఖ్యమనీ శ్రీమతి ఇందిరా గాంధీ నేడు ఆసియా-ఆఫ్రికాసంబంధాల ఇన్‌స్టిట్యూట్‌కు సందేశం పంపారు.

ఆఫ్రికాసమస్యలమీద ఇన్‌స్టిట్యూట్ కొద్ది రోజులలో నిర్వహించనున్న సెమినారుకు పంపిన ఈ సందేశంలో ఆమె తమ సంతోషాన్ని తెలిపారు. ఈఏడాది కలకత్తాలో జరిగే "ఆఫ్రికా వారోత్సవాలు" జరుపుకున్నందుకు హర్షం ప్రకటించి "ఈ ఉత్సవాలు సవలంకావాలి. వాటివలన పూర్తిప్రయోజనం కలిగేటట్లుగా తగిన ప్రాథమిక చర్యలు తీసుకోవాలి" అన్నారు.

"ఆసియా, ఆఫ్రికాలు మేల్కొని పుండడమే కాదు, చరిత్రలో అవి ఎదుగుదల తీస్తున్నాయి. 'ఈ ఖండాలలో సంఘటనిర్మాణానికీ, సంయుక్త అభివృద్ధికీ సంబంధించిన అభిప్రాయాలూ, ప్రమత్తం, సంక్షేమం గురించిన భావాలూ పరిక్షతలోసపుపుచ్చుకున్నాయి. తమ సమస్యలకు పరిష్కారం చూపమని ఆసియా ఆఫ్రికాలు ప్రపంచాన్ని సవాలు చేస్తున్నాయి. తమ స్వోపయోగం కోసమైనా అవి సన్నిహితం కావాలి. ఆ సహకారం కావాలంటే ముందు పరస్పరం పరిజ్ఞానాన్ని సానుభూతితో మనః పూర్వకంగా సంపాదించాలి."

ఎరువుల సరఫరాకు కొత్త పద్ధతి ప్రవేశపెట్టాలి

రాష్ట్ర ఆహారమంత్రి సూచన

హైద్రాబాద్, జూన్ 26

ఎరువుల సరఫరాకు కొత్త పద్ధతి ప్రవేశపెట్టాలని రాష్ట్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. సుబ్బారెడ్డి సూచించారు.

రైతులకు గల పొలాన్నిబట్టి ఏ మేరకు ఎరువులు యివ్వాలో ఈరాష్ట్రంపై నిర్దిష్టంగా పంచాలన్నారు. ఆ విధంగా సహకార సంస్థలద్వారా ఈ ఎరువుల సరఫరా జరిగింపబడ్డునని ఆయన చెప్పారు.

ఈ పద్ధతిని అమలుజరిపితే బ్లాక్‌మార్కెట్లు మున్నగు అవకతవక పద్ధతులకు స్వస్తి చెప్పవచ్చునన్నారు.

త్వరలోనే ఎరువుల ధరలను నిర్ణయించడానికి ప్రభుత్వం చర్యలు గైకొనగలదన్నారు.

ఇక్కడికి 60 మైళ్ళ దూరంలో షోర్ నగర్‌లోని షోలాపూర్ వ్యవసాయ క్షేత్రంలో హైబ్రిడ్ జొన్న మూర్పిడికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ సుబ్బారెడ్డి పై విధంగా చెప్పారు.

ప్రపంచం అంతట్లోకి పెద్దదైన జిప్సం గుహ

సోవియట్ దేశపు తెర్నోపోల్ మండలంలోని నీస్తక నదీతీరంలో వున్న జిప్సం గుహలు ఇటీవలవరకూ వింత విషయాలుగా వుండుండేవి. కొన్ని అనలు కనుగొనలే ఇతలేదు.

కాని విజ్ఞానశాస్త్రవేత్తల కృషి ఫలితంగా వీటికి సంబంధించిన రహస్యాలు బయటపడుతూ వాస్తవ విషయాలు వ్యక్తపడు తున్నాయి.

అన్నట్లే 27 గుహలు కనుగొనబడి తెర్నోపోల్ మండలంలో నంతోధింపబడుతున్నాయి. వాటిలో ముఖ్యమైనవి కిస్తాల్యూ, గొలుబ్నోయాజ్నోర ప్లాంతీవైనదానా గుహలు. ఇవి ప్రపంచంలోని పెద్ద గుహలలోకి చేరుతవి.

ఇదివరకు జర్మనీలోని 6 కిలోమీటర్ల పొడవు ఉన్నగుహ ప్రపంచం అంతట్లోకి పెద్దదిగా పరిగణింపబడుతుండేది. తెర్నోపోల్ మండలంలో కనుగొనబడిన క్రిస్తాలాన్ గుహ పొడవు 18 కిలోమీటర్లు 785 మీటర్లు. కాని 1965 లో కనుగొనబడిన గొలుబ్నోయ జిజేనాగుహ పొడవు 26 కిలోమీటర్లు 369 మీటర్లు. ఈ గుహలో చిక్కని నీలిరంగు సరస్సు లున్నాయి. (టాస్)

ఉ. వియత్నామ్ సూనె గిడ్డంగులపై దాడి

సైగాన్, జూన్ 27

నిన్నటి రోజున ఉత్తర వియత్నామ్‌లోని సూనె గిడ్డంగులమీద అమెరికను జెట్ విమానాలు బాంబులువేశాయి. ఫలితంగా 3 చేలు అంగుల ఎత్తు పంటలు లేచాయి. మంటలూ, పొగలూ 150 మైళ్ళ దూరం వరకూ కనిపించాయని అమెరికను సైనికాధికారి ఒకరు చెప్పారు.

సముద్ర తీరానవున్న విన్‌నగరానికి వాయవ్యంగా 35 మైళ్ళలో ఒక గుట్టమీద వుంది ఈ గిడ్డంగి.

ఉత్తర వియత్నామ్‌లో పరిశ్రమలమీదా, సూనె గిడ్డంగులమీదా అమెరికన్ విమానాలు దాడిచేయగలవని సైగాన్‌లో వుహాగ్నాయి. అటువంటినిర్ణయం ఏపీచెయ్యలేదని అక్కింగ్ విదేశాంగమంత్రి జాన్‌కిల్ ప్రకటన చేశారు.

రెండోవేపున హనోయ్ - హైఫాంగ్ ప్రాంతంనుండి తమ సూనె గిడ్డంగులను మార్చడానికి ఉత్తర వియత్నాం ప్రారంభించినట్లు వార్తలు వస్తున్నాయి.

ఈదరలో ఈదాడిజరిగింది.

హైద్రాబాద్‌లోని ప్రముఖ సాంస్కృతిక సంస్థ సుఖేలాని కేతన్ ఉపాధ్యక్షులైన శ్రీ ఎస్. ప్రకాశరావుగారు ఇన్ కంటాక్సు ఆఫీసరుగా అనంతపురానికి బదిలీ అయిన సందర్భంగా ఆ సంస్థవారు నిన్న సాయంకాలం వీడ్కోలు సభజరిపారు. సభకు సంస్థ వ్యవస్థాపకులైన శ్రీ బోయి భీమన్నగారు అధ్యక్షత వహించారు.

కారు డ్రైవింగ్‌లో శిక్షణకు వినూత్న పథకం

ఆరున్నొక్క పాఠాల్తో అసక్తవక్షుడైన డ్రైవర్ కావాల్సుంటే ఏడికోకి వెళ్ళాల్సిన ప్రమేయంలేదు, ప్రమాదాలు జరుగుతాయని భయపడాల్సిన అవసరంలేదు బండ్‌హోమన్ (హాలెండ్‌లో) విజయవంతమైన ప్రయోగం ఇది. అదే డ్రైవింగ్‌లో శిక్షణపొందే వారికోసం ఓ ధారి పరిక్రమ సహకారంతో దబ్బయిన ఇంజనీర్ ఒకాయన ప్రత్యేకంగా రూపొందించిన శిక్షణ పథకం.

ఈ పథకాన్నసుసరించి శిక్షణ పొందేవారు నగరాల్లో, పట్టణాల్లో, గ్రామ సీమల్లో కారు నడిపేటప్పుడు ఎదుర్కొనే అన్ని సమస్యలను, రోడ్డు నియమ నిబంధనలను ఝుల్లంగా అర్థం చేసుకొని, శిక్షణ పూర్తవగానే ఛాంపియన్ డ్రైవర్‌లాగా నిస్సందేహంగా రద్దీగా వుండే వీధుల్లోగూడా కారు నడపవచ్చు.

ఇది ఎలా సాధ్యం? టెలివిజన్, సమీప నగరం, కదలలేని పెద్ద మోటారువాహనం ఈ మూడింటి సహకారంతో వీరు పాఠాల్లో అరితేరిన కారు డ్రైవర్లు చేయటం సాధ్యమే.

శిక్షణాలయంలో సమానాసనగరం 1/25 స్కేల్లో నిర్మింపబడింది. ప్రక్కనున్నగదుల్లో ప్రత్యేకమైన కంట్రోల్సుతో మార్కులూనికి అనుపుగా ఇరువైపుల వీధులు, మెట్లపాటి వీధులు, ట్రాఫిక్ సంకేతాలు, అన్ని శిక్షణ కనుపుగా ఏర్పరచడం జరిగింది. శిక్షణ పొందేవారు చేయవలసిందల్లా, పద్మవ్యూహపద్ధతిలో నిలిచి ఉండే కారులో కూర్చుని శిక్షణపొందటమే. ఈ శిక్షణకోసం ప్రత్యేకించబడిన కారుకు హామూలు కారులోఅన్ని కంట్రోల్స్ ఉంటాయిగాని చక్రాలు లేవు, యాక్సిల్ లేదు, ఇంజను గూడా లేదు. ఇంజన్ స్థానంలో అయిల్ పంపుతో జత పరచబడిన ఎలక్ట్రిక్ మోటారు అమర్చబడి వుంది. సెకనుకు ఈ మోటారు తిరిగే చుట్టల సంఖ్య, యాక్సిలేటర్‌ను నొక్కటం పై ఆధారపడి వుంటుంది. డ్రైవింగ్ సీటులో కూర్చుని కంట్రోల్స్ అన్నిటినీ హామూలు కారు లాగే ఉపయోగించవచ్చు. స్టార్టు చేయటం, గేరులు మార్చటం, స్టీరింగు త్రిప్పటం అన్నీ హామూలు కారు పద్ధతే.

అయితే స్టీరింగ్ త్రిప్పటంలోనూ, గేరు మార్చటంలోనూ, శిక్షణ పొందేవారికి కారు నిజంగా నడుస్తున్నట్లే భ్రాంతి కల్గుతుంది. దానికి తగ్గట్లు యాక్సిలేటర్‌పై కంట్రోలు నడుపరించి వేగంలో మార్పులు. స్టీరింగ్ నడుపరించి కారు మలుపులు తిరగటం జరుగుతున్నట్లు విద్యుత్ సాధనాల ద్వారా వారిలో భావన కల్పించబడుతుంది.

శిక్షణ పొందేవారికి సింథ్ స్క్రీన్‌నుండి కన్పించే దృశ్యంకూడా, తాముమింగాం నగర వీధుల్లో, డ్రైవ్ చేస్తున్నట్లనిపిస్తుంది. సింథ్ స్క్రీన్‌కు అవలవున్న తెరపై టెలివిజన్ ప్రసారంద్వారా ప్రదర్శింపబడే దృశ్యం వారి కాభావన కల్గింపకుండి. ఈ భావన వాస్తవికతను సాధించడానికిగాను, వారు ధరించే ప్రత్యేకమైన శిరస్త్రాణాలకు దృశ్యాన్ని ప్రసారం చేసే ప్రొజెక్టర్లు అమర్చుతారు. అంటే తనకు గల్గే భావన ననుసరించి స్టీరింగ్‌తోబాటు తల అటు ఇటు త్రిప్పినప్పుడు, దృష్టికి ఎదురుగాకన్పించే దృశ్యాన్ని ఈ విధంగా సమన్వయం కల్గించటం జరగుతుంది. కంట్రోల్స్ విషయంలోఒకమీటరుదురుపరో మీటను నొక్కటంలాంటి పొరపాటు లేమైన జరిగితే, కారులో అమర్చబడిన విద్యుత్ సాధనం శబ్దం చేయడం ద్వారా పొరపాటును సూచిస్తూ కారు ఆగిపోయిన భావన కల్గిస్తుంది.

మొదటి పాఠానికి టెలివిజన్‌తో నిమిత్తం లేదు, కంట్రోల్సును ఏ విధంగా ఉపయోగించాలో వివరించటం జరుగుతుంది. తర్వాత గేరులు మార్చుకోటంలోనూ, స్టీరింగు కంట్రోల్‌లోనూ శిక్షణ ఇవ్వటానికి ఒక వీధి దృశ్యం ప్రదర్శింపబడుతుంది. అనంతరం దృశ్యంలో మరికొన్ని వీధులు, నగరంలోని రద్దీ ప్రాంతాలు, ట్రాఫిక్ సంకేతాలు, శిక్షణ పొందుతున్నవారికి అర్థంచిందటానికి వ్యవధి ఇవ్వకుండా ప్రదర్శింపబడుతాయి. దీనివల్ల వారు సమయానుసారంగా కంట్రోల్సును నిర్వహించటానికి అవకాశం కల్గుతుంది. తమ శిక్షణ సమయంలోనే నష్టం, నష్ట పరిహారాల్తో నిమిత్తంలేని ప్రమాదాల్ని గూడా సృష్టించడం జరుగుతుంది. బండ్‌హోలెన్ శిక్షణ విధానంలో 700 గంటలకాలం జరిపిన వివిధ ప్రయోగాలు ఏడేడేడు పాఠాల్తో ఏడుగురులలో అరితేరినడ్రైవర్లుగా తయారు చేయవచ్చని ఋజువు చేశాయి.

అందుకే ఈ విధానం ద్వారా దబ్బ రక్షణ కాలకు డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది. ఇదే విధానం ఇతరత్రా గూడా ప్రవేశపెట్టడానికి కృషిజరుగుతున్నది. (దేనిష్ సమాచారం)

కుటుంబ సభ్యుల సంఖ్యను బట్టి బియ్యం సప్లయి

విజయనగరం సబ్ కలెక్టరుకు ప్రజాసంఘాల డిమాండ్

విజయవాడ, జూన్ 25

విజయనగరంలోని ఎ. ఐ. టి. యు. సి. అనుబంధ సంఘములు, తాలూకా కమ్యూనిస్టుపార్టీల తరఫున జూన్ 20 న విజయనగరం సబ్‌కలెక్టరుకు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ డి. వృత్యుంజయరావు, విస్కిట్, డిస్పర్‌మెంటు వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ మొకర అప్పారావు, అడుణా జూట్ మిల్లు వర్కర్సు యూనియన్ కోశాధికారి శ్రీ డి. వి. సత్యనారాయణగార్లు ఒక మెమొరాండం అందజేశారు.

ఈ మెమొరాండంలో ప్రస్తుతం స్థానిక సివిల్ సప్లయి తహసీల్దారు వర్యులను, కార్డుల పంపకంలో జరిగే అక్రమాలను వివరిస్తూ ఈ దిగువ అంశములను 26 వ తేదీలోగా పరిష్కరించని యెడల ఆ తరువాత సత్యాగ్రహంగాని, నిరసనవ్రతంగాని చేయవలసి వస్తుందని వివరించడం జరిగింది.

1. నగరంలోని అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘములతోను ఆహార కమిటీని ఏర్పాటు చేయాలి.

2. ఆ కమిటీ యాజమాన్యాన నగరంలో బియ్యం కార్డులు సంపకం జరగాలి.

3. ప్రతి వార్డులోను డిపోలుతెరచి పౌర సరఫరాలు బియ్యం సరఫరా జరగాలి.

4. ప్రస్తుతమిస్తున్న 5 కిలోల బియ్యం వారానికి చాలనందువలన కుటుంబ సభ్యులనుబట్టి బియ్యం సరఫరా జరగాలి.

5. సివిల్‌సప్లయి తహశీల్దారు అక్రమ పద్ధతులను అరికట్టాలి. అయనను వెంటనే దిగి చేయాలి.

దీనికి సబ్‌కలెక్టరు జవాబిస్తూ ఈవిషయం పైన వెంటనే తగువర్యలు తీసుకుంటామన్నారు. (వి. వి.)

గుంటూరు జిల్లా చేనేత సొసైటీలకు రిబేట్ బకాయి

తక్షణం చెల్లించే ఏర్పాటుకై శ్రీ అక్కల కోటయ్య విజ్ఞప్తి

చీరాల, జూన్ 25

రిబేట్‌బకాయిలనుగురించి శాసనసభ్యులు సభ్యులు శ్రీ అక్కల కోటయ్యగారి ప్రకటిస్తున్నారు:

"చేనేత సహకార సంఘాలకు సంవ

'ఆంధ్రబంద్'కు కమ్యూనిస్టు సమితి పిలుపు

హైదరాబాద్, జూన్ 27

కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిస్సిగ్గు మాలిన ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా "ఆంధ్రప్రదేశ్ బంద్" ఉద్యమాన్ని నిర్వహించడానికి ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి నిర్ణయించింది. (ఈ వార్తను కొంత సేపటి క్రిందనే నిన్నటి ప్రకటించాం. పిలుపులు నేడు ప్రకటిస్తున్నాం - సం.)

శ్రీయుతులు యస్. సత్యనారాయణరెడ్డి, పై. విజయకుమార్, జె. యస్. అర్. ఆంజనేయశాస్త్రిగార్ల అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి హైదరాబాద్‌లో జూన్ 19 నుండి 24 వరకు సమావేశమైంది. సమావేశంలో అఖిలభారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బంద్రా రణదివేగారావు, కేంద్ర కార్యవర్గపక్ష సభ్యులు శ్రీ భూపేష్ గుప్తాలు జాతీయ సమితి నిర్ణయాలను వివరించారు.

జాతీయ సమితి ఆమోదించిన రాజకీయ తీర్మానంలో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి వివరించింది.

విదేశీ సామ్రాజ్యవాదులకు, భారతగుత్త పెట్టుబడిదారీవర్గాలకు లొంగిపోయి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ పాయి విలువతగ్గింపు చర్యతో మరింతవేగంగా అమలుకున్నాయని, ఈ ప్రభుత్వ లొంగుబాటు విధానాలకు వ్యతిరేకంగా ప్రజాకార్యాచరణను పెద్దఎత్తున నిర్మించే విషయాన్ని గురించి ప్రదేశ్ సమితి సుదీర్ఘ చర్చలు జరిపింది. "ప్రభుత్వం రాజీనామా ఇవ్వాలి" అని జాతీయ సమితి చేసిన డిమాండ్ పకలాలంలో ఇవ్వబడిన సరియైన నినాదం అని ప్రదేశ్ సమితి అభిప్రాయపడింది. దేశ స్వాతంత్ర పరిరక్షణపట్ల ప్రజా సంక్షేమంపట్ల ఆసక్తి కలిగివున్న యావన్మంది ప్రజలు, అన్నిపార్టీలు, ఈ నినాదంపై సమైక్యంకావాలని ప్రదేశ్ సమితి పిలుపిచ్చింది. ఈ లక్ష్యసాధనలో నిర్దిష్ట చర్యగా, రానున్న మూడుమాసాల్లో ప్రభుత్వ లక్ష్యరహిత లొంగుబాటు విధానాలను వివరిస్తూ ప్రజలలో రాజకీయ ప్రచారాన్ని కొనసాగించాలని సమితి నిర్ణయించింది.

బలీయమైన, రాజకీయ ప్రజా ఉద్యమాల ద్వారా ప్రభుత్వ లొంగుబాటు విధానాలను త్రిప్పికొట్టాలని ప్రదేశ్ సమితి తీర్మానంలో పేర్కొన్నది. ఈ ఆందోళనోద్యమానికి మహా ప్రదర్శన నడకాస్త్ర కొనుంది.

రూపాయి విలువ తగ్గింపు దుష్ప్రభావం అప్పటికప్పుడే ప్రజా జీవితాన్ని దుర్భరం చేస్తున్నదని ప్రత్యేకంగా జీవితావసర వస్తువుల ధరలు 10 నుండి 25 శాతం వరకు పెరిగాయని ప్రదేశ్ సమితి తీర్మానంలో తెల్పింది. ముప్పుండు ఇంకా ధరలు పెరిగే ప్రమాదం ఉన్నదని కనుక ధరల పెరుగుదల కనుగుణంగా వేతనాల పెంపుకోసం, కరువుభత్యం, బోనస్‌లకోసం, పెద్దఎత్తున ప్రజోద్యమాలను నిర్మించాలని, అధికధరల నిరోధానికి శాశ్వతమైన పోరాటం సల్పాలని. ఇందుకుగాను యావదాంధ్ర ప్రజానీకం, కార్మిక వర్గం సమాయత్తం కావాలని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి పిలుపు. నిధిందీ కనుక ప్రజా సంక్షేమాన్ని కోరే అన్ని పార్టీలు, కార్మిక సంఘాలు 'ఆంధ్ర బంద్'ను నిర్వహించే విషయమై తీవ్రంగా ఆలోచించాలని సమితి విజ్ఞప్తిచేసింది. ఈ బంద్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి అన్ని వామపక్ష పార్టీలతోనూ, ట్రేడ్‌యూనియన్లతోనూ సహకారాలను జరపాలని సమావేశం నిర్ణయించింది, ప్రభుత్వ లక్ష్యరహిత అవమానకర విధానాలకు తీవ్ర 'బంద్' సరియైన సమాధానం కాగలదని భావిస్తూ, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు అన్ని పార్టీలు తమ సంముఖతను ప్రదర్శించగలవనే ఆశాభావాన్ని సమావేశం వ్యక్తం చేసింది.

జాతీయ సమితి రూపొందించిన ఎన్నికల వ్యూహాన్ని రాష్ట్రసమితి ఆమోదించింది. ఇతర రాష్ట్రాలకంటే అధికంగా ఆంధ్రలో గత 18 సంవత్సరాలుగా కాంగ్రెస్ అధికారంలోవుంది, కమ్యూనిస్టుపార్టీ ప్రధాన అత్యంతమైన కాంగ్రెస్ గుత్తాధిపారానికి స్పష్టి చెప్పటాన్ని, అన్ని వామపక్ష, ప్రజాస్వామిక పక్షాలు తమ బాధ్యతగా స్వీకరించి పోరాడాలి. ఆంధ్రకు సంబంధించినంతవరకు బలీయమైన వామపక్ష పార్టీలు, కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే. రాష్ట్రంలోని వామపక్ష, ప్రజాతంత్ర శక్తులను సంఘటిత పరచడంలో కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీలు అత్యధిక కీలకపాత్రను వహిస్తుంది. ఈ ఐక్యతా సాధనకోసం కమ్యూనిస్టు పార్టీ శక్తిపంచన లేకుండా కృషి చేయగలదని సమితి సమావేశం స్పష్టం చేసింది.

వియత్నాం సమస్యపైన, జూలై 20 వ తేదీన 'వియత్నాం సంఘీభావ దినోత్సవం'గా జరపాలని, అదేరోజు రాష్ట్రంలోని అమెరికా సమాచార కేంద్రాలు, సాంస్కృతిక కేంద్రాలవంటి అమెరికా సంస్థల ఎదుట ప్రజా నిరసన ప్రదర్శనలు జరపాలని సమావేశం నిర్ణయించింది. దక్షిణ వియత్నాంలోని అమెరికా సైనికులకు వియత్నాం కీలుబొమ్మ ప్రభుత్వ సైనికులకు "ఇంజెక్షన్" ప్రక్కులనిస్తూ, ఆక్సిజన్‌ను సప్లయి చేయటంద్వారా భారత ప్రభుత్వం అనుసరిస్తున్న అమెరికా అనుకూల విధానాన్ని విడనాడాలని రుమానుచేస్తూ సంతకాలు సేకరించాలని రాష్ట్ర సమితి నిర్ణయించింది. వియత్నాం ప్రజలపట్ల సంఘీభావాన్ని ప్రదర్శిస్తూ జాతీయ విముక్తి పోరాటాన్ని వీరోచితంగా సల్పుతున్న వియత్నాం ప్రజలకు బలపరచవలసిందిగా భారత ప్రభుత్వాన్ని డిమాండు చేస్తూ, వియత్నాం సంఘీభావ దినోత్సవాన్ని జయప్రదంగా నిర్వహించవలసిందిగా పార్టీశాఖన్నింటికి ప్రదేశ్ సమితి విజ్ఞప్తిచేసింది.

విశాఖలో కవ ఉక్కు కర్మాగారం

కవ ఉక్కు కర్మాగారాన్ని విశాఖపట్నంలో నెలకొల్పాలనే ప్రగాఢవాంఛను సమావేశం వ్యక్తంచేసింది.

కవ ఉక్కు కర్మాగారాన్ని ఒక్క చెక్కులు చేయ తలపెట్టబడుతున్న ప్రభుత్వ యత్నాలపట్ల ఆగ్రహపడ్డానికి ఉందవలసిందిగా రాష్ట్ర ప్రజలకు సమితి విజ్ఞప్తి చేసింది. నాగార్జున సాగర్, పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణ బాధ్యతను కేంద్రప్రభుత్వం స్వీకరించాలని సమావేశం డిమాండ్ చేసింది.

రాయలసీమ తీవ్ర కరువు పరిస్థితులను సమావేశం పరిశీలించి, ఇన్ని సంవత్సరాలుగా అధికారంలోవున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాయలసీమలో ప్రతి సంవత్సరం ఏర్పడుతున్న కరువు, కాటక పరిస్థితులను నివారించేందుకు తీవ్రమైన చర్యలను పైకొనటంలో పూర్తిగా విఫలమయిందని విమర్శించింది. ఇటీవల ప్రభుత్వం 'కరువు నివారణ పథకా'లంటూ పదే పదే హడావుడిచేసి వట్టి ఎన్నికల ప్రసంగాలు తప్పితే మరేమీకాదని సమావేశం అభిప్రాయపడింది.

మార్చి 27 సిమెంట్ ఫ్యాక్టరీ కార్మిక సమ్మె విషయంలో ప్రభుత్వం జోక్యం కల్పించుకొని, మేనేజిమెంటు తన మొండి ధోరణిని విడనాడి కార్మికుల న్యాయమైన కోర్కెలను అంగీకరించే విధంగా ఒత్తిడి తేవాలని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి మరోతీర్మానంలో డిమాండ్ చేసింది.

ప్రజల కష్టాలు తీర్చలేని ప్రభుత్వం గద్దె దిగాలి

గవర్నరు ప్రసంగంపై రె. డు పరోజు చర్చలో శ్రీ పూల సుబ్బయ్య డిమాండ్

హైదరాబాద్, జూన్ 27

అర్థాకలితో నిరుద్యోగంతో సతమతమౌతున్న ప్రజల జీవిత పరిస్థితులను మెరుగు పరచడానికి ఏ మాత్రమూ ప్రయత్నం పని ప్రభుత్వ వైఫల్యాలు కొట్టవచ్చినట్లు కనిపిస్తున్నాయి ఈ పరిస్థితిని ప్రజలు ఇక ఏ మాత్రమూ సహించే స్థితిలో లేరనీ, ప్రజల జీవన పరిస్థితులు మెరుగు పరచడం చేతకాకుంటే ఈ ప్రభుత్వం గద్దె దిగడం మంచిది. సమర్థమైనవారు బాధ్యతలను నిర్వహిస్తారని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పూల సుబ్బయ్య నేడు శాసన సభలో హెచ్చరించారు.

శాసనసభలో గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలర్పిస్తూ ప్రతిపాదించబడిన తీర్మానంపై నేడు రెండవరోజు జరిగిన చర్చలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో జరుగుతున్న పోలీసు నిరంకుశప్రవర్తన, జులుం, అణచివేత పరిస్థితులు, అహేతుక కారణ, వికాశ ఉద్యమప్పార్టీకి ప్రస్తావనలను ప్రతిపక్ష సభ్యులు సభ్యస్థికి తీసుకువచ్చారు మాట్లాడిన కొద్దిమంది కాంగ్రెసు సభ్యులు తీర్మానాన్ని బలపర్చారు. అధ్యక్షులు పేర్కొన విలువినివ్వడం సభలో లేనందున చాలామంది కాంగ్రెసు సభ్యులు చర్చలో పాల్గొనలేక పోయారు.

శ్రీ అర్వనపల్లి వెంకటేశ్వరరావు (మార్క్సిస్టు): వరంగలుజిల్లాలో సర్వం పేద కాలాలాలో గత సంవత్సరం లోకసభ ఎన్నిక అనంతరం పోలీసులు తమ పార్టీకారుపై జరిపిన దౌర్జన్యాలు రక్షకాకు చర్యలను తలపించేవిగా యున్నవి. న్యాయ విచారణ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ సి.రాజగోపాలనాయుడు (స్వతంత్ర): ప్రణాళికా వైఫల్యాలే రూపాయి విలువ తగ్గింపుకు కారణమన్నారు. తుంగభద్ర ఎగువకాల్వ నిర్మాణానికి పదిహేనుకు పట్టడం మోసపన్నారు. డీవాల్యూయేషన్ తర్వాత ధరలు పెరగటాన్ని ప్రస్తావిస్తూ ప్రణాళికా పద్ధతికి స్వస్తి చెప్పనంత వరకూ ధరల నదుపులో పెట్టడం సాధ్యం కాదన్నారు.

శ్రీ జి. సి. వెంకన్న (కాంగ్రెసు): అనంతపురం జిల్లాలో మేజర్ పంచాయతీ ప్రవేశపెట్టినట్లు ప్రతి మనిషికి రోజుకి 1 కిలో బియ్యం, అరకిలో గోధుమ యిస్తున్నట్లుగానే మిగతా గ్రామాలలో ప్రవేశపెట్టాలన్నారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కె. గోవిందరావు గవర్నరు ప్రసంగంలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో పెరుగుచున్న ఆశాభావం ఇటీవల ప్రధాని ఇందిరా గాంధి ఆంధ్ర పర్యటనలో చేసిన ప్రకటనల దృష్ట్యా సమర్థనీయం కాదన్నారు. ఈ సమస్యపై ప్రధాని చేసిన ప్రకటనలు పరస్పర విరుద్ధంగా వున్నవన్నారు. హైదరాబాదులో చేసిన ప్రకటనలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం దశలవారీగా జరగటం వాంఛనీయమని సూచించగా విశాఖలో చేసిన ప్రకటనలో కేవలం రాష్ట్ర ప్రజల అభిప్రాయాన్ని కేంద్ర మంత్రివర్గానికి అందచేయగలమని పుంటన్నారు. అలాగే ముఖ్యమంత్రి ప్రధాని ప్రకటనకు చేసిన వ్యాఖ్యానం మరింత గందరగోళ పరచేదిగావుందనీ నిమర్శించారు. రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛయైన విశాఖ ఉక్కు కర్మాగారం అనలే పారిశ్రామికంగా బహుదూరంలో వున్న రాష్ట్రాభివృద్ధికి ఎంతో అవసరం కాగా రాష్ట్ర ప్రభుత్వానికి ఒక బుద్ధిహీనమైన వైఖరి లేకపోవటం గర్హనీయం.

రేషనింగ్ అమలులో వున్న విశాఖలో అమెరికా నుండి దిగుమతిఅయిన పుచ్చు గోధుమ

(మిగతా 6 వ పేజీలో)

సోవియట్ ఆర్థిక సహాయానికి మలేషియా సిద్ధం

మలేషియా సహాయ ఆర్థిక మంత్రి ప్రకటన

కౌలాలంపూర్, జూన్ 27

తమ ప్రభుత్వ పంచవర్ష ప్రణాళికకు బ్రిటన్ ఆర్థిక సహాయం నిరాకరించిన దృష్ట్యా, సోవియట్ యూనియన్, చైనాల నుండి పైకం ఋణాలను తెచ్చుకొనడానికి మలేషియా సిద్ధంగా వున్నదని మలేషియా సహాయ ఆర్థికమంత్రి నేడిక్కడన్నారు.

ఈయన పార్లమెంటులో ప్రసంగిస్తూ ముఖ్యంగా రాజకీయ కారణాలవల్లనే బ్రిటన్ మలేషియా పంచవర్ష ప్రణాళికకు ఆర్థిక సహాయం నిగబట్టిందని ఆయన అన్నారు. 21 కోట్ల అమెరికన్ డాలర్ల ఋణాన్ని ఇవ్వడానికి నిరాకరించిన బ్రిటన్‌పట్ల మలేషియా బ్రిటిష్ వ్యతిరేకభావం పెల్లుబుకుతున్నదని ఆయన అన్నారు.

ఆర్థికకారణాలవల్లనే తాము మలేషియాకు ఆర్థిక సహాయం చేయలేక పోతున్నామనీ బ్రిటిష్‌కామన్‌వెల్త్ మంత్రి కాగ్లస్ యిచ్చిన ప్రకటనను మలేషియా ఆర్థికమంత్రి టూన్ సీయానీనా అన్నారు.

లండన్‌లో జరిగిన కామన్వెల్త్ మంత్రుల సమావేశంలో యేమి జరిగిందో మా దగ్గర కొద్దు వుంది. అయితే వాటిని వెల్లడించమని ఆయన అన్నారు.

లండన్‌లో కామన్వెల్త్ ప్రధానుల సభ

లండన్, జూన్ 28

సెప్టెంబరు మాసంలో కామన్వెల్త్ దేశాల ప్రధానుల సమావేశం లండన్‌లో జరగనున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

జూలై మాసంలో కామన్వెల్త్ ప్రధానుల సమావేశం జరపాలని, గతనాడు జనవరిలో లాగోస్ కామన్వెల్త్ నాయకుల సమావేశంలో నిర్ణయించడం జరిగింది.

ఆ తర్వాత ఈ సమావేశాన్ని సెప్టెంబరు మాసం మధ్య దినాలకు వాయిదా వేయాలనే బ్రిటన్ యూనతన సాధారణ అభిప్రాయం పొందింది.

లాగోస్ సమావేశంలో పలు తీవ్రమైన కామన్వెల్త్ దేశాల నాయకుల సమావేశం రొడీషియా సమస్యను మాత్రమే పరిమితమై ఉండదు.

అనేక రాజకీయ ఆర్థిక సమస్యలు తీవ్రమైన చర్చనీయాంశాలలో ఉండగలవని తెలియవస్తున్నది.

నెల్లూరులో మోటారు కార్మికుల ప్రదర్శన

సజీరియా కార్మిక సమ్మెను బలపరుస్తూ: సమ్మెను నిషేధింపచేసేందుకు మేనేజిమెంటు యత్నం

('విశాలాంధ్ర' విలేకరి)

నెల్లూరు, జూన్ 28

సజీరియా మోటారు సర్వీసు మేనేజిమెంటు కార్మికుల న్యాయమైన కోర్కెలను అంగీకరించాలనీ, ప్రభుత్వం జోక్యం కల్పించుకొని ఈ వివాదాన్ని పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ నెల్లూరుజిల్లా మోటార్ లేబర్ యూనియన్ నాయకత్వాన నిన్న సాయంత్రం ఇక్కడ గొప్ప ప్రదర్శన జరిగింది.

సమ్మెను ప్రభుత్వంచేత నిషేధింపచేయడానికి సజీరియా మోటారు సర్వీస్ మేనేజిమెంటు ప్రయత్నిస్తున్నది.

వందలాది కార్మికులు మొత్తంగా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఊరేగింపు సజీరియా మోటార్ షెడ్‌వద్ద నుండి ప్రారంభమై జంగాలపేట, పెద్దబజారు, ట్రంక్‌రోడ్డు, స్టోన్‌హౌస్‌పేట, రంగనాయకుల పేట గుండా సాగింది. కార్మికుల కోర్కెల్ని ప్రజానీకం బలపరుస్తున్నారు.

నిన్న ప్రారంభమైన సజీరియా మోటార్ సర్వీస్ కార్మికుల సమ్మెలో నూటికి నూరు మంది కార్మికులు పాల్గొన్నారు. సమ్మె జయప్రదమైంది.

సజీరియా మోటారు సర్వీసుకు చెందిన 85 బస్సులలో ఏ ఒక్కటీ కూడా కదలలేదు. నెలకు పంద రూపాయలు పైగా జీతం తీసుకొనే వారికి 15 రూపాయల కరువుభత్యం ఇవ్వాలని పారిశ్రామిక ట్రిబ్యునల్ తీర్పిచ్చింది. దీని విషయమై ఇక్కడ కార్మిక ప్రతినిధులకూ, మేనేజిమెంటుకూమధ్యజరిగిన సంభాషణల్లో రు. 15 లు గతక రు12.50లు మాత్రమే కరువుభత్యం చెల్లించగలమనిమేనేజిమెంటు చెప్పింది. దానికి కార్మిక సంఘ ప్రతినిధులు అంగీకరించారు. కానీయూనియన్‌లు లోపునేతనంగలవారికిమాత్రం 8 రూపాయలు మాత్రమే కరువుభత్యం ఇవ్వగలమనీ మేనేజిమెంటు ప్రతినిధులు చెప్పారు. వీరికి 10 రు కరువు భత్యం ఇవ్వాలనీ పారిశ్రామిక ట్రిబ్యునల్ నిర్దేశించింది. తక్కువ వేతనాలు ఇచ్చేవారి విషయంలో కరువు భత్యం కోత విధించ రాదని ఈ సంభాషణల్లో కార్మికప్రతినిధులు స్పష్టంచేశారు. అంతేగాక ఈ కరువుభత్యాన్ని 1965 జనవరి 1వ తేదీ నుండి అమలుజరపాలని పారిశ్రామికట్రిబ్యునల్ స్పష్టంగా చెప్పిఉన్నప్పటికీ దీనికి 1966 జనవరి 1 వ తేదీ నుండి మాత్రమే తాము అమలు జరుపుతామని మేనేజిమెంటు చెప్పింది. కనీసం 1965 జూలై 1 వ తేదీ నుండైనా అమలు జరపవలసినదిగా కార్మిక ప్రతినిధులు కోరారు.

వివాద పరిష్కారానికి కార్మిక ప్రతినిధులు ఇంతటి సామరస్య ధోరణిని ప్రదర్శించినప్పటికీ మేనేజిమెంటువారు అహంభావంతో వెంటనే సమావేశంనుండి వెళ్ళిపోయారు. ఆ విధంగా సంభాషణలు విఫలమైనాయి. తత్పర్యవసానంగా కార్మికులు సమ్మె ప్రారంభించారు. కార్మిక సమ్మె నిరాహారదీక్షలు అత్యంతప్రభావంగా జయప్రదంగా కొనసాగుతున్నాయి. నెల్లూరు జిల్లా ఇంతవరకూ ఇలాంటి బస్సులకాని మోటారు కార్మికసమ్మె జరిగి వుండదు.

ప్రభుత్వంచేత ఈ సమ్మెను చట్ట వ్యతిరేకమైనదిగా ప్రకటింప చేయడానికి పోలీసు దమనకాండను ఉపయోగించడం ద్వారా సమ్మెను విచ్ఛిన్నంచేసి, కార్మికులను హింసించి తమ ఇష్టం వచ్చినట్లు వారిని లొంగతీసుకొనడానికి సజీరియా మోటారు సర్వీసు మేనేజిమెంటు విశ్వప్రయత్నం చేస్తున్నట్లు తెలియ వచ్చింది.

ఈ కార్మిక సమ్మె ఇంత ప్రశాంతంగా క్రమశిక్షణాయుతంగా కొనసాగడం ప్రజాసీకానికి ఆశ్చర్యం గొలుపుతున్నది. యావత్తు ప్రజాసీకమూ కార్మికులను అభినందిస్తున్నారు.

భూముల సేకరణలో రెవెన్యూబోర్డు స్టాండింగ్ ఉత్తర్వులు

ఖచ్చితంగా అమలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వానికి స్పీకర్ ఆదేశం

హైదరాబాద్, జూన్ 27

ఒక నిర్దిష్టలక్ష్యం నిమిత్తమై సేకరించిన భూమిని అదే లక్ష్యానికి ఉపయోగించని పక్షంలో దానిని ఆ భూమి పూర్వపు స్వంతదార్లకు తిరిగి ఇచ్చివేయాలన్న రెవెన్యూ బోర్డు స్టాండింగ్ ఉత్తర్వులను ఖచ్చితంగా పాటించాలని రాష్ట్ర శాసనసభ స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు ప్రభుత్వాన్ని ఆదేశించారు.

శ్రీ బి. రామచెన్ అడిగిన ప్రశ్నకు సంచాయతీరాజ్, గృహనిర్మాణ శాఖామంత్రి శ్రీ యం. యస్. లక్ష్మీనరసయ్య సమాధానమిస్తూ హైదరాబాద్ నగరంలోని చౌదరిబజారులో 167 చదరపు గజాల భూమిని హౌసింగ్ బోర్డు శ్రీపతి లక్ష్మీబాయి అనే ఆమె భర్త నుండి కొనుగోలు చేసి, ఆ భూమిని నిర్దిష్టలక్ష్యంకోసం ఉపయోగించని విషయం యథార్థమేనని అంగీకరించారు.

ఈ భూమిని హౌసింగ్‌బోర్డు ఉపయోగించ నందున దీనిని తిరిగి తనకు గజం కు 10-50 చొప్పున అమ్మాలని శ్రీమతి లక్ష్మీబాయి 1957 లో ప్రభుత్వానికి దరఖాస్తు చేసిందనీ, దాని ప్రభుత్వం గజం 15 కు 15-50 కి అమ్మడానికి తన సంసిద్ధత తెలిపిందనీ మంత్రి చెప్పారు. ఈ దరకు కొనడానికి ఆమె నిరాకరించిన దృష్ట్యా ఈ భూమిని బహిరంగ వేలంలో అమ్మడానికి హౌసింగ్‌బోర్డు నిర్ణయించిందన్నారు. అటు పిమ్మట ఈ ప్రదేశంలో హైదరాబాద్‌మున్సిపల్ కార్పొరేషన్ మరుగుదొడ్లను కట్టిందని ఆ ప్రదేశాన్ని కొనడానికి సిద్ధంగా వున్నదని తెలిపించన్నారు.

ఈ భూమిని ఏ ప్రయోజనానికి ఉపయోగించుదురు సేకరించారో దానికి ఉపయోగించ నందున తిరిగి ఆ ప్రదేశాన్ని పూర్వపు స్వంత దారుకు అమ్మడానికి హౌసింగ్‌బోర్డు నిరాకరించవచ్చునా? అని పలువురు సభ్యులు మంత్రిపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఇలా సేకరించిన భూమిని నిర్దిష్ట లక్ష్యానికి ఉపయోగించనపుడు దానిని తిరిగి పూర్వపు స్వంతదారుకు ఇచ్చివేయాలని రెవెన్యూబోర్డు స్టాండింగ్ ఉత్తర్వులున్న విషయాన్ని సభకు గుర్తుచేశారు.

దానిపై స్పీకరు మాట్లాడుతూ ఇలాంటి స్టాండింగ్ ఉత్తర్వులు ఉన్న పక్షంలో ఈ సందర్భంలోనేగాక ఇలాంటి అన్ని సందర్భాలలోనూ ఖచ్చితంగా పాటించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు.

శ్రీ సి. వెంకటరెడ్డి(కాం) అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ, నెల్లూరు జిల్లా రనిగిరి తాలూకాలోని పాండవగండి రిజర్వాయర్ నీరెలు వారబందీ ప్రభుత్వం చర్యలు తీసుకొనగలమన్నారు.

శ్రీ పోతుల గున్నయ్య (కాం) అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ శ్రీకాకుళంజిల్లా ఇచ్ఛాపురి తాలూకాలోని 20 గ్రామాలకు నీటి సరఫరాచేసే వంశధార సాగరం రిజర్వాయర్లను మరమ్మత్తు చేయడానికి పరిశీలన జరిగిందన్నారు.

శ్రీ మైనేని లక్ష్మణస్వామి (కమ్యూ) అడిగిన ప్రశ్నకు పంచాయతీరాజ్ మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య సమాధానం చెబుతూ, 1966-67 సంవత్సరంలో గ్రామీణ మానవ శక్తి వినియోగ పథకాలను విస్తరించేవే ఉద్దేశ్యమేమీ లేదన్నారు. దీనికికారణం కేంద్ర ప్రభుత్వం ఇలాంటి విస్తరణ పథకాలను అంగీకరించకపోవడమే నన్నారు.

శ్రీ కె. మారారెడ్డి (స్వ) అడిగినప్రశ్నకు న్యాయశాఖామంత్రి తరపున కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి సమాధానమిస్తూ 1964-65 సంవత్సరంలో దేవాలయాల నిధుల కైంకర్యాలకు సంబంధించి 123 కేసులు కనుగొనబడ్డాయన్నారు. కైంకర్యం చేసిన నిధులను రాబట్టడానికై ఈ సందర్భంలో క్రిమినల్ కేసులను పెట్టడం జరిగిందన్నారు.

పసిఫిక్ సముద్రంలో ఫ్రాన్సు అణ్వస్త్ర పరీక్షలు

పాపీట్ టాహిటి, జూన్ 27

తమ దేశంలో పసిఫిక్ సముద్రంలో అణు పరీక్షలు జరుపబోతున్న సందర్భంలో "ప్రమాద మండలం"లో విమానాలు, ఓడలు పుండగూడదన్న తుది హెచ్చరికను చేసినట్లు ఫ్రాన్స్ వలసలమంత్రి పియర్ మెస్మర్ బల్లోటి నిడిక్కడన్నారు.

ఈ పరీక్షలు నాలుగోరోజులపాటు జరుగుతాయని, వాతావరణ పరిశోధన కూడా పరిస్థితిని పరిశీలించిన వెంటనే యివి జరుగుతాయని అన్నారు.

ప్రధాని ప్రస్తుత నివాసభవనం

న్యూఢిల్లీ, జూన్ 27

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మధ్యే జనరల్ ఎన్నికలు జరుగనే వరకు ఏరకమ ప్రస్తుతం వుంటున్న అధికారనివాసం నెం.1 సఫ్దర్‌జంగ్ రోడ్డులోనుండి మారబోరని తెలుస్తున్నది.

ప్రజల ఇబ్బందులు

(1 వ పేజీ తరువాయి)

మంత్రి సమాధానం చెప్పుతూ, ప్రభుత్వోద్యోగులకు సంబంధించినంతవరకు, అన్ని శాఖాధిపతులకుతామొకసర్క్యులర్ జారీచేశామన్నారు. క్రింది ఉద్యోగి, ప్రమోషన్, లేక తనపై తీసుకొన్న శిక్షణా వర్తమానాలను సియాలలోపైఉద్యోగికిచెప్పుకోవడానికిఇంటర్వ్యూ కోరితే, పైఉద్యోగి అతను చెప్పినది విని, 15 రోజులలో దీనికి సమాధానం ఇవ్వాలని, అలా చేయని పక్షంలో క్రింది ఉద్యోగి ఆ పైఅధికారికి నేరుగా ఈ విషయమై విజ్ఞప్తి చేయడానికి హక్కుపున్నదనీ, ఈ సర్క్యులర్‌లోవివరించామని ముఖ్యమంత్రి అన్నారు.

సభ్యులిచ్చిన మరికొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పుతూ, ప్రజా ప్రాముఖ్యంగల విషయాలపైన వచ్చిన విజ్ఞప్తులను చెనువెంటనే సమాధానాలు పంపవలసిందిగా అధికారులందరికీ ఉత్తర్వు పంపుతానని ముఖ్యమంత్రి అన్నారు. అయితే ఉద్యోగులకు సంబంధించిన వ్యవహారాలలో కొంత జాప్యం జరుగవచ్చునన్నారు.

ఓటర్ల జాబితానుండి 10 వేలమంది పేర్లతొలగింపు

వరంగల్‌జిల్లా చెన్నూరు నియోజకవర్గంలోని నెల్లకోడూరు సర్కిల్‌కు చెందిన ఓటర్ల జాబితా నుండి పదివేల మంది పేర్లను తొలగించడం జరిగిందని శ్రీ ఎత్తి రాజారావు ప్రశ్నకు సమాధానం చెప్పుతూ ముఖ్యమంత్రి చెప్పారు. దీనిపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెప్పుతూ ఇంటెన్సివ్ ఎన్యూమరేషన్ సందర్భంలో కమ్యూనిస్టులు ఫ్రిగా ఒత్తిడి తెచ్చి మాబుయిదినవారిపేరిట పేర్లు నమోదు చేయించారని ప్రభుత్వానికి ఫ్యాదులందాయని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి జరిపిస్తున్నదనీ అన్నారు.

ప్రభుత్వ పరిశ్రమలలో బోనస్ చెల్లింపు సమస్య

బోనస్ చట్టంకింద ప్రభుత్వ రంగంలోని అనేక పరిశ్రమలలో కార్మికులకు బోనస్ చెల్లింపబడిందనీ అయితే ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో ఈ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదనీ శ్రీ సత్యేశ్వరరావు ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

రోడ్డురవాణా కార్పొరేషన్‌కూడపనివారికి బోనస్ చెల్లించడమే కాక వారి వేతనాలు కూడా పెంచిందని అన్నారు.

పర్వతగిరి సర్పంచ్ చే రక్షణనిధి స్వాహా

పర్వతగిరి సర్పంచ్ తాను వసూలు చేసిన రక్షణనిధిలో కొంత భాగం స్వాహా చేశారనీ, ఈ విషయం దర్యాప్తు చేయిస్తే తన ఆరోపణ నిజమవుతుందనీ అన్నారు.

సర్పంచ్ రక్షణనిధికని 4 వేల రూపాయలు వసూలుచేసి 2 వేల రూపాయలు మాత్రమే స్టేట్‌బ్యాంకులో జమకట్టారన్నారు. అంతకు ముందు ముఖ్యమంత్రి ఈసమస్యపై వచ్చిన ప్రశ్నకు సమాధానం చెప్పుతూ సర్పంచ్ రక్షణనిధి డబ్బు స్వాహా చేయలేదనీ, అదేమ రెండు వేల పైబడిన వసూలు చేసినట్లు దాన్ని స్టేట్ బ్యాంకులో జమకట్టినట్లు లెక్కల్లో వుందని అన్నారు. బ్యాంకులో రెండు వేల రూపాయలు జమకట్టిన గ్రామంలో నాలుగు వేల రూపాయలు వసూలు చేశారని శ్రీ మోహనరావు అన్నారు.

ఎవరెవరినుండి ఎంత వసూలు చేసి వుండేది సభ్యులు తనకు సమాచారం అందివ్వాలని ముఖ్య మంత్రి అన్నారు. ప్రస్తుతం సభ్యులు ఇచ్చిన సమాచారంపై ముఖ్య మంత్రి దర్యాప్తు చేయించాలని ప్రతిపక్ష నాయకులు శ్రీ విల్లంపల్లి వెంకటేశ్వర్లుకోరారు. లోగడ ఈ విషయమై గ్రామస్థులు స్థానిక అధికారులకు ఫిర్యాదులు చేశారనీ మామూలుగా నీటి సరఫరా తమ వద్ద వుంటుకోవడ కాబట్టి వాటిని అందివ్వడం సాధ్యంకాదనీ, విచారణ జరిపిస్తే తన ఆరోపణను రుజువు పరచగలనని శ్రీ మోహనరావు చెప్పారు.

మద్రాసు తాత్కాలిక గవర్నరుగా శ్రీ ఉజ్జల్ సింగ్ ప్రమాణ స్వీకారం

మద్రాసు, జూన్ 28

మద్రాసు తాత్కాలిక గవర్నరుగా శ్రీ ఉజ్జల్‌సింగ్ నేటి ఉదయం ఇక్కడ రాజభవనులో ప్రమాణ స్వీకారం చేశారు.

మద్రాసు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ యం. ఆనంతనారాయణ్ ఈ ప్రమాణం జరిపించారు.

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ప్ర.సో.పార్టీ ఉద్యమం

న్యూఢి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఫారెస్టు డిపార్టుమెంటు
శ్రీకాకుళం డివిజను

వేలం నోటీసు

శ్రీకాకుళం ఫారెస్టుడివిజనుకు చెందిన పార్వతీపురం, పాతపట్నం రేంజీలలో చేపట్టిన ప్లాంటేషనులలో 1965-66 సం॥ తిన్నింగు చేయగా షెడ్యూలు దాఖలా వచ్చినవల సాయం తే. 8-7-1966 ది మధ్యాహ్నం 2 గంటలకు శ్రీకాకుళం డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసులో శ్రీకాకుళం డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు లేక వారిచే నియమింపబడినవారు బహిరంగముగా వేలంవేయుదురని యిందు మూలముగా అందరకు తెలియజేయడ మయినది. ఇతరవివరములకు శ్రీకాకుళం డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరువారితోగాని, లేక వారికార్యాలయంలోగాని స్వయముగాగాని లేక పోస్టు ద్వారాగాని సంప్రదింపవలసినదిగా కోరడమైనది.

[సం] డి. పి. చౌదరి.
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు,
శ్రీకాకుళం, 11-6-66.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నోటిఫికేషన్

1966 67 సంవత్సరములో ఆంధ్ర ప్రాంతములోని ఆంధ్ర, గుంటూరు, కర్నూలు మరియు శ్రీ వేంకటేశ్వర మెడికల్ కాలేజీలలో ఇంటిగ్రేటెడ్ యమ్. బి. బి. యస్. కోర్సునకు ప్రవేశములు.

జూలై 1966 నుండి ప్రారంభమగుఆంధ్ర ప్రాంతములోనిగవర్నమెంటుమెడికల్ కాలేజీలలోమొదటిసంవత్సరం ఇంటిగ్రేటెడ్ యం. బి. బి. యస్. కోర్సులో ప్రవేశమునకు అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

ప్రథమ, ద్వితీయ శ్రేణులలో బి.యస్సి. లేదా యం. యస్సి, డిగ్రీ పరీక్షలు ప్యాసైన అభ్యర్థులు మెరిట్ వద్దమీద వారి నుండికూడ దరఖాస్తులు కోరబడుచున్నవి.

(i) సెకండ్ ఇయర్ యం. బి. బి. యస్. (ఇంటిగ్రేటెడ్) కోర్సులో సరాసరి ప్రవేశమునకు కాజువల్ వేకెన్సీలు కొరకు

(ii) జి. వో. నిర్దేశించిన పరిమితి ప్రకారము మొదటి సంవత్సరపు యం. బి. బి. యస్. (ఇంటిగ్రేటెడ్) కోర్సులో ప్రవేశము కొరకు.

ప్రవేశమునకు ప్రభుత్వమువారిచే నిర్ణయింపబడిన నిబంధనల ప్రకారం జూలై 1966 లో ప్రారంభింపబడును.

ప్రాస్పెక్టసు మరియు దరఖాస్తు పారములకు 28-6-1966 తర్వాత అభ్యర్థులు ఆయా కాలేజీల పేరులో మనీయార్డరు ద్వారాగాని లేదా కాలేజీ ఆఫీసు కౌంటరువద్ద నగదుగా గాని రు. 1/- (రూపాయి మాత్రము) ప్రిన్సిపాల్ గుంటూరు మెడికల్ కాలేజీ, గుంటూరు లేదా ప్రిన్సిపాల్, ఆంధ్ర మెడికల్ కాలేజీ, విశాఖపట్టణం లేదా ప్రిన్సిపాల్, కర్నూలు మెడికల్ కాలేజీ,కర్నూలు, లేదా ప్రిన్సిపాల్ శ్రీ వేంకటేశ్వర మెడికల్ కాలేజీ, తిరుపతి వారికి చెల్లించి పొందవచ్చును. అభ్యర్థులు యం. ఓ. కూపనులమీద పెద్ద అక్షరాలలో వారి పూర్తి అడ్రసు యివ్వవలెను. దరఖాస్తు పారములకు పోస్టల్ స్టాంపులు లేదా పోస్టల్ ఆర్డరు పంపిన యెడలువంటి పరిస్థితులలోను అంగీకరింపబడవు. విద్యార్థులు, వయస్సు మొదలైన వివరములు, దరఖాస్తు పారముతో పాటు పంపు ప్రాస్పెక్టసునుండి చూచుకోవచ్చును. ఈ కాలేజీలో ఆంధ్ర ప్రాంతమునకు సంబంధించిన అభ్యర్థులకు మాత్రమే ప్రాస్పెక్టసులో చూపిన మినహాయింపులతో సీట్లు పరిమితం చేయబడును.

పూర్తిచేయబడిన దరఖాస్తు పారములు ప్రిన్సిపాల్, గుంటూరు మెడికల్ కాలేజీ, గుంటూరుకు మాత్రమే పంపాలి. ప్రవేశములకు అథారిటీ ఇన్‌ఛార్జీ అయ్యి ప్రిన్సిపాల్ హోదా పేరుతోనే పంపాలిగాని, పేరుతో పంపరాదు. దరఖాస్తు పున్న కవరుపై "Application for Admission to the Integrated M. B. B. S. Course in the Medical Colleges in the Andhra Area 1966-67" అని వ్రాయాలి. పూర్తిచేసిన దరఖాస్తులు ప్రిన్సిపాల్, గుంటూరు మెడికల్ కాలేజీ, గుంటూరు వారిచే స్వీకరించుటకు తుది గడువు 25-7-1966 సాయంత్రం 5 గంటలు ఎటువంటి పరిస్థితులలోను తేదీ మార్చబడదు. గడువుతేదీ, మైనరువాత చేసు దరఖాస్తులు పరిశీలింపబడవు. పోస్టలు ఆలస్యములు అనే కారణము చూపనహక్క పరిశీలింపబడదు.

(సం.) పి. సలసిరహోరావు,
ప్రిన్సిపాల్
గుంటూరు మెడికల్ కాలేజీ
మరియు
1966-67 ప్రవేశములకు
అథారిటీ ఇన్‌ఛార్జి
గుంటూరు మెడికల్ కాలేజీ
గుంటూరు, 22-6-1966

నీగ్రో పౌరహక్కుల యాత్ర ముగింపు

16 వేలమంది ప్రదర్శకుల సభలో జేమ్స్ మెరిడిత్ ఉపన్యాసం

జాక్సన్, జూన్ 27

నీగ్రో పౌరహక్కుల పుద్యమ నాయకుడు జేమ్స్ మెరిడిత్ "భయాన్ని ధిక్కరిస్తూ"22 రోజులుగా సాగించిన యాత్ర నిన్న రాత్రి జాక్సన్‌లోని ప్రభుత్వ భవనం ముందు పెద్ద ప్రదర్శనతో ముగిసింది. ప్రదర్శనలో 16 వేల మంది నీగ్రోలు, కొన్ని వందల మంది శ్వేతజాతీయులూ పాల్గొన్నారు.

జూన్ 6 వ తేదీన మెరిడిత్ టెన్నెస్సీ సరిహద్దుదాటి తమ యాత్ర ప్రారంభించాడు సరిహద్దుదాటిన మరునాడు పొంచివున్న శ్వేతజాతి దురహంకారుల కూ క్లక్స్ క్లాన్ సభ్యులు ఆయనను తుపాకితో కాల్చారు. పీపుమీదా, కాలిమీదా గాయాలతో మెరిడిత్‌ను హాస్పిటలుకు చేర్చారు.

ఈ దుర్నయానికి ప్రపంచం నివ్వెరపోయింది. ఖండించింది. హాస్పిటల్‌నుంచే మెరిడిత్ తాను తన యాత్ర సాగించేదేనని ప్రకటించాడు. ప్రపంచం అందరి దృష్టినీ ఆ యాత్ర ఆకర్షించింది.

కూ క్లక్స్ క్లాన్ దౌర్జన్య వర్యలు భయసంత్రాసాలు కలిగిస్తున్న ఈ రాష్ట్రంలో నీగ్రోలకు ధైర్యమూ, వారి పౌర హక్కుల పోరాటానికి ఊతమూ ఇచ్చేటందుకు ఈ యాత్రవుద్దేశింపబడింది.

హాస్పిటల్‌నుంచి శనివారంనాడు తన 33వ జన్మదినంనాడు మెరిడిత్ బయటపడి తిరిగి యాత్ర ప్రారంభించాడు. అప్పటికింకా ఆయన గాయాలు పూర్తిగా మానలేదు. అనాటినుంచి 260 మైళ్ళమార్గం అతిక్రమించాడు.

ఈ దక్షిణ రాష్ట్రంలో శ్వేతజాతీయుల గొప్పతనపు దురహంకారాన్ని అమెరికను నీగ్రోలు సాగనివ్వరని జేమ్స్‌మెరిడిత్ ఆ ప్రదర్శనలో హెచ్చరించాడు.

"అమెరికా అంతటా తెల్లవాళ్ళ దురహంకారం సాగుతూంది. దానిని నీగ్రోలు ప్రతిఘటించాలి. మిస్సిసిపీ రాష్ట్రంలోని శ్వేతజాతీయులు పెద్దమనిషి తరహాగా వ్యవహరించకుండా ఆటంకం అవుతున్నది, శ్వేతజాతీయులు ఉత్కృష్టులనే దురభిమానం.

"అమెరికాలోని నీగ్రోలలో నరనరాలా జీర్ణించి పోయినభయాన్ని ధిక్కరించేటందుకే మూడువారాలక్రితం నేనీ యాత్ర ప్రారంభించాను."—అన్నారు.

ముందు మెరిడిత్, ఆయన వెనుక వరుసలో ఇరవయిమంది చొప్పున ప్రదర్శకులు పెద్దపూరేగింపుగా వస్తూంటే రాష్ట్ర పోలీసులూ,నేషనల్‌గార్డులూ ప్రభుత్వ భవనంచుట్టూ కావలా నిలబడ్డారు. వారితో పాటు కొందరుశ్వేతజాతీయులు మోగాలు వేలవేసుకొని దిగాలుగాచూస్తూ నిలబడి వున్నారు, అక్కువచ్చని లాగూ, చొక్కాయి వేసుకొన్న 20 మంది కూ క్లక్స్ క్లాన్ వాళ్లుకూడాటి 20 మంది అక్కడ చేరారు.

"నీగ్రోలు అల్లరేం చెయ్యకుండా చూడానికి వచ్చాం. వాళ్ళేం చెయ్యకపోతే మేమూ చెయ్యం" అంటూ ఒక క్లాన్ సభ్యుడు ప్రగల్భాలు పలికాడు.

డీన్ రస్క్‌తో జపాన్ ప్రధాని సాటో చర్చలు

ప్రధానంగా చైనావిషయమై సాగుతాయని భావన

టోకియో, జూన్ 27

బరాసతో చైనా చేరడం అనే అతి ముఖ్యమయిన సమస్య గురించి వచ్చేవారం జపాన్ ప్రధాని ఇసాకు సాటో, అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ చర్చింపగలరని మంత్రి వర్గ ముఖ్య కార్యదర్శి హషిమోటో నేడు పత్రికా విలేకరులతో అన్నారు.

డీన్‌రస్క్ అనేక విషయాలను గురించి జపాను ప్రధానితో చర్చిస్తారు.

చైనా విషయమై జపాను అభిప్రాయాల్ని చాల స్పష్టంగా డీన్‌రస్క్‌తో చెప్పగలరని తెలుస్తూంది.

అసియాలో శాంతికోసం పెకింగ్ ప్రభుత్వంతో దౌత్య సంబంధాలు నెలకొల్పుకోవలసిన అవశ్యకతను గురించి జపాను ప్రధాని రస్క్‌కు గట్టిగా చెప్తారని తెలుస్తూంది.

చైనా తన ఇరుగుపొరుగు అసియాదేశాల యెడ ఎటువంటి అభిప్రాయాలు కలిగివున్నదని అమెరికా భావిస్తూందో వానిని డీన్‌రస్క్ జపాన్ అధికారులకు చెప్తారు.

కలకత్తా రేవులో బ్రిటిష్ నౌకలలో పని బహిష్కరణ

బ్రిటిష్ నౌకా కార్మిక సమ్మెకు సానుభూతి

కలకత్తా, జూన్ 27

ఒకటిన్నరమాసం పైగా కొనసాగుతున్న బ్రిటిష్ నౌకా సమ్మెకు బలపరుస్తూ అఖిలభారత నౌకా కార్మిక జాతీయసంస్థ పిలుపు నందుకొని, బ్రిటిషు నౌకలకు సంబంధించిన ఎగుమతి దిగుమతి కార్యక్రమాలను కలకత్తా నుండి విదేశాలకు వెళ్ళే భారత నౌకా కార్మికులందరూ బహిష్కరించారు.

ఆహార రక్షణ సామాగ్రిని తెచ్చే నౌకలనుతప్ప కలకత్తాలోవున్న బ్రిటిష్ నౌకలలోని పనిని 24 గంటలపాటు పూర్తిగా బహిష్కరించాలని మొదటగా యీ సంస్థ పిలుపునిచ్చింది.

అయితే అంతర్జాతీయ రవాణా కార్మిక సంస్థ సలహాను పురస్కరించుకొని, బ్రిటిష్ నౌకా కార్మిక సమ్మె పరిష్కరింపబడే అవకాశం వున్నందువల్ల, మొత్తంగా పనిని బహిష్కరింపవద్దని మినహాయింపు పు భారత నౌకా కార్మిక సంస్థ అంగీకరించింది.

త్వరలో బ్రిటిష్ నౌకా కార్మిక సమ్మె సంతృప్తికరంగా పరిష్కరింపబడకపోతే విదేశాలలోవున్న బ్రిటిష్ నౌకల ఎగుమతి, ఎగుమతి కార్యక్రమాన్ని 24 గంటలపాటు బహిష్కరించడం జరుగుతుందని యీ సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ బికాస్‌ముంజుబార్ నేడిక్కడ పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

"ప్రభుత్వం గద్దెదిగాలి"

(1 వ పేజీ తరువాయి)

మలు, అవైనా తగినంతగా యివ్వటంలేదని అన్నారు. విశాఖపట్టణంలో జీవితావసరవస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నవని వివరాలతో పేర్కొన్నారు. కొబ్బరినూనె నవ్వులనూనె ధరలు 1962 ధరలతో పోలిస్తే రెండింతలైనవి. ఇండ్ల అద్దె విపరీతంగా పెరిగి మధ్యతరగతి వారిని బాధ పెడుతున్నవి.

ఇక విద్యారంగంచూస్తే మరీఅధ్వన్నంగా వుంది. కాంగ్రెసుపాలనలో యం.బి.బి.యస్. ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశంమాటఅలావుంచి, కనీసంఅర్హతగతికి ప్రవేశంయిచ్చుకభమైపోతోంది. ప్రవేశం కోసినవారినందరినీ చేర్చుకోవలసినదిగా డి.సి.ఐ. ఇచ్చినఆదేశం ఖాతరు చేయబడటం లేదు. 500 మందికి ఒక్క విశాఖపట్టణంలో అయితే తరగతి ప్రవేశం నిరాకరింపబడింది. 1966 మేనెలలో ప్రకటింపబడిన ఎడ్యుకేషన్ ఇంటిగ్రేటెడ్ నిబంధనలు కవచపుప్పు విషయమంతా 1962 లోని తాతపే.ఉపాధ్యాయులు వుద్యోగ వయః పరిమితినిగూర్చి1962 నిబంధన. అదిగత్యంతరమార్చబడినా అలాగే యిందులో పొందుపరిచారు.

శ్రీ పోతుల గున్నయ్య (కాంగ్రెసు): గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ నిర్మూలనకై ప్రతిబ్లాక్‌లో ఒక పరిశ్రమ స్థాపించాలన్నారు. మేజర్ పంచాయతీలలో చౌకడిపోలు పెట్టాలి. పాలకొండ తాలూకాలో పదేండ్లుగా విజ్ఞప్తులు చేసినా మరమ్మతు చేపట్టని చెరువులు, రోడ్ల విషయం పేర్కొనిన, ఇది అధికారుల నిర్లక్ష్యంవల్ల జరిగిందన్నారు. "మూడు వేల రూపాయల పనికి మూడుసార్లు సర్కారో మొరపెట్టుకొన్నా" మంత్రిగారు చెప్పినా పట్టించుకోలేదన్నారు. అట్టిపుద్యోగులను శిక్షించాలన్నారు.

పోలీసు జులుం

యన్. మోహనరావు (కమ్యూ), వరంగల్లులో సర్వేసర్వత్రా సాధారణమై పోయిన పోలీసు అధికారుల జులుంవల్ల విసుమించుతోన్న శాంతి భద్రతల పరిస్థితి ప్రస్తావించారు. వ్యవసాయ కూలీలు కిష్టపుడు. నిర్ణయింపబడిన కనీసవేతనాలనుకు చాలకపోగా, వాటినైనా అమలు జరిపించుకోనేందుకు యత్నించిన వ్యవసాయ కూలీలపై పోలీసులు జరుపుతున్న అత్యాచారాలు అమానుషంగా వున్నాయన్నారు. వట్టంలో అంగీకరింపబడిన వాటిని సైతం సాధించుకొనే హక్కునుకాలరాస్తున్న పోలీసు వౌష్యం నానాటికీ మితిమీరుతుందన్నారు. ముప్పారం గ్రామంలో వ్యవసాయ-కూలీలపై దాష్టవాయువు ప్రయోగింపబడిందని, 144 సెక్షన్ పెట్టి వారిని బీరాహులను జేసిన పోలీసు అత్యాచారాలు చెప్పినా పట్టించుకోని జిల్లా వున్నతాధికారుల వైఖరిని తీవ్రంగా విమర్శించారు. కొండాపురంలో, మైలారంలో ప్రజల జీవితాల కేవిధమైన భద్రత లేనిపరిస్థితివున్నా పోలీసులు స్థానిక గూండాలతో పరితై తమ యేమీ పట్టనట్లున్నారన్నారు. విలయతాండవం జేస్తున్న ఈ పోలీసు అరాచకం. గూండాల స్వైరవిహారంచూస్తే పాలించేది వీరా లేక కాంగ్రెసుపార్టీయా అనిపిస్తోంది. పోలీసుపన్ను తాఖీకారులు మంత్రుల అధీశాలపై తాము కమ్యూనిస్టుపార్టీవారికెట్టి రక్షణ యివ్వలేనని చెప్పగలిగిన స్థితిలో వున్నారంటే పరిస్థితి తీవ్రత గమనింపవచ్చు. ఆత్మరక్షణకై ప్రజలు తమ ప్రయత్నాలేవో తాము చేసుకోవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ పరిస్థితిలో ఎన్నికలయినా నిష్పాక్షికంగా నిర్వహింపబడుతవనే నమ్మకం లేదన్నారు.

వరంగల్లు జిల్లాలో చాలా ప్రాంతాలలో తీవ్రఅనావృష్టి పరిస్థితులుఏర్పడి పశుగ్రాసం యిబ్బందిగా వుంది. గడ్డిమోపు ఒకటి ఏడు రూపాయలుపెట్టికొని రైతాంగం తమ పశువులను ఎన్ని రోజులువాడుకో గలుగుతారు? పరిస్థితి తీవ్రతని కాలకోసం పట్టిన ఫామిన్ కోడ్ కొలబద్దలో ప్రభుత్వం గుర్తించటం లంబాడీ, ఎరుకల, చెంచువారిని షెడ్యూలు జాతుల జాబితాలో చేర్చింపక పోవటంలో వారిలో ఆందోళన గలుగుతోంది. ఒక మహానగర జరిగి ముఖ్యమంత్రి గారువచ్చి హామీ యిచ్చి నెలలు గడిచినా యింతవరకేమీ జరగలేదు.

కల్లుగీతవారికి సంబంధించి పెన్కు సమస్యను ప్రభుత్వం ఎప్పటికప్పుడు దాట వేస్తున్నది. దాదాపు పదికోట్ల రూపాయలు లంచగొండుల పాలౌతున్నవి. ప్రస్తుతం వున్న లోపాలు తొలగించి బిల్లు లేవడంలో విపరీతజాప్యం జరుగుతున్నది 'గీసేవానికి దెబ్బు' అనే పద్ధతి చేబట్టాలి. శిస్తు మాఫీ చేసినప్పటికీ పల్లగుట్ట గ్రామంలో బలవంతంగా శిస్తు వసూలు చేసిన పుదంతం ప్రస్తావించి అధికారులు శాసన సభలో మంత్రుల ప్రకటనలకు విరుద్ధంగా వ్యవహరిందడం పరిపాటి బందన్నారు.

కొరటాల నత్యనారాయణ (మార్క్సిస్టు పార్టీ): ప్రభుత్వం నిర్ణయించిన ధరలకెక్కడా వియ్యం దొరకటంలేదన్నారు. గుంటూరు జిల్లాలో పశుగ్రాసం కొరత తీవ్రంగా వుందన్నారు. రైతాంగం పశువులమ్ము కొంటున్నారన్నారు.

ఒంగోలు తాలూకాలో, మద్దులూరు గ్రామంలో తమపార్టీ కార్యకర్త ఒకరుహత్య చేయబడి పదిరోజులైనా యింతవరకూ పోలీసు లెవరినీ పట్టుకొన లేదన్నారు.

పెదకొత్తపల్లి గ్రామంలో హరిజనులు ప్రభుత్వ చెరువునుండి త్రాగేనీరు తీసుకొన్నందుకుగాను సవర్ణ హిందువులు కాంగ్రెసు నాయకత్వాన వారిపై దౌర్జన్యం జరిపితే పోలీసులు ఏం చేయలేదన్నారు.

చేనేత పారిశ్రామికుల సమస్యలను ప్రస్తావిస్తూ రెండుకోట్ల విలువగల గుడ్డ, ప్రజల కొనుగోలుశక్తిపడిపోవటంమూలంగా విరువల కాలేదన్నారు. ప్రభుత్వం సొసైటీల కివ్వాలిసిన 50 లక్షల రిబేటు యివ్వక పోవటంతో పరిస్థితి మరీ విషమించింది. ఎరువుల విషయంలో ఎన్ని వాగ్దానాలుచేసినా అనుకొన్న మేరకు కేంద్రం యిస్తుందనే భయ తనకిలేదన్నారు. విదేశీసామ్రాజ్యవాదులకి, గుత్తపెట్టుబడిదార్లకి లొంగిపోయిన ప్రభుత్వ విధానాలే ఆర్థిక సంక్షోభానికి కారణమన్నారు.

ఖమపరిస్థితులపై ప్రభుత్వ మొసలి కన్నీరు

పూల సుబ్బయ్య: (కమ్యూ) ఆర్భాటరితో, నిరుద్యోగంతో సతమతమవుతున్న ప్రజల జీవితాంతో సంబంధంలేని అవాస్తవికమైన మాట ఆయన గవర్నరు ప్రసంగాన్ని అభివర్ణించారు.

1960 లో ఖమనివారణకమిటీ సిఫారసు లను నేటికీ అమలుజరపని ప్రభుత్వం. కాంగ్రెసుపార్టీ యీ రోజు ఖమనివారణకి బృహత్పణాళికలంటూ పెద్ద ప్రచారం చేస్తున్నారు. నాళా ప్రణాళికే లేనివనర్థ తంబృహత్పణాళికల కెక్కడ నుండి వస్తవి. ఇవంతా ఎన్నికల సరంభంలా వుంది.

రాయలసీమ ఖమాన్నిగూర్చి యిప్పుడే పనిగా మొసలి కన్నీళ్ళు ఒలక పోస్తున్న కాంగ్రెసు ప్రభుత్వము ప్రణాళికా సంఘ ప్రతినిధివర్గం ఖమ, అనావృష్టి ప్రాంతాలు పరిశీలనకై వస్తే బత్తాయి, ద్రాక్ష తోటలు చూసిందటంలో పుద్దేశ్యమేమిటి? విద్యుచ్ఛక్తికొరత మూలంగా వ్యవసాయోత్పత్తి కుంటుపడుతోంది.

సర్వజనాకుల భృతికై పుద్దేశింపబడిన నిధులు ముక్కిపోతున్నా పట్టించుకొనే వాడు లేడు. ఒక్క కర్నూలు జిల్లాపరిషత్తులోనే యిట్టి నిధులు 40 లేల వరకు మురిగిపోయినవి. తగినంత లంచాలివ్వలేదని యిది పంచలేదా?

కర్నూలుజిల్లాకు 570 మెట్రిక్‌టన్నుల ఎరువులవసరంకాగా కేవలం 50 టన్నులే వున్నవి. అదికోర్పత్తినిగూర్చి కుప్పకూలిపోగలు చేసే చేలు పంపుతాయా? అన్ని రంగాలలోనూ కాంగ్రెసు ప్రభుత్వ వైఫల్యాలు కొట్టొచ్చినట్లు కన్పడుతున్నవి ప్రజలింక ఏమాత్రం సహించేస్థితిలేదు. చేతకాకుంటే ప్రభుత్వం తప్పుకోంటే సమర్థులైనవారు వ్యవహారాలు చూచుకుంటారు.

నాగిరెడ్డి సుబ్బారెడ్డి (కాంగ్రెసు) వ్యవసాయోపయోగానికి పుద్దేశించి విద్యుత్ సరఫరాలో కోతగూడదన్నారు.

డా॥బి.వి. యస్. నారాయణ: (ఇండి): జిల్లాలో మంత్రుల అండజూసుకొని అధికారులు మరింత విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారు. తమ కిష్టమైన పనులు చేయ నిరాకరించిన అధికార్లను బదిలీ చేయించటానికి మంత్రుల ప్రాపకం పుపయోగింపబడుతోంది. సివిల్ సర్వన్ట్స్ ప్రైవేటు ప్రాక్టీసుపై నిషేధం సరిగా అమలు జరుగక మరీ మధ్యనిషేధం ఫార్సులా కాకుండా చూడాలి ఇప్పుడుసూటికి 87నివంతులుసివిల్‌సర్వన్టుకి చెప్పుకోతగిన ప్రైవేటు ప్రాక్టీసు లేదు, వారి కిపుడిస్తామన్న పరిహారంతో వారు తమ జూనియర్లకి పనులు అప్పచెప్పుకుంటారని అందువల్ల రోగులకి మానసిక తృప్తి కలగదన్నారు ప్రతిరోగి వద్ద విధిగా ప్రైవేటు హాస్పిటల్లో పరూపుచేయటం పరికాదన్నారు.

కె. యల్. నరసింహారావు (మార్క్సిస్టు) గవర్నరు ప్రసంగం లాంఛనప్రాయమన్నారు. తాము ఈ ప్రభుత్వంపై ఆశలు ఎన్నడూ పెట్టుకోలేదని అందువల్ల నిరాశ కెందే సమస్య లేదన్నారు. విదేశీ సామ్రాజ్యవాదులకి. గుత్తపెట్టుబడిదార్లకి లొంగిపోయిన యీ ప్రభుత్వాన్ని గూర్చి తమ పార్టీ రెండేండ్ల క్రితమే చెప్పింది సరియైనదని తర్వాత పదనలు నిరూపించాయి. ప్రజాస్వామ్యం యీ నాటి పాస్పూనాతయారైంది. తెలంగాణా ప్రాంతంలో ముఖ్యంగా ఖమ్మంజిల్లాలో ధాన్యపురం, గార్లలో జరిగిన రాక్షస కృత్యాలు, పోలీసు జులుం 1950 నాటి పోలీసు దురాగతాన్ని స్ఫురింపజేస్తున్నదన్నారు. 1952 తర్వాత హింసకాండలాంటి పైశాచిక కృత్యాలసు వినలేదని తిరిగి యీనాడు తరచు జరగటం చూస్తున్నామన్నారు. కాంగ్రెసు పోలీసులు ఒకవైపోయారని, దౌర్జన్యాలను గురైనవారు దరఖాస్తులిచ్చినా పోలీసు అధికార్లు తీసుకోటంలేదన్నారు. ఖమ్మం జిల్లాలో వెంగళరావు గ్రూపు తమ ప్రత్యర్థి కాంగ్రెసు గ్రూపువారిపై దైతం అక్రమాలు సాగిస్తున్నట్లు చెప్పారు.

ఖమ్మం మునిసిపాలిటీ సభ్యుడైన తమ పార్టీ సభ్యుడు చిర్రావూరి లక్ష్మీనరసయ్య మిరపలైన తర్వాత ఆయన సభ్యత్వాన్ని గుర్తించ నిరాకరించిన మునిసిపాలిటీ అధ్యక్షుని వైఖరిని ఖండించారు.

డి. సీతారామయ్య (ఇండి): కరువు పనులు చేస్తామని చెప్పటమేగాని అవరింపటం కనబడటం లేదన్నారు. ప్రజలు ఆకలి చావులకు గురౌతున్నారని, ఆకలిబాధతై బెందారు. బలుసాకు, కందమూలాగడ్డలు తినకలా మొదలైన వ్యాధులకు గురౌతున్నారన్నారు. గంజి కేంద్రాలు విరివిగా పెట్టాలన్నారు. బాహాటా ప్రాపెస్టరో పనిచేసే కార్మికుల వేతనాలు పెంచాలన్నారు.

శ్రీయుతులు కరణం రామస్వామిచౌదరి, సన్యాసినాయుడు, యం. రామగోపాలరెడ్డి చర్చలో పాల్గొన్నారు.

మాస్కోలో పాక్ సైనిక ప్రతినిధివర్గం

మాస్కో, జూన్ 27

పాకిస్తాన్ విమాన వైమాన్యాధిపతి శ్రీ నూర్‌ఖాన్ నాయకత్వాన మాస్కోకు పాకిస్తాన్ సైనిక ప్రతినిధివర్గం వచ్చిన విషయం నేడు సోవియట్ పత్రికలు ప్రకటించాయి.

సోవియటు రక్షణశాఖ పత్రిక క్రాస్నాయా జ్వెజ్డా (రక్తతారా) ఆదివారపు సంచికలో ఈ ప్రతినిధివర్గం రాకను పేర్కొంటూ సోవియట్ యూనియనుకు వచ్చిన మొదటి పాకిస్తాన్ సైనిక ప్రతినిధివర్గం అని వర్ణించింది.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్దా' ఆ వార్తను క్లుప్తంగా లోపలి పుటలో ప్రకటించింది.

ఈ ప్రతినిధి వర్గం మాస్కో యాత్ర పాక్-సోవియట్ సంబంధాలలో ఒక నూతన పరిణామంగా పాశ్చాత్య పరిశీలకులు అంటున్నారు. ఈ ప్రతినిధి వర్గం ఆయుధాలకొనడానికి వెళ్ళిందో, సోవియటు మంత్రులతో పరిచయాల కోసం వెళ్ళిందో తెలియలేదు.

ఇటీవల పాకిస్తాన్ పత్రికలు సోవియటు పాకిస్తాన్‌కు ఆయుధాల నివ్వటానికి ఒప్పుకొన్నట్లు వ్రాస్తున్నాయి. కాని సోవియటు అధికార్లు పాకిస్తాన్‌కు సోవియటు ఆయుధాల నిచ్చే పుద్దేశంలో లేరంటున్నారు.

కాంగ్రెసుపార్టీ యీ రోజు ఖమనివారణకి బృహత్పణాళికలంటూ పెద్ద ప్రచారం చేస్తున్నారు. నాళా ప్రణాళికే లేనివనర్థ తంబృహత్పణాళికల కెక్కడ నుండి వస్తవి. ఇవంతా ఎన్నికల సరంభంలా వుంది.

రాయలసీమ ఖమాన్నిగూర్చి యిప్పుడే పనిగా మొసలి కన్నీళ్ళు ఒలక పోస్తున్న కాంగ్రెసు ప్రభుత్వము ప్రణాళికా సంఘ ప్రతినిధివర్గం ఖమ, అనావృష్టి ప్రాంతాలు పరిశీలనకై వస్తే బత్తాయి, ద్రాక్ష తోటలు చూసిందటంలో పుద్దేశ్యమేమిటి?

విద్యుచ్ఛక్తికొరత మూలంగా వ్యవసాయోత్పత్తి కుంటుపడుతోంది.

సర్వజనాకుల భృతికై పుద్దేశింపబడిన నిధులు ముక్కిపోతున్నా పట్టించుకొనే వాడు లేడు. ఒక్క కర్నూలు జిల్లాపరిషత్తులోనే యిట్టి నిధులు 40 లేల వరకు మురిగిపోయినవి. తగినంత లంచాలివ్వలేదని యిది పంచలేదా?

కర్నూలుజిల్లాకు 570 మెట్రిక్‌టన్నుల ఎరువులవసరంకాగా కేవలం 50 టన్నులే వున్నవి. అదికోర్పత్తినిగూర్చి కుప్పకూలిపోగలు చేసే చేలు పంపుతాయా? అన్ని రంగాలలోనూ కాంగ్రెసు ప్రభుత్వ వైఫల్యాలు కొట్టొచ్చినట్లు కన్పడుతున్నవి ప్రజలింక ఏమాత్రం సహించేస్థితిలేదు. చేతకాకుంటే ప్రభుత్వం తప్పుకోంటే సమర్థులైనవారు వ్యవహారాలు చూచుకుంటారు.

నాగిరెడ్డి సుబ్బారెడ్డి (కాంగ్రెసు) వ్యవసాయోపయోగానికి పుద్దేశించి విద్యుత్ సరఫరాలో కోతగూడదన్నారు.

డా॥బి.వి. యస్. నారాయణ: (ఇండి): జిల్లాలో మంత్రుల అండజూసుకొని అధికారులు మరింత విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారు. తమ కిష్టమైన పనులు చేయ నిరాకరించిన అధికార్లను బదిలీ చేయించటానికి మంత్రుల ప్రాపకం పుపయోగింపబడుతోంది. సివిల్ సర్వన్ట్స్ ప్రైవేటు ప్రాక్టీసుపై నిషేధం సరిగా అమలు జరుగక మరీ మధ్యనిషేధం ఫార్సులా కాకుండా చూడాలి ఇప్పుడుసూటికి87నివంతులుసివిల్‌సర్వన్టుకి చెప్పుకోతగిన ప్రైవేటు ప్రాక్టీసు లేదు, వారి కిపుడిస్తామన్న పరిహారంతో వారు తమ జూనియర్లకి పనులు అప్పచెప్పుకుంటారని అందువల్ల రోగులకి మానసిక తృప్తి కలగదన్నారు ప్రతిరోగి వద్ద విధిగా ప్రైవేటు హాస్పిటల్లో పరూపుచేయటం పరికాదన్నారు.

కె. యల్. నరసింహారావు (మార్క్సిస్టు) గవర్నరు ప్రసంగం లాంఛనప్రాయమన్నారు. తాము ఈ ప్రభుత్వంపై ఆశలు ఎన్నడూ పెట్టుకోలేదని అందువల్ల నిరాశ కెందే సమస్య లేదన్నారు. విదేశీ సామ్రాజ్యవాదులకి. గుత్తపెట్టుబడిదార్లకి లొంగిపోయిన యీ ప్రభుత్వాన్ని గూర్చి తమ పార్టీ రెండేండ్ల క్రితమే చెప్పింది సరియైనదని తర్వాత పదనలు నిరూపించాయి. ప్రజాస్వామ్యం యీ నాటి పాస్పూనాతయారైంది. తెలంగాణా ప్రాంతంలో ముఖ్యంగా ఖమ్మంజిల్లాలో ధాన్యపురం, గార్లలో జరిగిన రాక్షస కృత్యాలు, పోలీసు జులుం 1950 నాటి పోలీసు దురాగతాన్ని స్ఫురింపజేస్తున్నదన్నారు. 1952 తర్వాత హింసకాండలాంటి పైశాచిక కృత్యాలసు వినలేదని తిరిగి యీనాడు తరచు జరగటం చూస్తున్నామన్నారు. కాంగ్రెసు పోలీసులు ఒకవైపోయారని, దౌర్జన్యాలను గురైనవారు దరఖాస్తులిచ్చినా పోలీసు అధికార్లు తీసుకోటంలేదన్నారు. ఖమ్మం జిల్లాలో వెంగళరావు గ్రూపు తమ ప్రత్యర్థి కాంగ్రెసు గ్రూపువారిపై దైతం అక్రమాలు సాగిస్తున్నట్లు చెప్పారు.

ఖమ్మం మునిసిపాలిటీ సభ్యుడైన తమ పార్టీ సభ్యుడు చిర్రావూరి లక్ష్మీనరసయ్య మిరపలైన తర్వాత ఆయన సభ్యత్వాన్ని గుర్తించ నిరాకరించిన మునిసిపాలిటీ అధ్యక్షుని వైఖరిని ఖండించారు.

డి. సీతారామయ్య (ఇండి): కరువు పనులు చేస్తామని చెప్పటమేగాని అవరింపటం కనబడటం లేదన్నారు. ప్రజలు ఆకలి చావులకు గురౌతున్నారని, ఆకలిబాధతై బెందారు. బలుసాకు, కందమూలాగడ్డలు తినకలా మొదలైన వ్యాధులకు గురౌతున్నారన్నారు. గంజి కేంద్రాలు విరివిగా పెట్టాలన్నారు. బాహాటా ప్రాపెస్టరో పనిచేసే కార్మికుల వేతనాలు పెంచాలన్నారు.

శ్రీయుతులు కరణం రామస్వామిచౌదరి, సన్యాసినాయుడు, యం. రామగోపాలరెడ్డి చర్చలో పాల్గొన్నారు.

టి ఎగుమతులకు పన్నుల మినహాయింపు సౌకర్యాలను కలిగిస్తూ కేంద